

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 175, పేజీలు : 12 వెల : 6.50


**మద్యంతాగి కారు నడిపిన మహిళా మంత్రి.. రాజీనామా** 9లో

**జ్ఞానవాపి మసీదులో సర్వేపై 26 దాకా సుప్రీం స్టే**

# అమరావతి అందరిదీ..



సోమవారం గుంటూరు జిల్లా కృష్ణాయపాలెం లేఅవుట్లకు భూమి పూజ చేస్తున్న సిఎం జగన్

- పేదల ఇళ్ల నిర్మాణం ప్రభుత్వం సాధించిన ఘనవిజయం
- ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సిఎం జగన్
- రూ. 1,829.57 కోట్లతో నిర్మాణం
- పేదలకు పక్కాగృహకల్పనలో ఎపి దేశంలోనే ఫస్ట్

**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్ర ఉన్నంత వరకు అమరావతిలో 50.793 మంది పేదలకు ఇళ్ళ నిర్మాణ శంకుస్థాపన ఘట్టం నిలిచి ఉంటుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. పెత్తందారులపై సుదీర్ఘ పోరాటంలో పేదలు సాధించిన ఘన విజయమిద న్నారు. ప్రజలు, న్యాయం, దైవం మన పక్షాన నిలిచార న్నారు. ఎవ్వరెన్ని కుట్రులు, కుతంత్రాలు చేసినా, అనుకున్నట్లుగా అమరావతిలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేసామన్నారు. ఇప్పుడు గృహ నిర్మాణ పత్రాలు ఇస్తున్నామ న్నారు. అమరావతి పెత్తందారుల పరం చేయాలనే శక్తులకు అడ్డకట్టపడిందన్నారు. కేవలం చంద్రబాబు బినామీ, ఎక్కడో విదేశాల్లో ఉండే పెట్టుబడుదారులకు, పెత్తందారులకు మాత్రమే సొంతం చేయాలనే ప్రయత్నాలు చెల్లవన్నారు. అమరావతిలో ఆర్-5 జోన్‌లో 50,793మందికి పైగా ఇళ్ల స్థలాలతో పాటు, నిర్మాణ హక్కు కల్పించామన్నారు. రాజధాని నేటి నుంచి సామాజిక అమరావతిగా ఆవరించింద న్నారు. పెత్తందారులపై ప్రభుత్వం వెనుకంజ వేయక పోరాటం చేయడం ద్వారా అమరావతిలో పట్టాలు పంపిణి, ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సాధ్య మైందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. పెత్తందా రులపై పేదల విజయానికి చిహ్నంగా సామాజిక అమరావతి ఏర్పడిందన్నారు. ఎపి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్ద ద్వారా ఈడబ్ల్యుఎస్ లేఅవుట్లులో రూ.1,829.57 కోట్ల వ్యయంతో ఇళ్లు నిర్మిస్తామన్నారు. 45 సామాజిక మౌలిక వసతుల ప్రాజెక్టులకు గుంటూరు జిల్లాలో కృష్ణాయపాలెం లేఅవుట్లు వద్ద సోమవారం సిఎం జగన్ భూమి చేసారు. ఈ కార్యక్రమా నికి ముందు సిఎం జగన్ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి భారీ పైలాన్‌ను ఆవిష్కరించారు. తరువాత గృహనిర్మాణానికి శంకుస్థాపన చేసారు. జగనన్న నమూనా ఇంటిని పరిశీలించారు. ఇక్కడ కొంత మంది లబ్దిదారులకు ≫2



# రాష్ట్రమంతటా ముసురు

## పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు

**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో ఉపతల ఆవర్తనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో కోస్తా, ఉత్తరాంధ్ర, రాయల సీమలో వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీని వలన సముద్రంలోను, నదుల్లోను వేటకు వెళ్లవద్దని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. రాష్ట్రంలో సాధారణ స్థాయి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని చోట్ల భారీవర్షాలు పడ్డాయి. రాష్ట్రమంతటా ముసురు వాతా వరణం నెలకుంది. పలు ప్రాంతాల్లో నిరవధికంగా ముసురు వాతావరణం ఉంది. సన్నటి జల్లులతో వానలు కురుస్తున్నాయి. మరో వారం పాటు ఈ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. రానున్న 48గంటల్లో కోస్తాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. రాయలసీమలో ≫2



# పోలవరం తొలిదశ పూర్తికి

# రూ.12,911 కోట్లు

## విడుదల చేస్తున్నట్లు రాజ్యసభలో వెల్లడించిన కేంద్రమంత్రి బశ్వేశ్వర్ తుడు

**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు తొలి దశలో మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అదనంగా రూ.12,911 కోట్లు విడుదల చేస్తున్నట్లు కేంద్ర జలశక్తి సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు వెల్లడించారు. ఇందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం ఆమోదం తెలిపినట్లు తెలిపారు.
రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు రాతపూర్వ కంగా జవాబు ఇచ్చారు. పోలవం ప్రాజెక్ట్ తొలిదశ కింద చేపట్టిన నిర్మాణాల్లో మిగిలిన పనులు పూర్తి చేసి 41.15 మీటర్ల వరకు నీటిని నిలువ చేసేందుకు రూ.10,911.15కోట్లు, వరదల కార ణంగా దెబ్బతిన్న నిర్మాణాల మరమ్మత్తులు కోసం మరో రూ.రెండువేల కోట్లు విడుదల చేయడానికి తమకు అభ్యంతరం లేదని ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం గత జూన్ 5న తెలిపిం దన్నారు.
పోలవరం నిధులకు సంబంధించి గతంలో తీసుకున్న నిర్ణయాన్ని సవరిస్తూ కేంద్రమంత్రివర్గం తాజా ప్రతిపాదనలను ఆమోదించాల్సి ఉందని మంత్రి వివరించారు,.పోలవరం తొలిదశలో నిర్మాణంలో మిగిలిన పనులు పూర్తి చేయడానికి సవరించిన అంచనాల ప్రకారం రూ.17,144 కోట్ల అవసరం ఉంటుందని ఏపీ ప్రభుత్వం గత జూన్ 5న తమకు ప్రతిపాదనలు సమర్పించిందని మంత్రి తెలిపారు. వీటిని త్వరితగతిన పరిశీలించి ప్రభుత్వం ఆమోదం పొందేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. 2024 జూన్ నాటికి ప్రాజెక్టు నిర్మించాలని తొలుత నిర ్ణయించామన్నారు. 2020, 2022లో వరదల వల్ల నిర్మాణ పనులు ఆలస్యమైనట్లు కేంద్రమంత్రి తెలిపారు.



### పార్లమెంటును కుదిపేస్తున్న

# మణిపూర్

## మళ్లీ ఉభయసభలు వాయిదా

**న్యూఢిల్లీ, జులై24:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అంశంపై ప్రధాని ప్రకటన చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తుండటంతో ఈ వర్షాకాల సమావేశాల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. దీనిపై చర్చకు తాము సిద్ధమేనని కేంద్రం ప్రకటించినప్పటికీ చర్చకు ముందే ప్రధాని ప్రకటన చేయాలని విపక్షాలు పట్టు బడుతున్నాయి. సోమవారం పార్లమెంట్ సమావే శాలు ప్రారంభం కాగానే విపక్ష పార్టీలు లోక్‌సభలో ప్లకార్డులతో దర్శనమిచ్చాయి. ఇండియా ఫర్ మణిపుర్, మణిపుర్‌పై ప్రధాని ప్రకటన చేయాలి అంటూ వారు నిరసన వ్యక్తంచేశారు. ఈ ఆందోళ నల మధ్యే ఉభయసభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. రూల్ 176 కింద చర్చ జరపాలని 11 నోటీసులు, రూల్ 267 కింద చర్చ జరపాలని 27 నోటీసులు అందాయని రాజ్యసభ చైర్మన్ జగదీస్ ధన్‌ఖడ్ వెల్లడించారు.
అలాగే పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో చెలరేగిన ≫2

# ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద

# వరద ఉధృతి

## 9 లక్షల 28వేల 218 క్యూసెక్కుల వరద సముద్రంలోకి

**ధవళేశ్వరం,జులై 24, (ప్రభాతవార్త):** ధవళేశ్వరం బ్యారేజీ వద్ద అఖండ గోదావరి వరద ఉధృతి గత నాలుగు రోజులుగా నిలకడగా కొనసాగుతోంది. ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం, దుమ్ముగూడెం, భద్రాచలంలో నది నీటి వర్షాలు ప్రస్తుతం నెమ్మదిగా తగ్గుతున్నట్లు ఇక్కడికి సమాచారం అందుతుంది. అయితే ప్రస్తుతం గోదావరి ఎగువ పరవాహక ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా గత రెండు రోజులుగా కుండపోత వర్షం కురుస్తోంది. రాబోయే 48 గంటల్లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న సమయంలో సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులు గోదావరికి మరల పెద్ద ఎత్తున వరద వచ్చే సూచనలు ఉన్నాయంటూ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. గోదావరి బేసిన్ ఏరియాలో కూడా ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తుండటంతో భద్రాచలంలో ప్రస్తుతం తగ్గుతూ వస్తున్న నది నీటిమట్టం మరో 12 గంటల్లో పెరిగే అవకాశం కనిస్తోంది. గోదావరి ప్రస్తుత వరదల సీజన్ మొదలైన తర్వాత గత 23న ఉదయం 10గంటల సమయంలో 43.60 అడుగులుకు చేరుకుని మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి పెరిగింది. ఈ సీజన్‌లో అత్యధిక నీటిమట్టం ఇదే. ఈ రోజు సోమవారం సాయంత్రం 6గంటలకు 36.8 అడుగులుగా నమోదైంది. సోమవారం ఉదయం ధవళేశ్వరం బ్యారేజీ వద్ద తొమ్మిది లక్షల 12వేల 324 క్యూసెక్కులు సముద్రంలోకి నేరుగా ప్రవహించింది. సాయంత్రం ఏడుగంటల సమయంలో పదివేలక్యూసెక్కులు పెరిగి 9,28, ≫2

# ఇండొనేసియాలో ఘోర ప్రమాదం 9లో

## పడవ బోల్తాపడి 15మంది దుర్మరణం



భారీ వర్షానికి రోడ్డు అప్రోచ్ కొట్టుకుపోయిన దృశ్యం

### ప్రమాదపు అంచుల్లో

# కల్లేరు వద్ద ఎన్‌హెచ్ 326

## భారీ వర్షానికి కొట్టుకుపోయిన అప్రోచ్

**చింతూరు, జులై 24 ప్రభాతవార్త :** ఎపి-ఒడిశాను కలిపే ఎన్.హెచ్ 326 చింతూరు మండలం కల్లేరు సమీపంలో ప్రమాదపుటంచుల్లో ఉంది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి ఎపి నుండి చింతూరు మండలం కల్లేరు మీదుగా ఒడిశాను కలిపే జాతీయ రహదారి ఎన్.హెచ్.326పై నుంచి వరద భారీగా పారడంతో రోడ్డు అప్రోచ్ కొట్టుకొని పోవటంతో పాటు రోడ్డు కిందభాగం సైతం కోతకు గురైంది. చింతూరు నుంచి 8 కిలోమీటర్లు ఉండే ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రెండు రాష్ట్రాల మధ్య తిరుగుతుంటాయి. ఈ రహదారి నిర్మాణ సమయంలో చేసిన చిన్న పొరపాటుకు ప్రతి ఏడాది మూల్యం చెల్లించుకోవల్సి వస్తుంది. రోడ్డు దెబ్బతిన్న ప్రాంతంలో చిన్న కాలువ ఉంది. ఆ కాలువలోకి వచ్చే వరద నీరు పక్కనే ఉన్న శబరి నదిలోకి కలవాల్సి ఉండగా అక్కడ చిన్న కల్వర్టు మాత్రమే నిర్మించారు. వరద నీటి డిచార్జికి కల్వర్టు కెపాసిటి సరిపోక వరదనీరు రోడ్డును ముంచెత్తి మరి శబరి నదిలోకి పారుతుంది. దాంతో రోడ్డు అప్రోచ్‌తో పాటు రోడ్డు సైతం దిబ్బతింటుంది. 2012-13 మధ్యలో ఆ రోడ్డు నిర్మాణ సమయంలోనే భారీ వర్షాలకు ≫2

### సిబిఐ కోర్టులో

# రహస్య సాక్షి వాంగ్మూలం

## వివేకా హత్యకేసు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ ఓవైపు సాగుతుండగానే మరో వైపు ఈ కేసుకు సంబంధించి గత జూన్ నెల 30వ తేదీన నాంపల్లి సిబిఐ కోర్టులో దాఖలు చేసిన ఛార్జిషీట్‌లోని వివ రాలు బయటకు రావడం కొనసాగుతూనే వున్నాయి. ఇప్పటికే ఈ ఛార్జిషీట్‌లో వివేకా తనయ డాక్టర్ సునీత రెడ్డి, ఆమె సోదరి షర్మిల, సునీత రెడ్డి భర్త రాజశేఖర్ రెడ్డిల వాంగ్మూలం వెలుగు చూడడం తెలిసిందే. దీంతో పాటు వివేకా హత్యకు కడప ఎంపి అవినాష్ రెడ్డి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిలు కుట్ర పన్నారని సిబిఐ వెల్లడించిన విషయం సైతం వెలుగు చూడడం విదితమే. ఇక తాజాగా సోమవారం నాడు వివేకా హత్య కేసులో రహస్య సాక్షి వాంగ్మూలం బయటకు వచ్చింది. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ సందర్భంగా రహస్య సాక్షిగా వున్న పులివెందుల వైసిపి నేత కొమ్మ శివ చంద్రా రెడ్డి వాంగ్మూలాన్ని సిబిఐ అధికారులు రహస్య సాక్షిగా చెబుతూ కోర్టుకు సమర్పించారు. ఈఏడాది ఏప్రిల్ 26వతేదీన హైదరాబాద్‌లో సిబిఐ అధికారులకు శివచంద్రా రెడ్డి వాంగ్మూలం ఇచ్చారు. కడప ఎంపిగా అవినాష్‌రెడ్డి పోటీ చేయరని, విజ యమ్మ లేదా షర్మిల పోటీ చేస్తారని వివేకా తనతో చెప్పారని శివచంద్రా రెడ్డి సి బిఐ అధికారులకు ఇచ్చి వాంగ్మూలంలోవుంది. 2018 అక్టో బర్ ఒకటవ తేదీన వివేకా తన ఇంటికి ≫2

# పెరిగిన పన్నుల బాదుడు



సోమవారం చీమకుర్తి బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

## జగన్ హయాంలో ఏ రంగంలోను ప్రజలు సుఖంగా లేరు..

### కలెక్షన్ కింగ్‌గా మారిన సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు

### వర్షంలోనే పర్యటించిన లోకేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** రాబోయే ఎన్నికల్లో సైకో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని తరిమి కొట్టాలని మాజీ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువగళం పాదయాత్ర నేత నారా లోకేష్ కోరారు. ప్రకాశం జిల్లా చీమకుర్తి బస్టాండ్ సెంటర్లో సోమవారం సాయంత్రం జరిగిన పాదయాత్ర బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జి బీఎన్ విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ పాలనలో అన్ని రంగాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని లోకేష్ ఆరోపించారు. ముఖ్యంగా విద్యుత్ ఛార్జీలను 9 సార్లు, ఆర్టీసీ ఛార్జీలను మూడుసార్లు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పలు పర్యాయాలు వైఎస్సార్సీ పాలనలో పెంచినట్లు లోకేష్ పేర్కొన్నారు. ఇంటి పన్ను, చెత్తపన్ను తదితర బాదుడే వైఎస్సార్సీ పాలనలో చోటు చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు సంపూర్ణ మద్య పాన నిషేధం అమలు చేస్తానని తెలిపి అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించారని అన్నారు. మహిళలకు మహాశక్తి పథకాన్ని రాబోవు ఎన్నికల అనంతరం టిడిపి అధికారంలోకి రాగానేఅమలు చేస్తామన్నారు.
18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500, ఒక కుటుంబంలో ఎంత మంది ఉన్నా విద్యాబోధన చేసే వారికి ఒక్కొక్కరికి రూ.15వేలు, ప్రతి సంవత్సరం ఉచితంగా మూడు గ్యాస్‌సిలిండర్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం తదితరవి అమలు చేయనున్నట్లు నారా లోకేష్ తెలిపారు. అంతే కాకుండా టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షలమందికి ఉద్యోగాలు, డీఎస్సీ ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వైఎస్సార్సీ పాలనలో హత్యలు, అత్యాచారాలు అధిక మయ్యాయని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం శూన్యమ న్నారు. ఎన్నికల ముందు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టేందుకు జగన్ ≫2

# మణిపూర్ పోలీసులకు కొత్త చిక్కులు 9లో



ఇళ్ల నిర్మాణ పత్రాలను లబ్ధిదారులకు అందిస్తున్న సీఎం జగన్

# పెరిగిన పన్నుల బాదుడు

హామీలు ఇచ్చి వంద సంక్షేమ పథకాలను తదుపరి కట్ చేశారని అన్నారు. ముఖ్యంగా తాడిపర్తిలో దళిత సీవి ఆనందరావు వైఎస్సార్సీ నేతల ఒత్తిళ్లకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి నెల ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు ఇస్తామన్నారు. అదే విధంగా ఫిట్‌మెంట్‌ను కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. పోలీసు వేతనాల పెండింగ్ వేతనాలు, వారి సమస్యలను కూడా సత్వరమే పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టు, రామతీర్థం, గుండ్లకమ్మ ప్రాజెక్టులను సత్వరమే పనులను చేపట్టి ప్రారంభిస్తామన్నారు. చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ ప్రపంచంలోనే ఫేమస్ అని అన్నారు. ముఖ్యంగా ఆయా గ్రానైట్ సమస్యల వారు నేడు వైసీపీ పాలనలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాము అధికారంలోకి రాగానే వారి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ప్రకాశం జిల్లాలు జన్మించిన సంతనూతలపాడు నియోజకవర్గంలో తాను పాదయాత్ర చేపట్టడం ఒక వరంగా భావిస్తున్నానని అన్నారు. బాబాయిని హత్య చేసి, తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలను సీఎం దూరం పెట్టారని అన్నారు. రాష్ట్రంలో వైకాపాలో అవినీతి అధికంగా పెరిగిపోయిందన్నారు. క్యాస్ట్ జగన్‌గా మారిపోయారని అన్నారు. తాను నేటి వరకు 2700 కిలో మీటర్ల పాదయాత్రను 164 రోజుల్లో చేపట్టానని, ఈ పాదయాత్రలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారంలోకి రాగానే సత్వరమే పరిష్కరిస్తానని అన్నారు. ఆగిపోయిన ఒంగోలు డెయిరిని పునరుద్ధరిస్తామని అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు జగన్ చేసిందేమీ లేదని అన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో అభివృద్ధి కన్నా అవినీతే అధికంగా పెరిగిపోయిందన్నారు.

**కలెక్షన్ కింగ్‌గా మారిన ఎమ్మెల్యే సుధాకర్‌బాబు:**

సంతనూతలపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుధాకర్‌బాబు కలెక్షన్ కింగ్‌గా మారిపోయారని మాజీ మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. అంతే కాకుండా ప్రతి పనికి డబ్బులను వసూల్లు చేయడం మరింత దారుణమని అన్నారు. వైఎస్సార్సీపీ నాయకులే ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే సుధాకర్‌బాబు నాలుగేళ్ల కాలంలో రూ.50కోట్లకు పైగా దోచుకున్నారని వాపోయారు. గుండ్లకమ్మ, ఇసుక, తదితర వాటిల్లో దోపిడీ పెరిగిపోయిందని అన్నారు. రాబోవు ఎన్నికల్లో తప్పక టిడిపి ఘన విజయంసాధించనున్నట్లు మాజీ మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. వర్షంలో కూడా ప్రజలు లోకేష్ పాదయాత్రకు వేలాదిగా తరలివచ్చారు. పలు ప్రాంతాల్లో పాదయాత్రలో లోకేష్‌కు స్వాగతం పలికేందుకు మహిళలు, ప్రజలు పూలతో గజమాలతో స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి బీఎన్ విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం వెనుకబడినట్లు ఆరోపించారు. నియోజకవర్గంలో ఐదు రోజులపాటు నారా లోకేష్ పర్యటన చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు. సుబాబుల్, జామాయిల్ రైతులకు వైఎస్సార్సీ పాలనలో గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టిడిపి పాలనలో అభివృద్ధి, సంక్షేమం ముందంజలో ఉన్నట్లు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో టిడిపి గెలుపు అనంతరం సుబాబుల్, జామాయిల్‌లకు గిట్టుబాటు ధరలు చేపట్టి, ప్రాజెక్టులకు మరమ్మత్తులు చేపట్టి తాగు, సాగునీటి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

# అమరావతి అందరిదీ..

గృహనిర్మాణానికి సంబంధించి అనుమతి పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ పేద అక్కచెల్లెమ్మలకు ఒక గూడు ఏర్పడాలని, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్న కృత నిశ్చయంతో అడ్డంకులన్నింటినీ అధిగమించి పేదల పక్షాన నిలబడ్డామన్నారు. సీఆర్డీఏ పరిధిలోని 50,793 మంది పేద అక్కచెల్లెమ్మలకు మే నెల్లోనే ఉచితంగా ఇళ్ల పట్టాలు అందించామన్నారు. వారికి ఈ రోజు ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. సీఆర్డీఏ పరిధిలో 1,402.58 ఎకరాల్లో 25 లేవుట్లలో ఇళ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 50,793 పేద అక్క చెల్లెమ్మలకు ఒక్కొక్కటి కనీసంగా రూ.5లక్షల నుండి రూ.10లక్షల వరకు విలువ కలిగిన ఇళ్లు ఉచితంగా పంపిణీ చేసినట్లు అవుతుందన్నారు, స్థలం విలువతో కలుపు తన అక్కచెల్లెమ్మలకు మంచి ఆస్తిహక్కు లభిస్తుందన్నారు. అమరావతి లేఅవుట్లలో రూ.1,371.41 కోట్ల వ్యయంతో ఉచితంగా ఇళ్లు, మౌలిక వసతుల కల్పనకు మరో రూ.384.41 కోట్లు వ్యయం చేస్తున్నారు. గజం స్థలం రూ.15వేల నుంచి రూ20వేల వరకు ఉందన్నారు. ఈ ఖరీదైన ప్రాంతంలో పేదలకు సెంటు భూమి ఇస్తే రూ.10లక్షలకు పైగా ఆస్తినిచ్చినట్లు అవుతుందన్నారు. అర్హులైన వారు కొంత పరిపుష్టమవుతారన్నారు. అందుకే ఇక్కడ పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వకూడదని రాక్షసులు లాంటి ప్రతిపక్షాలు అడ్డుపడ్డాయన్నారు. ప్రభుత్వం ఇప్పుడు పేదలకు నిర్మించి ఇస్తుంది సామాజిక న్యాయమిచ్చారు అన్నారు. ఇక్కడ చేసిన 25లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. నవరత్నాలు పథకాల అమలుకు శ్రీకారంచుట్టలేకుండా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17వేల జగనన్న లేఅవుట్లలో రూ.32,909 కోట్ల వ్యయంతో నీటి సరఫరా, విద్యుత్తు, ఇంటర్నెట్, డ్రైనేజీ, సీసీరోడ్ రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పించడం జరుగుతుందన్నారు. అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా దేశంలో ఎక్కడాలేని 71,811 ఎకరాల్లో 30.65లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఉచితంగా రూ.76,625 కోట్ల మార్కెట్ విలువ ఇళ్ల పట్టాలు, రిజిస్ట్రేషను అందిస్తున్నామన్నారు. ఇప్పటికే రూ.57,376 కోట్ల వ్యయంతో 21.25లక్షల ఇళ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పేద అక్క చెల్లెమ్మల చేతుల్లో రూ.రెండు లక్ష కోట్లు నుంచి రూ.మూడు లక్షల కోట్ల సంపదను పెట్టామన్నారు. అడ్డంకులను అధిగమిస్తూ రాష్ట్రంలో శరవేగంగా ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నాయమన్నారు. అమరావతి లేఅవుట్లో యూనిట్‌కు రూ.1,80లక్షల చొప్పున ఇంటి నిర్మాణానికి అందిస్తున్నామని, మరో వైపు పావల వడ్డీకి రూ.35వేలు చొప్పున బ్యాంకు రుణం అందిస్తున్నామన్నారు. అమరావతిలో లబ్దిదారులు మూడవ ఆప్షన్ ఇళ్ళు నిర్మించి ఇవ్వమని కోరారన్నారు. వారికి అదే రీతిలో ఇళ్లను నిర్మించి ఇస్తామన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ల ఇస్తే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని, మురికివాడలు ఏర్పడతాయని కొన్ని దుష్టశక్తులు వాదించాయన్నారు. కోర్టులను ఆశ్రయించి భంగపడ్డాయన్నారు. అమరావతి అందరిదన్నారు. పెత్తందారులపై ప్రజలు సాధించిన ఘన విజయానికి నిదర్శనమన్నారు. అమరావతిలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. సామాజిక సమతుల్యత ఏర్పడుతుందన్నారు. చట్టమన్నారు. పేదలకు పక్కా గృహాల కల్పనలో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉందన్నారు.

ఎన్నికలు వస్తున్నాయి, ఇక చంద్రబాబు మోసపూరిత మాటలు చెప్తాడన్నారు. అమలు కాని మేనిఫెస్టో ప్రచారంలోకి తెస్తాడంట ఆరోపించారు. నరకాసురుడినైనా నమ్మండి, చంద్రబాబును మాత్రం నమ్మొద్దన్నారు. తమ పార్టీ ఎన్నికల ప్రణాళికను ఒక పవిత్ర గ్రంథంగా భావించిందన్నారు. దేవుని దయ వలన, ప్రజల చల్లని దీవెన వలన ఎన్నికల మ్యానిఫెస్టోలో 98శాతం హామీలు అమలు చేసామన్నారు. పేదవాడికి స్కూల్లో ఇంగ్లీషు మీడియం చదువు గడపగడపకు ముఖ్యా ఆదుకోవాలని ప్రయత్నించిందన్నారు. సంక్షేమ పథకాల వల్ల పేదలు ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నారన్నారు. ఇది చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు ఇతర దుష్టులకు కంటగింపుగా మారి విష ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు నేతృత్వంలో ఆయన హయంలో పేదలకు సెంటు భూమి కూడా ఇవ్వలేదన్నారు. ఇళ్ల స్థలాల విషయంలోనూ ప్రజలను మోసం చేసారన్నారు. 2014-2019 వరకు ఒక్క పట్టా కూడా ఇవ్వలేదన్నారు. తన హయంలో చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేసారన్నారు. ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి మళ్లీ ప్రజలపై ప్రేమ చూపడానికి బాబు సిద్ధమవుతున్నాడన్నారు. ఇదేళ్ల తన పాలనలో దోచుకో, పంచుకో, తినుకో అనే పాలసీని మాత్రమే చంద్రబాబు ముఠా అనుసరించిందన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల్లో పేదల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం ఆలోచన చేస్తోందన్నారు. పేదలు ఆర్థికంగా పరిపుష్టంకావాలని తమ ప్రభుత్వం భావిస్తోందన్నారు. అమరావతిలో పట్టాలు వచ్చిన పేదలందరికి ఇళ్ల స్థలాలు కట్టించి ఇస్తా_మన్నారు, ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, వైద్యశాఖ మంత్రి విడుదల రజనీ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ నందిగం సురేష్, మంగళగిరి, ఎంఎల్ఏ ఆళ్లరామకృష్ణారెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్. ఎంఎల్సీ పోతుల సునీత, ఎంఎల్సీ మొండితోక అరుణ్‌కుమార్ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను. ఎంఎల్ఏ మల్లాది విష్ణువర్ధన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును గౌరవ సూచకంగా కలుసుకున్న ఐఎఫ్ఎస్ ప్రొబేషనర్లు

# తెలంగాణలో 2.10 లక్షల ఎకరాల్లో పంట నష్టం

## వరద ముంపులో పొలాలు, కొట్టుకు పోయిన వరి నాట్లు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** రుతుపవనాలు, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు అన్నదాతలకు కన్నీటిని మిగులుస్తున్నాయి. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వరద ముంపునకు గురయ్యాయని వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. తెలంగాణలో ఇప్పటి వరకూ సుమారు 60 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. ప్రధానంగా మొక్క దశలో ఉన్న పంటలు వర్షాలకు నీట మునగడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. కుండపోత వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లడం, రిజర్వాయర్ల నుండి నీటిని విడుదల చేయడం, చెరువులు అలుగుపారడం వంటి వాటితో పంట పొలాలను వరద నీరు ముట్టుముట్టింది. కొన్ని చోట్ల కాలువలకు గండ్లు పడ్డాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని సంగారెడ్డి, ఆదిలాబాద్, వికారాబాద్, నారాయణపేట్, కామారెడ్డి, ఆసిఫాబాద్, మెదక్, సిద్దిపేట్, నిర్మల్ తదిర జిల్లాల్లో వర్షాలు దంచి కొడుతున్నాయి. ఆయా జిల్లాల్లోని పలు లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. వరద నీటికి వివిధ ప్రాంతాల్లో వరి నాట్లు కాస్తా కొట్టుకుపోయాయి. చేలల్లో నీరు నిలిచి వరి, పత్తి, మిర్చి, సోయా, మొక్కజొన్న, కూరగాయలు తదితర మొక్కలు కుళ్లిపోతున్నాయి. కంది, సోయాచిక్కుడు చేలు నీటిపాలయ్యాయి. నదులు, వాగులు, వంకలు, చెరువులు, కుంటలకు ఆనుకుని ఉన్న వ్యవసాయ క్షేత్రాలు దెబ్బతిన్నాయి. అంతేకాకుండా వరద ప్రవాహానికి పంట పొలాల్లో ఇసుక మేటలు వేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏకధాటిగా కురిసిన వర్షాలతో పంటల పొలాల్లో విత్తన విత్తనాలు సైతం వర్షాలకు కొట్టుకుపోయాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 70 వేల ఎకరాల్లో పత్తి, సోయా, పెసర, వరి, కూరగాయలు వంటి పంటలు వరద నీటి పాలయ్యాయి. పత్తి, సోయా, పెసర చేలు మునిగిపోవడంతో రైతులు పంట నష్టాలను అంచనా వేయలేని కోలుకున్నారు. ఇదే జిల్లాలోని చాలా ప్రాంతాల్లో వరదలు పత్తి, సోయా మొక్కలను ప్రవాహించి చేసేలా పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. ప్రధానంగా జిల్లాలోని ఇంద్రవెల్లి, నర్నూర్, గాదిగూడ, ఆదిలాబాద్, కెరమెరి, జైనూర్, సిరికొండ, లింగాపూర్, సిర్పూర్, బోత్ మండలాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. ఉట్నూర్ మండలం హీరాపూర్ పరిధిలో 200 ఎకరాల పత్తి, సోయా పంటలు నీట మునిగాయి. అలాగే భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లాలో సుమారు 20 వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో వాగులు, వంకలు పొంగడంతో పెసర, కంది, సోయా, పత్తి తదితర పంటలు నీట మునిగాయి.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:24/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 143586
2nd Prize Rs.7000/- 31590
3rd Prize Rs.3500/-
17228 31640 33624 34520 42063
65540 68982 72677 92044 94397
4th Prize Rs.200/-
1504 1953 3164 3486 3757 4424 5563
6749 7940 7948
5th Prize Rs.100/-
0028 2092 3037 3828 4467 7383 7584
9493 9744 9921
6th Prize Rs.50/-
0023 1264 2716 4400 5501 7404 9329
0123 1354 2809 4451 5546 7915 9428
0262 1552 2844 4472 5756 8007 9522
0446 1609 2911 4614 5805 8064 9551
0593 1755 3041 4857 5872 8079 9585
0703 1977 3181 4925 5931 8370 9703
0780 2071 3191 4969 6226 8638 9735
0816 2121 3323 5046 6324 8798 9777
0821 2132 3349 5057 6453 8811 9799
0934 2312 3766 5225 6513 8839 9999
0945 2321 3797 5252 6531 8845
0962 2341 3812 5411 6832 8867
1135 2406 3863 5480 6915 8896
1203 2597 4119 5486 6975 8949
1218 2612 4287 5495 7287 9206

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 149327
2nd Prize Rs.7000/- 18285
3rd Prize Rs.3500/-
05933 07403 18038 39486 39855
43777 45054 45779 83557 87226
4th Prize Rs.200/-
3839 3852 4000 4995 6062 6070 6525
8480 8497 9818
5th Prize Rs.100/-
2401 3390 6006 6471 6932 7694 7762
7770 8517 9796
6th Prize Rs.50/-
0012 1635 2891 4147 5767 7224 8546
0031 1725 2938 4264 5772 7227 8676
0100 1811 2957 4653 5817 7448 8841
0139 1961 3087 4687 6064 7665 8937
0231 2074 3269 4725 6182 7703 8968
0287 2156 3435 4750 6461 7715 9019
0342 2179 3538 4798 6721 7862 9045
0657 2269 3552 4818 6748 7880 9107
0664 2483 3656 4933 6820 7900 9207
0708 2569 3706 5180 6860 7908 9812
0710 2689 3759 5194 6880 8110
1303 2701 3781 5251 6912 8203
1357 2705 3834 5339 7001 8303
1367 2769 3949 5410 7154 8438
1430 2776 4049 5691 7209 8527

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:24/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 825300
2nd Prize Rs.7000/- 56040
3rd Prize Rs.3500/-
08177 18694 22857 32799 52543
67949 69935 83289 95665 98507
4th Prize Rs.200/-
2145 2303 2604 2759 4870 5980 7741
7878 8786 9820
5th Prize Rs.100/-
1834 2839 3187 3663 3669 5847 8406
8444 8711 8896
6th Prize Rs.50/-
0022 1776 3157 4852 6210 7797 8551
0128 1861 3274 4897 6241 7845 8602
0322 2065 3383 5045 6333 7870 8631
0438 2164 3454 5216 6361 8083 8791
0480 2233 3564 5257 6420 8173 8809
0508 2300 3752 5340 6499 8242 8864
0545 2327 3765 5473 6562 8261 9035
0951 2396 4053 5494 6621 8275 9737
1175 2412 4212 5651 6859 8349 9793
1223 2462 4463 5747 6948 8390 9953
1463 2474 4529 5856 6985 8416
1490 2515 4650 6002 7196 8435
1541 2535 4659 6024 7509 8452
1561 2831 4743 6134 7535 8463
1580 2844 4798 6176 7664 8520

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 279148
2nd Prize Rs.7000/- 39695
3rd Prize Rs.3500/-
02051 06738 15509 24134 47050
48896 59551 70835 79759 87512
4th Prize Rs.200/-
1836 2258 3099 3654 4822 4833 6579
7667 8635 8868
5th Prize Rs.100/-
0933 1668 3221 5280 5939 6052 6292
6322 6735 9927
6th Prize Rs.50/-
0031 1304 2602 4278 5674 7349 8971
0089 1363 2611 4299 5761 7509 9021
0109 1394 2865 4364 5819 7583 9032
0139 1498 2944 4370 5888 7721 9119
0156 1600 3136 4483 5904 7740 9261
0186 1664 3372 4527 5953 7842 9617
0291 1775 3374 4568 6063 7909 9663
0414 1816 3386 4977 6148 7929 9682
0452 1876 3564 5096 6559 7943 9768
0519 1905 3591 5307 6655 8074 9976
0522 2038 3660 5370 6687 8168
0661 2111 3771 5420 6720 8406
1034 2175 3992 5461 6854 8560
1041 2519 4018 5539 7094 8637
1118 2600 4175 5596 7330 8954

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:24/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 782695
2nd Prize Rs.7000/- 39165
3rd Prize Rs.3500/-
12852 22097 34098 55606 61339
64170 65383 67158 69830 99429
4th Prize Rs.200/-
0358 1570 1750 2159 3428 3889 5307
6148 6620 8640
5th Prize Rs.100/-
1762 3218 3621 4146 4426 5114 5596
7020 7769 7982
6th Prize Rs.50/-
0189 1926 2905 4678 6591 7999 9449
0257 2011 2919 4692 6616 8199 9555
0604 2181 2971 4808 6687 8219 9617
0653 2211 2979 4830 6765 8225 9639
0694 2218 3333 4861 6807 8261 9659
0746 2257 3363 4942 7108 8317 9787
0839 2318 3485 4952 7220 8446 9811
1236 2346 3613 5058 7286 8574 9837
1506 2560 3634 5172 7392 8759 9904
1519 2567 3646 5218 7448 8901 9980
1532 2598 3873 5577 7525 9181
1667 2706 3892 5760 7661 9265
1668 2750 4114 6053 7791 9319
1683 2883 4481 6366 7963 9360
1687 2903 4659 6512 7993 9370

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 612634
2nd Prize Rs.7000/- 70804
3rd Prize Rs.3500/-
02219 03063 38961 40912 58789
72525 77449 80021 81073 96330
4th Prize Rs.200/-
0339 1012 1984 2856 3447 4016 7126
7670 8829 9794
5th Prize Rs.100/-
0274 0287 0901 2948 2968 3540 3936
4244 6276 8035
6th Prize Rs.50/-
0182 1253 2379 3886 5230 7812 9031
0307 1263 2401 3890 5489 7872 9210
0361 1381 2498 3897 5681 7907 9423
0559 1470 2583 3955 5713 8025 9436
0583 1533 2635 4223 5735 8182 9686
0597 1594 2757 4301 5858 8300 9770
0622 1620 2922 4352 6002 8385 9778
0661 1704 2927 4450 6363 8417 9827
0693 1891 3244 4526 6464 8447 9862
0815 1892 3282 4548 7042 8531 9977
0834 1954 3369 4778 7219 8570
0847 2109 3378 4898 7403 8884
1054 2137 3506 4964 7464 8920
1161 2345 3674 5112 7606 8980
1236 2371 3782 5114 7713 9027

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:24/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 638937
2nd Prize Rs.7000/- 08654
3rd Prize Rs.3500/-
06500 07045 16477 20108 23977
55709 64475 73775 88587 98838
4th Prize Rs.200/-
0344 1945 4103 4761 6193 6637 7146
7296 9296 9705
5th Prize Rs.100/-
0856 1487 2920 5618 5839 7366 8014
8692 9008 9266
6th Prize Rs.50/-
0012 0879 2522 3699 5414 7500 8662
0050 0889 2558 3803 5773 7521 8764
0112 1068 2602 3852 5806 7534 8792
0147 1281 2687 4398 5869 7543 9011
0231 1342 2743 4493 5878 7548 9061
0287 1939 2971 4591 5950 7734 9228
0313 1947 2990 4723 6026 7827 9362
0318 2032 3094 4779 6123 8020 9514
0354 2062 3218 4911 6192 8064 9553
0406 2068 3373 4947 6221 8224 9801
0499 2121 3441 5019 6665 8233
0571 2186 3474 5065 6897 8426
0642 2228 3586 5220 7037 8435
0688 2376 3644 5240 7429 8489
0831 2436 3669 5347 7463 8562

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 136592
2nd Prize Rs.7000/- 70556
3rd Prize Rs.3500/-
09759 25793 27329 32274 34761
50053 53383 61728 77141 78284
4th Prize Rs.200/-
0887 0936 1661 3477 4012 4129 6803
7184 7837 8116
5th Prize Rs.100/-
0182 1333 2547 2565 2639 3438 4876
6808 8130 8313
6th Prize Rs.50/-
0149 1526 2979 3997 6160 7196 9123
0273 1604 2980 4213 6362 7299 9151
0280 1824 2990 4242 6590 7371 9251
0406 2022 3026 4258 6702 7408 9685
0423 2108 3225 4477 6710 7421 9830
0584 2112 3237 4800 6716 7532 9879
0724 2194 3322 4818 6783 7696 9889
0729 2225 3392 5012 6796 7757 9903
0773 2319 3488 5041 6893 7786 9955
0826 2390 3584 5060 6941 7960 9979
0881 2548 3673 5318 6977 8060
1030 2727 3750 5399 7132 8161
1165 2734 3918 5476 7170 8211
1401 2741 3925 6129 7177 8337
1478 2858 3973 6142 7194 8833

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:24/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 838147
2nd Prize Rs.7000/- 24891
3rd Prize Rs.3500/-
01992 02894 10034 26973 44360
67256 79387 81551 85019 91126
4th Prize Rs.200/-
1509 2809 4057 4579 5875 6954 9047
9194 9200 9636
5th Prize Rs.100/-
2878 3851 6941 7467 7729 7900 8624
9407 9758 9775
6th Prize Rs.50/-
0009 1710 3099 4365 5665 7118 8117
0113 2063 3121 4378 5695 7123 8394
0410 2099 3361 4390 5700 7182 8618
0411 2168 3394 4474 5731 7232 8860
0426 2269 3507 4501 5881 7262 9430
0460 2381 3613 4520 5932 7348 9553
0801 2392 3793 4566 5968 7469 9588
0855 2417 3843 4751 6177 7572 9625
0882 2423 3900 4806 6284 7620 9683
0995 2437 4088 5054 6325 7625 9918
1065 2666 4142 5141 6328 7666
1094 2719 4156 5357 6530 7816
1140 2782 4188 5427 6737 7924
1205 2800 4258 5440 6873 8036
1390 2801 4266 5567 6903 8091

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 957613
2nd Prize Rs.7000/- 43347
3rd Prize Rs.3500/-
09683 12140 44947 46473 48090
60869 64371 85796 87210 96083
4th Prize Rs.200/-
0316 2472 2548 5762 6115 6371 8010
8516 8684 8823
5th Prize Rs.100/-
0403 2008 4129 4606 5553 6484 6533
7184 7219 8021
6th Prize Rs.50/-
0338 1429 2517 3843 5726 6701 8381
0386 1432 2571 3865 5730 6843 8563
0421 1519 2622 3981 5788 7024 8757
0486 1592 2700 4145 5791 7050 8952
0515 1636 2728 4209 6026 7202 8983
0580 1709 2751 4222 6077 7253 9306
0625 1720 2852 4577 6164 7309 9572
0697 1765 2887 4621 6224 7347 9688
0799 1832 3004 4681 6292 7396 9760
0843 1885 3191 4790 6460 7681 9871
0978 1932 3420 4988 6518 7783
1075 2035 3453 5132 6530 7838
1172 2298 3570 5278 6538 8056
1189 2439 3759 5305 6561 8212
1305 2467 3774 5515 6582 8303

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:24/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 913960
2nd Prize Rs.7000/- 79911
3rd Prize Rs.3500/-
13226 24441 35519 46313 57220
68135 68710 79416 81323 92612
4th Prize Rs.200/-
0235 0258 1698 1832 2276 4633 6430
7769 7801 8532
5th Prize Rs.100/-
0081 1087 1096 2553 4396 5355 6248
8777 8797 9756
6th Prize Rs.50/-
0052 1039 2751 4892 5957 7636 8987
0156 1193 3158 5089 6039 7688 9044
0211 1233 3177 5154 6074 7712 9181
0215 1433 3317 5159 6282 7843 9274
0348 1578 3343 5229 6383 7979 9344
0379 1594 3377 5244 6601 8042 9377
0406 1623 3520 5580 6629 8197 9389
0608 1694 3865 5593 6643 8317 9426
0813 1763 3934 5642 6681 8407 9723
0820 1786 4238 5647 6717 8418 9941
0838 1811 4316 5764 6744 8455
0899 1812 4330 5765 6899 8566
0996 1823 4403 5889 7121 8740
1003 1910 4476 5915 7307 8752
1014 1925 4582 5950 7328 8977

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 256876
2nd Prize Rs.7000/- 45123
3rd Prize Rs.3500/-
12766 23321 23801 34595 45620
56367 67749 78558 89718 91514
4th Prize Rs.200/-
0312 2676 3017 3154 3170 4568 4761
6215 8568 9192
5th Prize Rs.100/-
0897 1048 2663 3499 6389 6677 8261
9115 9369 9711
6th Prize Rs.50/-
0057 0988 3102 5054 6719 7527 9547
0105 1136 3113 5081 6727 7571 9620
0161 1383 3503 5271 6809 7579 9629
0195 1701 3520 5511 6815 8238 9678
0228 1778 3616 5534 6842 8328 9736
0260 1854 3891 5879 6899 8684 9787
0395 1896 3928 5995 6950 8708 9844
0457 1918 4103 6006 6953 8727 9898
0468 2013 4441 6113 7010 8733 9936
0544 2110 4528 6203 7147 9083 9982
0676 2260 4611 6226 7148 9127
0690 2271 4763 6549 7169 9235
0697 2356 4788 6561 7234 9249
0836 2532 4909 6573 7274 9401
0847 2647 4986 6619 7387 9451

# రహస్య సాక్షి వాంగ్మూలం

వచ్చారని, వైకాపాను వీడవద్దని తనను కోరారని, అవినాష్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలతో కలిసి పనిచేయలేనని వివేకా తనతో చెప్పారని శివచంద్ర రెడ్డి తన వాంగ్మూలంలో వెల్లడించారు. అవినాష్ రెడ్డికి జమ్మల మడుగు ఎంఎల్ఎ టికెట్ ఇ వ్వను న్నట్లు వివేకా తనకు చెప్పారని, దీనిపై జగన్‌తో మాట్లాడినట్లు ఆయన తనకు చెప్పినట్లు శివచంద్రా రెడ్డి తెలిపారు. తాను 2018 అక్టోబర్ ఒకటవ తేదీ వరకు వై కాపా సింహాద్రిపురం మండల కన్వీనర్‌గా వున్నానని, 2018 అక్టోబర్ రెండవ తేదీన తెలుగు దేశంలో చేరారని ఆయన తెలిపారు. తిరిగి 2020 జూన్ నెలలో తెలుగు దేశం పార్టీని వీడి వైకాపాలో చేరారని శివచంద్రా రెడ్డి తన వాంగ్మూలంలో తెలిపారు.

2019 డిసెంబర్ ఏడవ తేదీన శివచంద్రా రెడ్డి వాంగ్మూలాన్ని సిట్ అధికారులు అధికారికంగా రికార్డు చేయగా ఈ ఏడాది ఏప్రిల్ 26వ తేదీన మరోసారి శివచంద్రా రెడ్డిని విచారించి జూన్ 30వ తేదీన నాంపల్లిలోని సిబిఐ కోర్టుకు ఛార్జిషీట్ రూపంలో సమర్పించారు. కాగా తాను సిట్‌కు ఇచ్చిన వాంగ్మూలంపై కట్టుబడి వుంటానని శివచంద్రా రెడ్డి తెలిపారు.

# 29న హైదరాబాద్‌కు అమిత్‌షా రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై24:** కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఈనెల 29న హైదరాబాద్ రానున్నారు. పార్టీలోని వివిధ విభాగాల నేతలతో ఆయన సమావేశం కానున్నారు. సంస్థాగత అంశాలపై సమీక్షించనున్నారు. కిషన్‌రెడ్డి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అమిత్‌షా మొదటిసారి తెలంగాణకు వస్తున్నారు. ఈ ఏడాది చివరలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఆయన పర్యటనను బిజెపి శ్రేణులు వినియోగించనున్నారు. మరోవైపు ఈనెల 29న జరిగే అమిత్ షా టూర్‌లో మార్పులు జరిగినట్లు తెలుస్తోంది.

# రాష్ట్రమంతటా ముసురు

మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. వాయవ్య బంగాళా ఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడి తరువాత అల్పపీడనంగా మారే అవకాశం ఉందని విజయవాడ (అమరావతి) వాతావరణ శాఖ పేర్కొంది. విజయనగరం, పార్వతీపురం మన్యం, విజయవాడనగర పరిసరాల్లో, శ్రీకాకుళం జిల్లా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి. విజయవాడ నగరంలో అంతగా వాన ప్రభావం లేదు, అయితే మంగువాతావరణంలో జల్లులు పడుతున్నాయి. ఈ సాయంత్రానికి భారీ వానలు పడే అవకాశం ఉందంటున్నారు. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప, శ్రీసత్యసాయి, అనంతరపురం జిలా_ల్లో వానలు కురుస్తున్నాయి. వానలు గోదావరికి వరద ఉధృతి ఉంది. కృష్ణా నదికి క్రమంగా వరద తీవ్రత ఉంది. ఈ పరిస్థితుల్లో మత్యకారులను అధికారులు నదుల్లో వేటకు అనుమతించడం లేదు,

# ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి

218 క్యూసెక్కులు వరద సముద్రంలోకి నేరుగా ప్రవహిస్తోంది. గోదావరి ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరంలో సోమవారం ఉదయం నది నీటిమట్టం 9.750 మీటర్లు కాగా సాయంత్రానికి 10.730 మీటర్లుగా నమోదైంది. పేరూరులో 14.560 నుంచి 13.940కి తగ్గింది. అదేవిధంగా దుమ్ముగూడెంలో 11.750 నుంచి 10.460కి, భద్రాచలంలో 41.90 నుంచి 36.80 , కూనవరంలో 18పాయింట్ 00 నుంచి 17.40కి తగ్గుతోంది. ఇక పోలవరం కాఫర్ డ్యాం దగ్గ్గర 33.060 నుంచి 32.930కి తగ్గింది. డౌన్ స్ట్రీమ్ డిశ్చార్జ్ 9లక్షల 32వేల సున్నా 44 నుంచి 9లక్షల 45వేల 079 క్యూసెక్కులకు తగ్గ్గింది. డెల్టా కాలువలకు 11,400 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఆయకట్టు ప్రాంతమంతా భారీగా వర్షాలు కురుస్తుండటంతో డెల్టా కాలువలను మూసివేయాలని రైతాంగం ఇరిగిషన్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కల్లేరు వద్ద ఎన్‌హెచ్ 326

ఒకసారి రోడ్డు కొట్టుకొని పోయింది. అయినా దానికి తాత్కలిక మరమ్మత్తులు చేసి మమ అనిపించారు. నేటికి ఆ పరిస్థితి అలనే కొనసాగుతుంది. ఆ ప్రాంతంలో పెద్ద కల్వర్టు నిర్మించడంతో పాటు తక్షణం మరమ్మత్తులు చేయకుంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ఏదేని వాహనదారులు రోడ్డు బావుందని ఆదమరిచారా అంతే సంగతులు. సో అధికారులు స్పందించి తక్షణం చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

**ఒడిశా బస్సుకు తప్పిన ముప్పు, 40 మంది ప్రయాణికులు క్షేమం**

ఒడిశా నుంచి హైద్రాబాద్ వెళ్లే గుప్తా ట్రావెల్స్‌కు చెందిన బస్సు తెల్లవారుజామున ఒడిశా నుంచి హైద్రాబాద్‌కు వెళ్తుంది. చింతూరు మండలం కల్లేరు నుంచి ఎన్.హెచ్ 326పై ప్రయాణిస్తుండగా రెండు ప్రాంతాల్లో రోడ్డు నీటమునిగి ఉంది. అయినా డ్రైవర్ ధైర్యం చేసి వరదను దాటే ప్రయత్నం చేయగా కుయుగూరు వాగు వద్ద బస్సు పక్కకు ఒరిగింది. దాంతో ఆహాకారాలు చేసిన ప్రయాణికులు వెంటనే బస్సు దిగి సురక్షితంగా బయటపడ్డారు. తెల్లవారిన తరువాత జేసిబి సహాయంలో బస్సును బయటకు తీశారు.

## వారం - వర్జ్యం

25-7-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
సప్తమి ఉ.09-44; చిత్త రా.07-54
వర్జ్యం రా.01-42 ల 03-21
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**మిథునం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**కర్కాటకం:** ఆర్థికంగా బాగుంటుంది. అనుకున్న పనులు సకాలంలో పూర్తి.

**సింహం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**కన్య:** సామాన్య ధన లాభం. అన్ని వ్యవహారాల్లో విజయం లభిస్తుంది.

**తుల:** రుణాలు లభిస్తాయి. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**వృశ్చికం:** సమస్యలు తీరి మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రయాణ సూచన.

**ధనుస్సు:** శ్రమ అధికం. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఉద్యోగులకు ఆర్థిక లాభం.

**కుంభం:** ధన యోగం. ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలన సూచనలున్నాయి.

**మీనం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఇక కాషన్‌డిపాజిట్ సులభతరం!

## యుపిఐ విధానంలో డిపాజిట్‌కు గది ఖాళీచేసిన వెంటనే రిఫండ్

### క్రెడిట్, డెబిట్‌కార్డుతో చెల్లిస్తే 72గంటల్లో తిరిగి చెల్లింపు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులు వసతి పొందడానికి గదుల కు చెల్లించే కాషన్‌డిపాజిట్ నగదును తిరిగి భక్తులు పొందే విధానం తిరుమల తిరుపతి దేవస్థానం మరింత సులభతరం చేసింది. గతంలో గదుల కేటాయింపుకు అద్దె మాత్రమే వసూలుచేసిన టిటిడి వసతి కల్పన విభాగం ఆ తరువాత దాదాపు మూడేళ్ళుగా తిరుమలలో గదుల కేటాయింపు విచారణ కార్యాలయాల వద్ద భక్తులు తాము పొందిన గదికి అద్దెతోబాటు కాషన్‌డిపాజిట్ చెల్లించడాన్ని తిరిగి పునరుద్దరించారు. అప్పట్లో నగదును స్వీకరించి గది ఖాళీచేసిన వెంటనే డిపాజిట్ మొత్తాన్ని భక్తులకు తిరిగి ఇచ్చేవారు. అయితే ఇందులో కొంత సమస్యలు ఎదురవడంతో టిటిడి అధికారులు డిజిటల్ విధానంలో చెల్లింపులు లావాదేవీలు జరిపేలా చర్యలు తీసుకున్నారు.

భక్తులు తిరుమలకు వస్తే సిఆర్ఒ, ఎంబిసి, పద్మావతి విచారణ కార్యాలయాల వద్ద కౌంటర్లలో గది అద్దెతోబాటు కాషన్ డిపాజిట్‌ను క్రెడిట్, డెబిట్ కార్డులు ద్వారా చెల్లించాల్సి ఉంది. ఈ విధానం అమలుచేసిన తొలిరోజుల్లో భక్తులు గది ఖాళీ చేసిన తరువాత టిటిడితో అనుబంధమైన ఫెడరల్‌బ్యాంకు ద్వారా భక్తుల అకౌంట్ ఉన్న బ్యాంకుఖాతాకు జమఅవుతుంది. ఈ విధానంలో సాంకేతిక కారణాలతో చాలారోజులు సమయం పడుతుండటం, భక్తులనుంచి ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. కాషన్ డిపాజిట్ రీఫండ్‌కోసం కొంతమంది భక్తులకు 20 రోజులుపైగానే సమయం పట్టేది. ఈ విధానం వల్ల భక్తులు అసహనానికి గురవుతున్నారు. గదిని ఖాళీ చేసిన తరువాత కాషన్‌డిపాజిట్ తిరిగి చెల్లించడాన్ని సులభతరం చేసే దిశగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒలు పి.హరీంధ్ర నాథ్, భాస్కర్‌తో కలసి ఐటి విభాగంతో సమీక్షించారు.

**యుపిఐ విధానంలో చెల్లింపులకు అనుమతి:**

గదుల కాషన్‌డిపాజిట్ ఆలస్యమవుతోందనే ఫిర్యాదులు భక్తుల నుంచి వెల్లువెత్తడంతో టిటిడి అధికారులు నూతనవిధానం అమలుచేశారు. భక్తులు తమ తమ అకౌంట్లలో ఉన్న నగదును యుపిఐ విధానంలో ఫోన్‌పే, గూగుల్‌పే, పేటిఎం ద్వారా టిటిడి అకౌంట్‌కు స్కాన్‌చేసి గదుల కేటాయింపు కౌంటర్లవద్ద ఈవిధానంలో నగదుచెల్లించేలా మార్గం సుగమం చేశారు.

నూతన విధానంలో యుపిఐ ద్వారా భక్తులు తమ చరవాణుల నుంచి చెల్లింపులు చేసిన భక్తులు గదిని పొంది తిరిగి ఖాళీ చేసిన వెంటనే కాషన్‌డిపాజిట్ మొత్తం రీఫండ్ చేయడం జరుగుతోంది. ఈ విధానాన్ని దాదాపు 40శాతం మంది వరకు భక్తులు వినియోగించుకుంటున్నారు. మిగిలిన భక్తులు డిజిటల్ విధానం క్రెడిట్‌కార్డు, డెబిట్‌కార్డుల ద్వారానే గదులకు చెల్లింపులు చేసు _న్నారు. తిరుమలలో మొత్తం 7వేల పైచిలుకు గదులు ఉన్నాయి. ఇందులో ప్రముఖులు బసచేసే పద్మావతి విచారణ కార్యాలయం ప్రాంతంలోనే దాదాపు 700పైగా గదులు, ముఖ్యులతోబాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ,విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్ఓ, టిబి కౌంటర్‌ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజువారీగా భక్తులకు కేటాయిస్తున్నారు. 50,100,500 రూపాయల లోపు అద్దె ఉన్న గదులకు 500 రూపాయలు కాషన్‌డిపాజిట్ వసూలుచేస్తున్నారు.

వెయ్యిరూపాయలు పైగా అద్దె ఉన్న మిగిలిన అన్ని గదులకు అంతే మొత్తంలో కాషన్ డిపాజిట్ చెల్లించాల్సి ఉంది. యుపిఐ విధానంలో చెల్లింపులకు గది ఖాళీఅయిన వెంటనే డిపాజిట్ రీఫండ్ జరుగుతుండగా క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులకు కాషన్ డిపాజిట్ 72గంటల్లోనే రీఫండ్ జరుగుతుంది. సాంకేతిక కారణాలు, బ్యాంకుల సెలవుల సమయంలో వారంరోజులు లోపు రీఫండ్ అవుతుందని టిటిడి అధికారుల వెల్లడి.



## వెంకన్న బ్రహ్మోత్సవాలకు ముందే.. ఆగస్టులో

# రెండు రోజులు గరుడసేవ

**తిరుమల, జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వర స్వామిగా అవతరించి భక్తులను కటాక్షిస్తున్నట్లు కోట్లాదిమంది హిందూ భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఏడుకొండలవాడికి ఏడాదిలో జరిపించే ఉత్సవాల్లో బ్రహ్మోత్సవాల్లో గరువసేవకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ వాహనసేవరోజు ఏకంగా 3లక్షలమంది పైగా భక్తులు దేశం నలుమూలల నుండి తిరుమలకుచేరుకుని వీక్షించి ఆనందపరవశులవుతారు. భక్తుల నుంచి వచ్చిన స్పందన, కోరిక మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం గత ఐదేళ్ల నుంచి ప్రతినెలా పౌర్ణమి రోజు ఘడియల్లో గరుడసేవ నిర్వహించి భక్తులకు మోక్షం కలిగిస్తున్నారు.

### భక్తులకు మహద్భాగ్యం

ఇప్పుడు రానున్న ఆగస్టునెలకు సంబంధించి రెండు గరుడసేవలు తిరుమలలో టిటిడి అధికారులు నిర్వహించనున్నారు. ఆగస్టు 1వతేదీ మంగళవారం పౌర్ణమిఘడియరోజు ఏడుకొండలవాడికి గరుడసేవ జరుగుతుంది. అలాగే అదేనెలలో 21వతేదీ సోమవారం గరుడపంచమి పురస్కరించుకుని ఆ రోజు కూడా తిరుమలలో గరుడవాహన సేవ నిర్వహిస్తారు. ఒకేనెలలో దేవదేవుడు వడ్డీకాసుల వేంకటేశ్వరుడు తనకెంతో ఇష్టమైన గరుడుని వాహనంగా చేసుకుని విశేషాభరణాల అలంకృతుడై ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు.



## తిరుమల మొదటి ఘాట్‌లో

# ఆగని ప్రమాదాలు

### లోయలోకి దూసుకెళ్లిన కారు

**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:**తిరుమల నుంచి తిరుపతికి దిగివెళ్లే మొదటిఘాట్‌లో యాత్రికుల వాహనాలు ప్రమాదాలకు గురవుతూనే ఉన్నాయి. వాహనాల డ్రైవర్లు అవగాహన లేక ఘాట్‌లో దిగే సమయంలో వేగంగా వాహనాలు నడపడం, మలుపుల వద్ద అనుభవం లేక నియంత్రించలేకపోతుండటంతో వరుసగా వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. అదుపుతప్పి కొండ గోడను ఢీ కొట్టడమో, రోడ్డుపక్కన రైలింగ్‌లను ఢీకొని కాల్వలోకి ఒరిగిపోవడం, ఇంకా ఏకంగా ఘాట్‌లో రోడ్డుకు పక్కన చిన్నపాటి లోయల్లోకి వాహనాలు దూసుకెళ్లడం బోల్తాపడటం జరిగిపోతోంది. తాజాగా సోమవారం మధ్యాహ్నం ఓ యాత్రికుల కారు మొదటిఘాట్‌లో 6వ మలుపు వద్ద అదుపుతప్పి చిన్నపాటి లోయలోకి బోల్తాపడింది. అదృష్టం వశాత్తు పెద్దప్రమాదం తప్పింది. లేకుంటే ఇంకా కొంతముందుకు వచ్చిఉన్నా భారీ లోయలోకి దూసుకెళ్లేది. సమాచారం అందుకున్న అలిపిరి విజిలెన్స్ అధికారులు సంఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను రోడ్డుపైకి తీసుకువచ్చారు. లోయలోపడిన కారును క్రేన్ సాయంతో అలిపిరి తరలించారు. తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## కొండపై మోస్తరుగా భక్తులు

**తిరుమల,జులై 24 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగిసిన తరువాత తాజాగా సోమవారం తిరుమలలో భక్తులు మోస్తరుగా ఉన్నారు. ఉదయం 7గంటలకు వైకుంఠంలో 20కంపార్టుమెంట్లలో భక్తులు ఉండి సర్వదర్శనానికి 10 గంటలు సమయం కేటాయించారు. సాయంత్రానికి భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది. సర్వదర్శనానికి 8గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశదర్శనాలకు మూడుగంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. కాగా వరుసగా కురుస్తున్న వర్షాలకు తోడు వాతావరణంలో మార్పు రావడంతో కలియుగవైకుంఠం తిరుమలలో చలి తీవ్రత పెరిగింది. ఇటీవల వర్షాలు కురుస్తుండంతో చల్లటిగాలులు వీస్తున్నాయి. మూడురోజులుగా మోస్తరువాన కురుస్తుండటంతో సూర్యునిప్రభావం కనిపించడంలేదు. దీంతో తిరుమలలో చలితీవ్రత పెరిగింది. భక్తులుచాలామంది మధ్యాహ్నం 3 గంటల తరువాత గదులనుంచి బయటకు రావాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవడం కనిపిస్తోంది.

## మంత్రి చెల్లుబోయిన, బోస్ వ్యాఖ్యలు వ్యక్తిగతం

### ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

**ఆలమూరు, జులై 24 ప్రభాతవార్త :** మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలక్రిష్ణ, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుబాష్ చంద్రబోస్‌ల మధ్య జరుగుతూన్న వివాదాన్ని త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేధ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురంలో గత కొన్ని రోజులుగా సీట్లు, పోటీచెసేస్థానాల్లో ఇరువురి మధ్య వివాదం జరుగుతూంది. ఈ వివాదంపై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుమాట్లాడుతూ త్వరలో సమస్యకు ముగింపు పలుకుతామని జిల్లాల ఇన్‌చార్జ్‌లు మిధున్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డిలతో సమావేశమైనానని ఈ విషయంపై చర్చించటం జరిగిందని అన్నారు. సిఎం జగన్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటనకు వచ్చినప్పుడు అయన ద ృష్టికి తీసుకెళ్తామని ఇన్‌చార్జ్‌లు తెలిపారని తోట త్రిమూర్తులు తెలిపారు.

## సిఎం జగన్ సంకల్పం ముందు

# దుష్ట శక్తుల కుట్రలు నిలవలేదు

### మంత్రి ఆదిమూలపు సురేష్



**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి జగన్ సంకల్పం ముందు దుష్టశక్తుల కుట్రలు నిలవలేదని పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ వ్యాఖ్యానించారు.అమరావతి ప్రాంతంలో పేదలకు సొంతింటి కల నేరవేరబోతుందని తెలిపారు. తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలకు వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇళ్లను ఇస్తుంటే, రైతుల ముసుగులో వాటిని అడ్డుకోవడానికి ప్రతిపక్షాలు ప్రయత్నించారన్నారు.ఇది అత్యంత దుర్మార్గమన్నారు.రూ.రెండు నుంచి రూ.మూడు లక్షల ఆస్తిని ఇళ్ల స్థలాల రూపంలో పేదమహిళల చేతిలో ముఖ్యమంత్రి జగన్ పెట్టడం గొప్ప చరిత్ర అన్నారు.న్యాయస్థానాలు కుడా పేదల పక్షాన నిలిచి, ఇళ్ల పట్టాలు ఇవ్వటానికి ఆమోదం తెలిపిందన్నారు.సెంటు భూమిలో ఇల్లు కట్టి ఇస్తామంటే, చంద్రబాబు అవహేళన చేసారని విమర్శించారు.సెంటు భూమిలో సమాధులు కట్టుకోమని పేదలను చంద్రబాబు అవమానించారని విరుచుకునిపడ్డారు.పెత్తందార్లు ఉన్న చోట పేదలు ఉండకూడదని చంద్రబాబు నీచపు ఆలోచనన్నారు.ఆరు నెలల్లో పేదల ఇళ్ల నిర్మాణాలు పూర్తవుతాయని హామీని ఇచ్చారు,షీయర్‌వాల్ టెక్నాలజీ ద్వారా ఇళ్ళ నిర్మాణాలు వేగంగా పూర్తవుతాయని తెలిపారు.అన్ని వసతులతో జగనన్న ఊర్లు త్వరలోనే రానున్నాయన్నారు. రాజధానిలో పేదలకు ఇచ్చిన స్థలాల్లో నిర్మాణాలు పూర్తి చేసి తీరుతామని మంత్రి సురేష్ ఉద్ఘాటించారు.దీనిపై రైతులు సుప్రీం కోర్టు వెళ్తే, తాము కుడా వెళ్తామని సవాల్ చేసారు. హైకోర్టు తీర్పు ఎలా వచ్చినా, నిర్మాణాలకు అడ్డంకి ఉండదని ధీమా వ్యక్తం చేసారు. రాబోయే 5,6 నెలల్లో 50 వేల ఇళ్ళ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు.అంతకు ముందు మంత్రి ఇదే అంశం కీలకంగా వెంకటాయపాలెంలో జగనన్న ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన సందర్భంగా జరిగిన సభలోను ప్రసంగించారు.

## భూగర్భ విద్యుత్ కేబుల్ సాంకేతిక పరీక్ష విజయవంతం

**శ్రీకాళహస్తి,జులై 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రతిష్టాత్మకంగా రూ.15కోట్లతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ పనులు మొదటి దశ పూర్తి అయ్యింది.ఈ పనుల పరిస్థితిని సోమవారం ఎపిఇఆర్‌సి చైర్మెన్ జస్టిస్ సివి నాగార్జున్‌రెడ్డి పరిశీలించారు. గత ఏడాది నవంబర్‌లో ప్రారంభమైన పనులు ఫిబ్రవరిలో జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకే పూర్తి చేసి ప్రారంభించాలనిశాసనసభ్యుడు మధుసూధనరెడ్డి విద్యుత్ అధికారులను కోరారు.అయితే పనుల నిర్వహణ ఆలస్యం జరుగుతుంది.మొదటి విడత పనులు 11కెవి లైన్‌కు సంబంధించినవి పూర్తి అయ్యాయి.

**పనులు,ప్రయోగం సక్సస్:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన సమయంలో రథోత్సవం సందర్భంగా రథానికి విద్యుత్ వైర్లు తగలటం ఉత్సవానికి అవాంతరం ఏర్పడింది. దాంతో 2020 బ్రహ్మోత్సవాల్లో ఓ చిన్న సంఘటన చోటు చేసుకోవటంతో శాసనసభ్యుడు ఇటు దేవస్థానం అటు విద్యుత్‌శాఖ అధికారులతో చర్చించారు. పైఅధికారులను ఒప్పించారు. రూ.15కోట్లతో నాలుగు మాడ వీధులతో పాటు అనుబంధ వీధుల్లో కూడా భూగర్భ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసారు.ఈ పనులను త్వరితంగా పూర్తి చేయాలని పలుమార్లు


### పరిశీలించిన నాగార్జున్‌రెడ్డి

ఎంఎల్ఏ అభ్యర్ధించారు. సోమవారంసాంకేతిక పరీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటుచేసిన నియంత్రికలు, భూగర్భ కేబుల్‌ల సామర్థ్యాలను సాంకేతికలను నాగార్జున్‌రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. కేబుల్ పనులను త్వరగాపూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరారు.

**వైర్లు,స్థంభాల తొలగింపు:**

ఈ సందర్భంగా నాగార్జున్‌రెడ్డి పలుసూచనలు చేస్తూ ప్రస్తుతం విద్యుత్ దీపాలు రోడ్డుకు ఇరువైపుల ఉన్నాయని వాటిని తొలగించాల్సిఉందని స్థానిక పర్యవేక్షకులు నాగార్జున్‌రెడ్డికి వివరించారు. ఇక స్థంభాలు తొలగించి కొత్తగా విద్యుత్ దీపాలను అమర్చాల్సి ఉందన్నారు.శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి అభ్యర్ధనతో ప్రయోగాత్మకంగా పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ఈకేబుల్ వ్యవస్థను అత్యాధునిక పద్దతిలోచేపట్టినట్లు వివరించారు.దీని వలను ప్రజలకు ఎలాంట అంతరాయం లేదన్నారు. రాబోవు రోజుల్లో నాలుగుమాడావీధుల్లో విద్యుత్ లైన్లు పైన కనబడవన్నారు.పట్టణంలోని ప్రదాన వీధుల్లోకూడా ఏర్పాటు చేయటానికి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని నాగార్జున్‌రెడ్డి వివరించారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయం నిత్యకళ్యాణం, పచ్చతోరణం



**శ్రీకాళహస్తి,జులై 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం నిత్యకళ్యాణం పచ్చతోరణంలా మారింది. ఓ వైపు వరుణుడు కరుణించి వర్షం కురిపిస్తుండగా అదేరీతిలో భక్తులు కూడా హాజరయ్యారు. ఉదయం నుంచి ఆలయంలో అభిషేకాలకు భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఓ వైపు నిత్యకళ్యాణం, మరో వైపు మృత్యుంజయ అభిషేకాలతో కళ కళ లాడింది. సోమవారం పలువురు విఐపిలు రావటంతో పాలకులు బిజీగా కనబడ్డారు. శ్రీకాళహస్తి పైపుల పరిశ్రమకు చెందిన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సురేష్ కందేవాల, రిటైర్డ్ హైకోర్టు జడ్జి ఎపి ఎలక్ట్రికల్ రెగ్యూలేటరీ కమిషనర్ నాగార్జున్ రెడ్డి, బళ్లారి మాజీ శాసనసభ్యుడు గాలి సోమశేఖర్‌రెడ్డి తదిరులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.అందరికి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రోటోకాల్‌మేరకు ఏర్పాటు చేసారు.

**ఎనలేని అనుభూతి:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచు గడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకల్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకల్యాణోత్సవానికి విశేష స్పందనవచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవీతపూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయినికి ప్రత్యేకాలంకారాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలునిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుం జయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడశాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలురకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణాలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులుఅధికసంఖ్యలోపాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

**రికార్డు స్థాయంలో పూజలు: అభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రికార్డు స్థాయిలో పూజలు,అభిషేకాలు జరిగాయి. సుమారు 25వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఆలయంలో రికార్డు స్థాయిలో పూజలు జరిపించుకున్నారు. సోమవారం కావటంతో స్వామి అమ్మవార్ల అభిషేకాలకు 170 మందిని అనుమ తించారు. దాంతో అభిషేకాన్ని రన్నింగ్ దర్శనం చేసుకున్నారు. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 58 జరిగాయి. శనీశ్వరాభిషేకాలు 6 జరిగినట్లు తెలిపారు. అర్చనలు 103, గోపూజలు 72 కాగా రాహుకేతుదోష నివారణ పూజలు 4390 జరిగినట్లు తెలిపారు. కాగా కట్టడి చేయటంతో ప్రత్యేక దర్శన టిక్కెట్లు 1815 మంది కొనుగోలు చేసి దర్శించుకున్నారు.

## పవన్ కల్యాణ్‌పై విజయవాడ సివిల్ కోర్టులో కేసు

**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:**జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఓ మహిళా వలంటీర్ క్రిమినల్ డిఫమేషన్ కేసును వేసారు.ఆయన తన వ్యాఖ్యలతో తమను మానసికంగా వేధించారంటూ విజయవాడ నగరానికి చెందిన మహిళా వలంటీరు స్థానిక సివిల్ కోర్టును ఆశ్రయించారు.న్యాయస్దానం ఆమె పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. వలంటీర్లుగా తాము ఆడవారి డేటాను సేకరించామని, డేటాను చోరీ చేసామని పవన్ వ్యాఖ్యానించారన్నారని ఇవి పూర్తిగా ఆధార రహితమే కాకుండా తమ మనోభావాలను దెబ్బతీసే రీతిలో ఉన్నాయని మహిళా వలంటీర్ తన పిటిషన్‌లో స్పష్టం చేసారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు వ్యక్తిగతంగా తనను బాధించాయన్నారు. ఉమెన్ ట్రాఫికింగ్ అంటూ తప్పుడు ఆరోపణలు చేసారన్నారు.సేవ చేస్తోన్న తమపై నిందలు వేసిన పవన్‌ను చట్టపరంగా శిక్షించాలని పిటిషనర్ డిమాండ్ చేసారు.ఇదే అంశంపై పిటిషనర్ మీడియాతో మాట్లాడుతూ పస్తుతానికి తాను మాత్రమే పరువు నష్టం పిటిషన్ కోర్టులో దాఖలు చేసినట్లు తెలిపారు.తనను చూసి మిగతా వారు ముందుకు వస్తారన్నారు.

వలంటీర్ వ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను బార్ అసోసియేషన్ ఆమెకు అండగా ఉంటుందని పవన్‌పై పరువు నష్టం దావా వేసిన న్యాయవాది తెలిపారు.వారాహి యాత్ర సందర్భంగా ఏలూరులో పవన్ కల్యాణ్ చేసిన వలంటీరు వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదస్పదంగా మారాయి.ఆయనకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా వలంటీర్లు ఆందోళన చేసారు.కొందరు ఆయనపై ఆయా పోలీసు స్టేషన్‌ల్లో ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదయ్యాయి.ఈ క్రమంలో ఆయనపై పరువు నష్టం కేసు దాఖలైంది.

## జమాల్‌ఖాన్‌కు రాష్ట్రీయ వైద్య సమ్మాన్ అవార్డు



అవార్డు అందుకుంటున్న డా॥జమాల్‌ఖాన్

**చింతూరు జులై 24 ప్రభాతవార్త :** చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డా॥జమాల్ ఖాన్‌కు ఢీల్లీ వేదికమీద అరుదైన గౌరవం దక్కింది. ఢిల్లీ కేంద్రంగా నిర్వహిస్తున్న 3వ ప్రపంచస్థాయి మహాసభలో డా॥జమాల్‌ఖాన్‌కు రాష్ట్రీయ వైద్య సన్మాన్ అవార్డు అందజేశారు.పాలిస్టిక్ మెడిసిన్ రిసెర్చ్ ఫౌండేషన ఆధ్వర్యంలో వరల్డ్ కాంగ్రెస్ ట్రెడిషనల్ మెడిసిన్ మహాసభలో ఢీల్లీలో డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగాయి.ఈ సభకు ప్రపంచ నలుమూలల నుండి సాంప్రదాయ వైద్యులు పెద్ద ఎత్తున హాజరైనారు. హెచ్‌యం ఆర్ఎఫ్ డైరెక్టర్ ఆఫ్ జనరల్ దీపక్ రౌత్ ,వరల్డ్ వైస్ చైర్మెన్ డా॥సుభాని ,పిహెచ్‌సిసి ఫౌండర్ ,డైరెక్టర్ ఆఫ్ జనరల్ ప్రొఫేసర్ డా॥పియస్ సాగర్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ సాంప్రదాయ వైద్య మహాసభలకు ముఖ్య అతిధులుగా నేపాల్ దేశానికి చెందిన డా॥రామ్ ఆధర్ యాదవ్ (హెల్త్‌మినిస్ట్రీ), అనంత వీరధర్ మినిస్ట్రీ ఆఫ్ ఆయుషి, సిబిలోహియా, టెక్నికల్ అడ్వయిజర్ వ్యవహరించారు.

ఈ సభలకు యూకె, బంగ్లాదేశ్, నేపాల్, ఆస్ట్రేలియా, మలేషియా, సింగపూర్, శ్రీలంక, ఫిలిపియన్స్,కెనడా,ఇండోనేషియా తదితర దేశాల నుండి 600 మంది హాజరైనారు.ఇంత పెద్ద వేదికపై చింతూరుకు చెందిన ఆఫ్రిన్ ఆయుర్వేద క్లినిక్ వైద్యుడు డా॥జమాల్‌ఖాన్‌కు అవార్డు అందజేసిన సన్మానించటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్‌యులో అల్లూరి విగ్రహం ఏర్పాటు

### ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి: విసి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జులై24, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజుకు వర్సిటీ ఘన నివాళులు అర్పించింది. ప్రత్యేక వస్తువులతో ఏర్పాటు చేసిన అల్లూరి విగ్రహాన్ని సోమవారం వీసి ఆచార్య పి.రాజశేఖర్, రాష్ట్ర అధికార భాషాసంఘం అధ్యక్షులు పి.విజయబాబు, అల్లూరి వారసులు అల్లూరి శ్రీరామరాజులు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ఆర్కిటెక్చర్ కళాశాలప్రిన్సిపాల్ ఆచార్య ఇ.శ్రీనివాస రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ యువతరానికి స్ఫూర్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. నేటి వర్తమాన కాలంలో విద్యార్థులు స్వాతంత్ర్య సంగ్రామంలో అగ్నికణంగా ఉన్న అల్లూరిని ఆదర్శంగా తీసుకుని దేశంకోసం సేవ చేయాలన్నారు. ఏఎన్‌యును విద్యావిషయక,సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, ఇటువంటి దేశ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాలను నేటితరానికి తెలియజెప్పేలా విగ్రహాలు ఏర్పాటుచేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అల్లూరి సీతారామ రాజు వారసులు అల్లూరి శ్రీరామరాజు గౌరవ అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అల్లూరి దేశం కోసం చేసిన సేవలు అజరామరం అని, ఆయన వారసులుగా ఉన్న తమ జీవితాలు ఎంతో పుణ్యం చేసుకున్నాయని పేర్కొన్నారు. వీసిఆచార్య పి.రాజ



అల్లూరి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న విసి రాజశేఖర్, విజయబాబు

శేఖర్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బోదన,పరిశోధన, క్రీడారంగాలతో పాటుగా వివిధ సేవా రంగాలలో కూడా భాగస్వాములుగా నిలుస్తుందన్నారు. అలాగే సామాజిక వేత్తలు, దేశ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు విగ్రహాల ఏర్పాటుతో వారిని స్మరించుకుని వారి అడుగుజాడల్లో విద్యార్థులు నడిచేలా, వారిని ఆదర్శంగా తీసుకునేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

వార్త

సామాన్యులకు కష్టమైన దానిని సులువుగా చేయడం సామర్థ్యం. సమర్థులకు అసాధ్యమైన దానినిచేయడం మేధ.

- అమిఎల్

# అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి!

కాలం ఎవరికీ ఎప్పుడూ ఒకేతీరుగా ఉండదు. మిట్టపల్లాలు, చీకటివెలుగు, కష్టసుఖాలు ఎన్నో ఉంటాయి. అందుకే అన్నారు ఓ కవి 'ఇంతేరా ఈ జీవితం తిరిగే రంగుల రాట్నం కలిమి నిలువదు, లేమి నిలువదు కలకాలం ఒక రీతి గడవదు'. దేశంలో కరవుకాటకాలు కొత్తకాదు. ఎన్నో కరవులను దేశరైతాంగం ఎదుర్కొన్నది. మరెన్నో వరద బీభత్సాలను చవిచూసింది. ఇలాంటి ఆటుపోట్లు ఎన్నో ఎదుర్కొంటూ జీవనయానాన్ని రైతాంగం నెట్టుకుంటూ వస్తున్నది. ఎందుకోఏమోకానీ ప్రకృతి రైతులపై పగబట్టి వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ఉంది. ఈ పరిస్థితులను రైతులు తట్టుకోలేకపోతున్నారు. ఎప్పుడు వర్షాలు వస్తాయో, ఎప్పుడు ఆగిపోతాయో, ఎక్కడ కుంభవృష్టి కురుస్తుందో తెలియని పరిస్థితి. ఈసారి ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సకాలంలో కురుస్తాయని వాతావరణశాఖ అధికా రుల అంచనాలు తలకిందులయ్యాయనే చెప్పొచ్చు. రోహిణికార్తె మేనెలలో ఆరంభంకావాల్సిన వర్షాలు జులై మధ్యనాటికి కానీ జాడకన్పించలేదు. కానీ గత వారం రోజులుగా వర్షాలు ఒక్కసారిగా విడవకుండా కురుస్తు న్నాయి. ఈ వర్షాలతో పంటలకు కొంతమేలు చేకూర్చిం దని రైతులు ఆనందపడినా అలాగే కొనసాగుతుండడం మరో ఐదారు రోజులపాటు వర్షాలు విజృంభించే అవ కాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఎడతెరిపిలేని వర్షాలతో పంటలను ఎలా కాపాడుకోవాలో రైతులకు అర్థంకావడం లేదు. ఇటు తెలంగాణాలోకానీ,అటు ఆంధ్రప్రదేశ్‌తోపాటు పొరుగునున్న మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రా ల్లో కూడా భారీ ఎత్తున పత్తిసాగు చేశారు. ఈ అధిక వర్షాలతో పత్తిపంట పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతున్నది. మొలకెత్తిన చేలల్లో అవసరానికి మించి నీరు నిలిచి పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో పత్తేకాదు కంది, సోయా వంటి మెట్టపంటలు చేతికి వచ్చే పరిస్థితుల్లో లేవని మరొకసారి విత్తుకోవాల్సిన అవసరం ఉందని శాస్త్రజ్ఞులు సలహాలిస్తున్నారు. తెలంగాణా వరకు తీసుకున్నా ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు దాదాపు అరవైలక్షల ఎకరాల వరకు పంటలు సాగు అయ్యాయి. వాస్తవంగా ఈ సీజన్‌లో మొత్తం సాగు విస్తీర్ణం కోటి ఇరవైఐదు లక్షల ఎకరాలు కాగా అందులో నలభైఆరు శాతం పంట లు మాత్రమే సాగు అయ్యాయి. పత్తిసాగు దాదాపు యాభై లక్షలకుపైగా సాగు చేయాలనే లక్ష్యంకాగా ఇప్పటి వరకు సుమారు నలభైలక్షల ఎకరాలుసాగు అయినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇక వరి సాగు యాభై లక్షల ఎకరాలకుపైగా లక్ష్యంగా నిర్ణయిస్తే ఇప్పటివరకు కేవలం ఎనిమిది లక్షల ఎకరాల వరకే నాట్లుపడ్డాయి. ఇక పప్పుధాన్యాల లక్ష్యం తొమ్మిదిన్నర లక్షల ఎకరాలు కాగా అందులో ఇప్పటికీ సగంవరకు కూడా సాగు కాలేదు. వేసిన పంటలు కూడా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ఈ వర్షాలతో మురిగిపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. ఇంకొకపక్క వానల వల్ల రకరకాల తెగుళ్లు సోకే అవకాశాలున్నాయి. పొరుగు రాష్ట్రాల పరిస్థితి కూడా ఇందుకు విరుద్ధంగా లేదనే చెప్పొచ్చు. సాంకేతిక పరంగా ఎంత అభివృద్ధిచెందినా, మరెన్నో కొత్త విషయాలు కనుగొంటున్నా ప్రకృతి ముందు మానవుడు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నాడు. వానరాకడ ప్రాణం పోకడ తెలియదనేవారు పెద్దలు. ఈ పరిస్థితి నుంచి కొంత ముందుకు వెళ్లినా వర్షాలు, తుఫాన్‌లు, వరదలకు సంబంధించి నిర్దిష్టమైన, స్పష్టమైన సమాచారం అందించలేకపోతున్నారు. అమెరికా లాంటి పాశ్చాత్యదేశాల్లో కొంతమేరకైనా వానరాకడ, పోకడ గురించి ముందస్తుగా సమాచారం అందించడం, మనదేశంలో మాత్రం వాతావరణశాఖ అందించే సమాచారం కొన్ని సందర్భాల్లో వారిని నవ్వులపాలు చేస్తున్నది. వరదల కారణంగా ముఖ్యంగా నష్టపోయేది రైతాంగమే. మిగిలిన వర్గాలపై ఈ వదలని వానలు, తుఫాన్‌లు ప్రభావం చూపినా ప్రత్యక్షంగా కోలుకోలేని దెబ్బతగిలేది మాత్రం వ్యవసాయరంగానికే. ఇలా వ్యవసాయరంగంపై పడిన ప్రకృతి సహాయనిరాకరణ వల్ల పరోక్షంగా భారమంతా ప్రజలపై పడకతప్పదు. ప్రస్తుతం అటు ఉత్తర భారతదేశంలో వరదలు అతలాకుతలం చేస్తుండగా ఇక్కడ తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణాలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో రైతాంగం ఆందోళన చెందుతున్నది. వ్యవసాయరంగానికి అదునుపదును అనేది ముఖ్యం. ఇప్పుడు వానాకాలానికి సంబంధించినంత వరకు అదును దాటిపోయిందనే చెప్పొచ్చు. ఆలస్యమయ్యే కొద్దీ ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగం ఎక్కువ అవుతుంది. అవసరం మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచినట్లు అధికారగణం పేర్కొంటున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఈసారి కూడా నకిలీ, నాసిరకం విత్తనాలు రైతులను దగాచేశాయి. వీటివల్ల రైతులకు కోలుకోలేని దెబ్బతగులుతుంది. కొన్ని ప్రాంతాల్లో ఏపుగా పెరుగుతున్నా పంట పండే సమయానికి పూత,కాయ రాకుండా పోతుందనే అనుమానం రైతులకు నిద్రలేకుండా చేస్తున్నది. నకిలీ, నాసిరకం అమ్మేవారిపై పాలకులు కూడా అంతకఠినంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. చట్టం కూడా లోపభూయిష్టంగా ఉంది. కొత్త చట్టానికి రూపకల్పన చేసినా, దాన్ని కేంద్ర పెద్దలు అటకెక్కించారు. సమస్యల వలయంలో కూరుకొని నష్టాల ఊబిలో కూరుకుపోతున్న రైతుల్లో ఆత్మవిశ్వాసం కల్పించాలి. రైతు కన్నీరు దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

నిజమైన స్నేహితుడు చక్కటి ఆరోగ్యం వంటివాడు. ఆరోగ్యాన్ని కోల్పోతే కాని, దాని విలువ మనకు తెలిసిరాదు.



చార్లెస్ కాలెబ్ కాల్టన్

అతిగా జాగ్రత్తపడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.



సెసిల్

## ప్రజావాక్కు



### పెరిగిన బియ్యం ధరలు

బియ్యం రేటు వింటేనే గుండె గుబేల్మంటోంది. గుండెల్లో దడ పుట్టించేలా తెలుగురాష్ట్రాల్లో బియ్యంధరలు పెరిగిపోయాయి. పదులుకాదు, వందలు కాదు ఏకంగా వేలల్లో ధరలు పెరగడంతో ప్రజలు హాహాకారాలు చేసే పరిస్థితి ఏర్పడింది. ఇవే పరిస్థితి ఇంకొంతకాలం కొనసాగితే బియ్యం కొనలేని పేద, మధ్య తరగతి ప్రజలు పస్తులతో కాలం గడపాల్సిన దుస్థితి వచ్చినా రావచ్చు. ఏరోజుకారోజు బియ్యం ధరలు పెరుగుతుండడంతో బియ్యం వ్యాపారస్తులు చెలరేగిపోతున్నారు. కృత్రిమ కొరతను సృష్టించి ప్రజలపై అధికధరలభారాన్ని నెట్టేస్తున్నారు. డిమాండ్ కంటే తక్కువ బియ్యం సరఫరా చేయడం ద్వారా కృత్రిమ కొరతను చూపిస్తున్నారు. అధికారులు తక్షణంస్పందించి మిల్లర్లు, వ్యాపారస్తులపై కొరడా ఝుళిపించాలని ప్రజలు కోరుతున్నారు. ఇక ప్రభుత్వం కూడా నిర్లక్ష్య పూరిత వైఖరి అవలంబిస్తోంది. ఎంతో ఆర్భాటంగా ధరల స్థిరీకరణ కోసం రూ.వేల కోట్ల నిధులు కేటాయించామని చెప్పిన ప్రభుత్వం బియ్యం ధరను స్థిరీకరించడానికి ఇప్పటివరకూ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. ధరల మోతతో ప్రజలు అల్లాడుతున్నా పట్టించుకునేవారు లేకుండాపోయారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### యువతకు ఉపాధి కల్పించాలి

మనదేశంలో యువతీయువకులు ఉన్నత చదువులు చదివి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా మొదలైన దేశాలకు వెళ్లి ఉద్యోగాలుచేస్తూ అక్కడే ఉంటున్నారు. మనదేశంలో పుట్టి విదేశాలకు సేవ చేయడం సబబేనా? ఆరోజు స్వాతంత్ర్య పోరాట యోధులు బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడానికి స్వాతంత్ర్య పోరాటం చేసి దేశం కోసం తన ధన,మానప్రాణాలు పోగొట్టుకున్నారు. మరి నేడు విదేశాలకు వెళ్లి తెల్లదొరలకు సలామ్ చేస్తూ వారికి సేవ చేయడం మంచిదేనా? పాలకులు ఈ విషయాన్ని గుర్తించి విచ్చలవిడిగా వీసాలు, పాస్‌పోర్టులు మంజూరు ఆపివేయాలి.

-ఎస్. రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### కఠిన చర్యలు తీసుకోవాలి

ఓటర్ల జాబితా తనిఖీల్లో పలువురు బిఎల్‌ఓలు, వలంటీర్లు, నిబంధనలకు వ్యతిరేకంగా విధులునిర్వహిస్తున్న వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు, అలా నిబంధనలకు వ్యతిరేకంగా విధులు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వలంటీర్లను విధుల నుంచి తొలగించాలి. ప్రజల ఓటుహక్కు, ప్రజాస్వామ్య విలువలను అధికారులు కాపాడాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మాతృభాషలకు ప్రోత్సాహం

సిబిఎస్‌ఈ అనుబంధ పాఠశాలలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి 12వ తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధనను ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించడం హర్షణీయం. మాతృభాషను బోధనా మాధ్యమంగా చేసుకుని బహుభాషా విద్యను ప్రోత్సహించే దిశగా కేంద్రం అడుగులు వేసింది. బహుభాషా విధానం చిన్నారుల ఆలోచన పరిధిని విస్తృతం చేస్తుందని కనీసం 5వ తరగతి వరకు ఈ విధానం అనుసరించాలని, 8వ తరగతి ఆ తర్వాత కూడా ఇదే విధానం మేలని జాతీయ విద్యావిధానం 2020కూడా బలంగా చెబుతుంది. నాణ్యమైన బహుభాషా పాఠ్యపుస్తకాలు లభ్యత కష్టమవుతున్న నేపథ్యంలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి పిల్లలకు 22 భారతీయ భాషల్లో కొత్త పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి రానున్నాయి. కేంద్రం తాజా నిర్ణయంతో అన్ని భాషలకు మంచి గుర్తింపు ప్రోత్సాహం లభించడమే కాక భిన్నత్వంలో ఏకత్వానికి మరింత సహాయపడుతుంది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### సమస్యకు పరిష్కారమెప్పుడు?

అన్యాయానికి గురైనప్పుడు న్యాయంకోసం అభ్యర్థిస్తుంటే ఆ సమస్యను పట్టించుకునే నాథుడే కరవయ్యాడు. డియస్సీ అభ్యర్థులు ఫలితాలొచ్చినా రాజకీయంగా ఆలస్యమై నియామకాలు రెండు సంవత్సరాలు ఆలస్యంగా ఇవ్వడం వలన పాత పెన్షన్ కోల్పోయి అన్యాయంగా నూతన పెన్షన్‌లోకి నెట్టేయడం జరిగింది. ఇట్టి విషయమై సుప్రీంకోర్టు ఈ మధ్య రాజకీయ కారణాలతో ఫలితాలొచ్చినా నియామకాలు ఆలస్యమైనవారికి పాతపెన్షన్ వర్తింపచేయాలని చాలా స్పష్టమైన తీర్పునిచ్చింది సుప్రీంకోర్టుఈవిషయం తెలిపినా తెలియనట్టుప్రభుత్వం ఉంది. ఇదిన్యాయపరమైన అంశం. ఈ సమస్యకు పరిష్కారమెప్పుడు.

-సి.శేఖర్, పాలమూరు

### కఠినంగా శిక్షించాలి

మణిపూర్‌లో మహిళలపై జరిగిన దారుణ సంఘటనలు దేశవ్యాప్తంగా ప్రతిరోజు ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. చట్టాల్లోని లొసుగులు, కేసుల దీర్ఘకాలిక విచారణ వలన నిందితులు సులువుగా తప్పించుకుంటున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలుసైతం ఉపన్యాసాలు ఇవ్వడంతప్ప బాధితులకు ఎలాంటిన్యాయం చేయడంలేదు. నిందితులకు తక్షణం ఉరిశిక్ష లాంటి కఠిన శిక్షలు విధిస్తేనే ఇలాంటి దారుణాలు తగ్గుముఖం పడతాయి. శిక్షలు లేని చట్టాలు ఎన్ని ఉన్నా ప్రయోజనం ఉండదు.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతుపక్షపాతి ప్రభుత్వం అంటే ఇదేనా?

**వ్యవసాయంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయడంలో కూడా వ్యవసాయ అధికారులు కీలకపాత్ర పోషిస్తారు. రైతుబంధు ద్వారా కొంత పెట్టుబడి సహాయం అందుతున్నప్పటికీ సరైన మద్దతు ధర లభించకపోవడం, ఆధునిక వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ తయారు చేయకపోవడం, వ్యవసాయరంగంలో సాంకేతిక తను జోడించడంలో విఫలమవడం, నియంత్రిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో పూర్తిగా వెనుకంజవేయడం, బ్యాంకుల్లో ఉన్న రుణాలు చెల్లించకపోవడం, లాభదాయకమైన ధరలను రైతులకు అందీయడంలో విజయం సాధించలేకపోయారు. రైతు వేసిన ప్రతి పంటకు ఇన్సూరెన్స్ అవకాశం ఉన్నట్లయితే నష్టభారాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుంది.**

చిట్టెడి కృష్ణారెడ్డి

ఆకలి తీర్చే అన్నదాతకు ఆకాశం కేసి చూడడం ఆగలేదు, పండించిన పంటలకు సరైన గిట్టుబాటు రావడం లేదు. పంటల భూములు సారం ఎంతుంది? ఏ పంట వేస్తే దిగుబడి వస్తుంది అని సూచనలు ఇచ్చే అధికార యంత్రాంగం అందుబాటులో లేకపోయింది. విత్తనాల ధరలు ఆకాశాన్ని అంటిపాయే. పంటలకు పట్టిన తెగుళ్ళ, చీడపురుగు నివారణకు ఏ క్రిమిసంహారక మందులు వాడితే తగ్గిపోతాయో సూచనలు చేసే వ్యవసాయ నిపుణులు గ్రామగ్రామాన అందుబాటులో లేకపాయే. పండిన పంటలకు సరైన మార్కెటింగ్ వ్యవస్థ అందుబాటులోకి తీసుకురాలేదు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో ఆన్‌లైన్‌లో పండిన పంటలను అమ్మడానికి వ్యవసాయ హబ్బులు రాలేదు. అమ్మకానికి పంటల మార్పిడి ద్వారా వచ్చే ప్రయోజనాలను విడమర్చి చెప్పే వ్యవసాయ అధికారం అందుబాటులో లేకపాయే. పెట్టుబడి సాయం కోసం ఎదురుచూసుడు తప్పులేదు. పెట్టుబడి కోసం రైతు భరోసా ఇచ్చినా అది సరిపోక ప్రైవేట్ వ్యక్తులపై ఆధారపడవలసిన అవసరం భారీగా పెరిగింది. ప్రతి సంవత్సరం బ్యాంకుల్లో తక్కువ వడ్డీ రేటుకు అప్పుతెచ్చుకొని, పంట పండిన వెంటనే ఆ రుణాన్ని తీర్చి మిగిలిన ఆ చిన్న ఆదాయంతో ఎంతో సంబరపడే రైతుకు, అప్పుల కుప్ప నిండుగా ఎప్పుడూ ఉండేటట్టు ప్రభుత్వమే చేసింది. రుణమాఫీల పేరుతో ఆశ కల్పించి, అవి సకాలంలో మాఫీ చేయకపోవడంతో తీసుకున్న అప్పులు కొండంతైపోయాయి. చక్రవడ్డీ, బారువడ్డీలు కలిపి రైతులకు ఆర్థిక భారం తడిసి మోపడయింది. రైతులను రుణ ఎగవేతదారులుగా ప్రభుత్వం చేసింది. రైతుబంధు బ్యాంకులకు బాకీలను తీర్చే బంధువైపోయింది. బ్యాంకులు రుణాలకు సంబంధించిన అకౌంట్‌లో ఏ ఇతర మార్గాల ద్వారా అకౌంట్‌లో డబ్బులు జమ అయినప్పుడు, వడ్డీ కింద వాటిని తీసుకోవడం జరుగుతుంది. దానితో రైతులు బ్యాంకింగ్ సదుపాయానికి మరింత దూరంగా వెళ్తున్నారు. ఈ పరిస్థితి కూడా రైతులను మరింత సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తుంది. సాగునీటి ప్రాజెక్టు పుణ్యమో లేక క్రమం తప్పకుండా వచ్చిన రుతువులతో సమృద్ధిగా వర్షాలు పడడంతోనో, సాగు విస్తీర్ణం పెరిగి ఉత్పత్తి పెరిగినా, ఉత్పత్తి పెరిగిన స్థాయిలో రైతుల ఆదాయాలు పెరగకపాయే. సమస్యలు తీరకపాయే. మరి రైతు రాజ్యం ఎలా అవుతుంది. రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్లో అమ్మినప్పుడు నేరుగా డబ్బులు వారి బ్యాంకు ఖాతాలో వేస్తున్నారు. కానీ పంట అమ్మిన తర్వాత దాదాపుగా నెల నుంచి రెండు నెలలు సమయం తీసుకోవడంతో రైతులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాబట్టి పంట అమ్మిన ఒకటి, రెండు రోజుల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేసినట్లయితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. రైతులు పండిన ధాన్యాన్ని తూకం వేసే సమయంలో ఆ ధాన్యంలో తేమ ఉంది అని లేదా తాలు ఎక్కువగా ఉందని అనే నెపంతో రెండు నుంచి మూడు కేజీలు తరుగు కింద తీసివేస్తున్నారు. అంతేకాకుండా ఖాళీబస్తా బరువు పేరుతో మరొక కేజీని తీసి వేస్తున్నారు. ప్రభుత్వ నిర్వహణలో జరుగుతున్న మార్కెట్లను సైతం ఇలాంటివి యథేచ్ఛగా జరగడంతో సరైన మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతుకు ఈ తరుగు పేరుతో నిరంతరం దోపిడీ జరుగుతూనే ఉంది. చాలా మార్కెట్లో తూకం కొలతల్లో కూడా హెచ్చుతగ్గుల వల్ల రైతులు నష్టపోతున్నారు. గంటెడు భూమి కూడా సాగు చేయని భూస్వా



ములకి రైతుబంధు నిర్విఘ్నంగా ఇస్తున్న ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించేందుకు ఎటువంటి ప్రయత్నం చేయడంలేదు. రాష్ట్రంలో ఎక్కువ శాతం భూములు కౌలు రైతుల చేతనే సాగు చేయబడుతున్నాయనేది అందరికి తెలిసిన అంశమే. కానీ కౌలు రైతుల సమస్యలను పరిష్కారంకోసం ఒక ఉన్నతస్థాయి నిపుణుల కమిటీ వేసి, వారిని గుర్తించే విధివిధానాలు రూపొందించి, కౌలు రైతులకు ఆర్థిక సాయం చేయవలసిన అవసరంఉంది. భూస్వాములకు భూయాజమాన్య హక్కులపై ఎటువంటి ఇబ్బంది ఉండదనేభరోసా కల్పించిన రోజు కౌలు వీలునామాలు భూస్వాములు, కౌలురైతుల మధ్య స్వచ్ఛందంగా జరగడానికి అవకాశం ఉంటుంది. రాష్ట్రంలోని రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు, ఎరువుల పంపిణీ ప్రభుత్వం చేస్తుందని ప్రకటించినప్పటికీ, ఆ హామీ నేటికీ కార్యాచరణ దాల్చలేదు. ఆ దిశగా ఎటువంటి ప్రయత్నం సాగడం లేదు. నేడు నాణ్యమైన విత్తనాల పేరుతో రైతులు అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఒకప్పుడు వారు పండించిన పంటల్లోనే మేలు రకమైన గింజలను విత్తనాలుగా వాడేటటువంటి పరిస్థితి ఉండేది. తద్వారా విత్తనాలకు అయ్యే ఖర్చు వారి మొత్తం ఉత్పత్తి వ్యయం లేకుండా ఉండేది. గొర్రెలు, మేకలు, పశుపోషణను లాభదాయకంగా చేయడానికి అవసరమైన ప్రోత్సాహకాలను ఇచ్చినట్లయితే మాంసం, పాల ఉత్పత్తులకు ఎటువంటి డోకా ఉండదు. దానితోపాటు వీటి ద్వారా సహజమైన ఎరువుల లభ్యం అవుతాయి కాబట్టి నేల సారవంతమైనదిగా ఉండటానికి అవకాశం ఉంటుంది. కావున ఇటువంటి అంశాలపైన అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సిన అవసరం ఉంది. తద్వారా పంట ఖర్చు తగ్గి, దిగుబడి పెరగడంతోపాటు ఆదాయం పెరుగుతుంది. గత కొన్ని దశాబ్దాలుగా భారీ సాంకేతిక అభివృద్ధి, అవకాశాలు ప్రజల జీవితాలను మార్చేశాయి. అయితే ఈ అవకాశాలు వ్యవసాయరంగానికి గణనీయమైన ప్రయోజనం చేకూర్చలేదు. ప్రధానంగా వ్యవసాయంలో ఉత్పత్తి కేంద్రీకృత కార్యక్రమాల కోసం ఏర్పాటు చేయబడ్డాయి. ఉత్పత్తి- కేంద్రీకృత మౌలిక సదుపాయాల నుండి మార్కెట్ కేంద్రీకృత మౌలికసదుపాయాలకు మారడం, చిన్న,సన్నకారు రైతులకు మార్కెట్ యాక్సెస్ కల్పించడం అవసరం. ఇది సరైన సమయంలో సరైన మార్పు, రైతులు దీనికోసం ఎదురు చూస్తున్నారు. నేల ఆమ్లత్వం, పోషకస్థాయి, చారిత్రక దిగుబడి, ఒక క్షేత్రంలోని వాతావరణ వైవిధ్యాలను మెరుగ్గా విశ్లేషించడానికి కొత్త సాంకేతికతలను ఉపయోగిస్తున్నారు. అలాగే రైతులు వేసిన పంటలు అనివార్య కారణాల వల్ల నష్టపోయినట్లయితే వారికి పంట బీమా సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లయితే రైతులు ఇబ్బందుల నుంచి బయటపడవచ్చు. కేంద్ర ప్రభుత్వంప్రవేశపెట్టిన ఫసల్‌బీమా యోజనా లాంటి కార్యక్రమాన్ని అన్నిరాష్ట్రాలు కూడా తీసుకురావాల్సిన అవసరం ఉంది. వర్షాలపై ఆధారపడి ఎక్కువగా పంటలు వేసే తెలంగాణ ప్రాంతంలో పంటబీమా రైతుకు ఆర్థికంగా వెన్నుదన్నుగా ఉంటుంది. రైతుల అందరి పంట బీమాలను రాష్ట్రప్రభుత్వం చెల్లించి, పంట బీమాపై పూర్తిస్థాయి అవగాహనను ప్రతి రైతుకు వచ్చే విధంగా వివిధ కార్యక్రమాలు చేయాలి. వ్యవసాయంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయడంలో కూడా వ్యవసాయ అధికారులు కీలకపాత్ర పోషిస్తారు. రైతుబంధు ద్వారా కొంత పెట్టుబడి సహాయం అందుతున్నప్పటికీ సరైన మద్దతు ధర లభించకపోవడం, ఆధునిక వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ తయారు చేయకపోవడం, వ్యవసాయరంగంలో సాంకేతికతను జోడించడంలో విఫలమవడం, నియంత్రిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో పూర్తిగా వెనుకంజవేయడం, బ్యాంకుల్లో ఉన్న రుణాలు చెల్లించకపోవడం, లాభదాయకమైన ధరలను రైతులకు అందీయడంలో విజయం సాధించలేకపోయారు. రైతు వేసిన ప్రతి పంటకు ఇన్సూరెన్స్ అవకాశం ఉన్నట్లయితే నష్టభారాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుంది. ●

# దేశ ఆర్థిక పరిపుష్టికి మధ్యతరగతి బాసట!

బి. మధుపాళీ

భారతావనికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తికానున్న తరుణాన దేశ జనాభాలో 2047 నాటికి మధ్య తరగతి వర్గాల జనాభా 102 కోట్లకు చేరుతుందని, నాటి దేశ జనాభా 166 కోట్లలో 61శాతం మిడిల్ క్లాస్ వర్గాలు ఉంటారని 'పీపుల్స్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ క్లాస్ (ప్రైస్)' అనే సంస్థ విడుదల చేసిన 'ది రైజ్ ఆఫ్ ఇండియాస్ మిడిల్ క్లాస్' అనబడే నివేదిక స్పష్టం చేస్తున్నది. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతావని ఆర్థిక వ్యవస్థ సన్మార్గంలో రూపాంతరం చెందుతున్నదని, 2047 వరకు సాలీనా సగటున 6-7 శాతం అభివృద్ధి రేటు నమోదు అవుతుందని వివరించారు. ప్రైస్ సంస్థ 2014, 2016, 2021లో నిర్వహించిన సర్వేలో రెండు లక్షల కుటుంబాల వివరాలను పరిగణనలోకి తీసుకొని శాస్త్రీయ అధ్యయనం చేశారు. సాలీనా ఐదునుంచి 30లక్షల ఆదాయం నమోదు చేసిన కుటుంబాలను మధ్యతరగతి (మిడిల్ క్లాస్)గా వర్గీకరించారు. మధ్యతరగతిలో 5-15 లక్షల వార్షిక ఆదాయ కుటుంబాలను 'సీకర్స్'గా, 15-30 లక్షల ఆదాయ కుటుంబాలను 'స్ట్రైవర్స్'గా విభజించారు. ధనవంతుల్లో 30-50 లక్షల వార్షిక కుటుంబ ఆదాయం పొందే వర్గాన్ని 'నియర్ రిచ్' అని 1-2 కోట్ల ఆదా యం పొందే కుటుంబాలను 'షీర్ రిచ్' అని, 2 కోట్లకుపైగా ఆదాయం పొందుతున్న కుటుంబాలను 'సూపర్‌రిచ్' అంటూ వర్గీకరించారు. అత్యల్ప ఆదాయం పొందుతున్నవర్గాల్లో సాలీనా 1.25 లక్షల కన్న తక్కువ ఆదాయ కుటుంబాలను 'డెస్టి ట్యూట్స్' గా 1.25-5 లక్షల వార్షిక ఆదాయం కలిగిన కుటుంబాలను 'ఆస్పైరర్స్'గా విభజించారు. దేశ ఆర్థిక రాజకీయ సంస్కరణలు ఫలిస్తే 2047 నాటికి అల్పాదాయ డెస్టిట్యూట్స్, ఆస్పైరర్స్ వర్గాల కుటుంబాలు గణనీయంగా తగ్గుతూ మధ్య తరగతి /సంపన్న కుటుంబాలు పెరుగుతాయని విశ్లేషించారు. 2047 నాటికి భారత కుటుంబ సగటు వార్షిక ఆదాయం 20 లక్షల వరకు చేరవచ్చనే శుభవార్తను వెల్లడించింది. 2016-21 మధ్యకాలంలో సంపన్నుల అభివృద్ధి రేటు 10 శాతం, మధ్య తరగతి వృద్ధిరేటు 4-7.5శాతం, పేదల్లో అభివృద్ధి రేటు 0.6 శాతం ఉంటుందని తేల్చింది. దేశవ్యాప్తంగా ఆర్థిక అసమానతలు క్రమంగా పెరగడం తప్పదని గ్రామీణ కుటుంబాలు ఉన్నత ఆదాయ వర్గాలకు చేరడం, పేదలు మధ్య తరగతి వర్గంలోకి, మధ్య తరగతి వర్గాలు ధనవంతుల వర్గంలోకి మారుతారని వివరించింది. 2016-21 మధ్యకాలంలో పట్టణాల్లో పేద కుటుంబాలు 7.6 శాతం పెరగనున్నట్లు అంచనా వేసింది. సంపన్న వర్గాలు పట్టణాల్లో, పేదలు గ్రామీణ భారతంలో విస్తరించారని తెలుస్తున్నది. ధనవంతుల కుటుంబాల్లో డిగ్రీ పొందిన యువత, నిరుపేదల్లో నిరక్షరాస్యులు అధికంగా ఉన్నారని నివేదిక స్పష్టం చేస్తున్నది. పేదల్లో 15శాతం పూర్తి నిరక్ష రాస్యులు, 37శాతం మంది ప్రాథమిక పాఠశాల విద్య పొందిన బడుగులు ఉన్నట్లు తెలుస్తున్నది. విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆదాయం కూడా పెరుగుతున్నట్లు అధ్యయనం స్పష్టం చేసింది. ప్రైవేట్ ఉద్యోగాలు,స్వయం ఉపాధి పొందుతున్నవారిలో మధ్య తరగతి, సంపన్నవర్గాల యువత, అధికంగా ఉన్నట్లు విదితం అవుతున్నది. 2021లో పేదలు యేడాదికి సగటున 82,300 రూపాయలు ఖర్చు చేస్తున్నారని, సంపన్నుల 25రెట్లు అధికంగా రూ. 20.47 లక్షల వరకు వెచ్చిస్తున్నారని తెలుస్తున్నది. పేద వర్గాలు తమ ఆదాయంలో 67 శాతం కనీస అవసరాలకు, ముఖ్యంగా ఆహార పదార్థాల కొనుగోలుకు, మధ్యతరగతి వర్గాలు 51 శాతం, సంపన్నులు 44 శాతం ఖర్చు చేస్తున్నారని తెలిపింది. సంపన్నుల అధికంగా విలాసవంతమైన జీవన విధానాలకు (విహార యాత్రలు, ఆధునిక ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, ఉన్నత విద్య లాంటి) తమ ఆదాయంలో 50 శాతం ఖర్చు చేస్తున్నారని అర్థం అవుతున్నది. దేశంలో మధ్యతరగతి వర్గాల ద్వారా ఆదాయం, వ్యయం, పొదుపు లాంటివి అధికంగా జరుగుతూ దేశ ఆర్థిక గమనానికి దోహదపడుతున్నట్లు వివరించారు. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల కుటుంబాలకు విద్యుత్ అందుబాటు క్రమంగా పెరుగుతున్నదని, సురక్షిత తాగునీటి లభ్యతలో మధ్యతరగతి/ సంపన్నులకు మాత్రమే లభిస్తున్నదని, పేదలు వెనుకబడి ఉన్నారని తెలుస్తున్నది. 2021లో 30 శాతంపేద కుటుంబాలకు కుళాయి నీరు లభ్యం అవుతున్నదని, 50 శాతం కుటుంబాలు టాయిలెట్స్‌కు నల్లా నీటి సౌకర్యానికి దూరంగా ఉన్నాయని తేల్చింది. డిజిటల్ అనుసంధానంలో అసమానతలు గణనీయంగా తగ్గుతున్నాయని, 85 శాతం పేదలకు సెల్‌ఫోన్ సౌకర్యం అందుతున్నట్లు, 39 శాతం పేదలు ఇంటర్నెట్ కూడా వినియోగిస్తున్నారని, 90 శాతానికిపైగా పేద కుటుంబాలు సీలింగ్ ఫ్యాన్లను వాడుతున్నారని తెలుస్తున్నది. ●

# హద్దుల్లేని హామీలతో ఖజానాపై పెనుభారం

ఎం. ముకేశ్ వీరంటి

రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిధుల కొరత ఏర్పడినట్లు కనిపిస్తుంది. ఒకపక్క పాత పథకాలకు నిధులు లేమి, మరోపక్క కొత్త పథకాలకి నిధుల కూర్పు ఉద్యోగులకు జీతాలు, కొత్త ఉద్యోగులకు వేతనాల సర్దుబాటు, పెన్షనర్లకు పెన్షన్లు వెరసి ఒకేసారి ఖజానాపై భారం పడటంతో ప్రభుత్వ ఖజానా ఖాళీగా కనిపిస్తుండడంతో ప్రభుత్వపెద్దలకు మింగుడుపడటం లేదు. మొన్నటివరకు వర్షాలు లేక ఇబ్బందులను ఎదుర్కొన్న రైతులు పుష్కలంగా పడిన వర్షాలకు ఏరువాక సిద్ధం చేసుకుంటున్నారు. ముందస్తుగానే రైతుబంధు అందించినా గత సంవత్సరం నుంచి రైతులకు మాదిరిగా ఈయేడాది రైతుబంధు ఇవ్వలేదని రైతులు వాపోతున్నారు. సన్న, చిన్నకారు రైతులకు ఉపయోగపడేలా ఐదు ఎకరాల వరకుసాగుకు సహాయం చేస్తే బాగుండేది కానీ పథకం ప్రారంభంలో 50 ఎకరాల వరకు ఉన్న ఏమి పర్వాలేదని ధరణిలో భూస్వాములకు వ్యవసాయం చేయని వారికీ అధిక భూమిని కౌలుకు ఇచ్చిన వారికి అధికార పార్టీ నాయకులకు ఈ పథకం లబ్ధి చూకూరడంతో అసలు రైతులు సంధికాలంలో సందిగ్ధంలో పడ్డారు. ఇప్పటి వరకు కౌలు రైతులకు అందించలేదు. పోడు రైతులకు రైతుబంధు ఇస్తామన్న హామీ నేటికీ కొన్ని జిల్లాల్లో అమలు కాలేదు. ఈ పథకం కింద 2023 జూన్ 26న పదకొండో విడత రైతుబంధు పెట్టుబడిసాయం రైతుల ఖాతాల్లోకి పంపిణీ ప్రారంభమయింది. రైతులు, భూ విస్తీర్ణం పెరగడంతో ఈ సీజన్‌లో రైతుబంధు కోసం రూ. 7,720.90 కోట్లు ఖర్చు చేసి 1.54 కోట్ల ఎకరాలకు గానూ 70 లక్షల మంది రైతులకు రైతుబంధు అందించింది. అలాగే 1.5 లక్షల మంది పోడురైతులకు చెందిన నాలుగు లక్షల ఎకరాలకు కూడా రైతుబంధు సాయం అందించామని లెక్కలు చెపుతున్నా ఇంకా బ్యాంక్‌లో జమ కానీ రైతులు చాలా మందే కనిపిస్తున్నారు. అదే విధంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు కేవలం ఐదు ఎకరాల లోపల ఉన్నవారికి జమ అయ్యాయని మిగిలిన వారికి జమ కాలేదని ఇదేనిర్ణయం మొదలు తీసుకుంటే ఖజానాకు కొంచెం వెసులుబాటు దొరికేది. దీనితో ఈ పథకాన్ని వచ్చే యేడాది నుంచి కొంచెం కఠినతరం చేస్తారా అనే అనుమానాలు రాకమానడం లేదు. ఎన్నికలకోసమే ప్రారంభమైన ఈ పథకం నిజంగా దళిత సంక్షేమానికి పనికి వస్తుందనుకుంటే నిజం పొరపాటే. ఈ పథకం హుజురాబాద్ ఎన్నికలవేళ ప్రారంభించి ప్రభుత్వం ప్రెస్టేజ్‌గా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి పదిలక్షల ఆర్థిక సహాయం అందిస్తూ వారి ఆర్థిక సాధికారతకు పరిపుష్టికి దోహదపడుతున్నమని చెప్పుకుంటున్న ఈ పథకంలో లోపభూయిష్టత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. నిజంగా ఈపథకం దళిత ఉన్నతికిఇస్తే దళితబంధు కంటే ముందు దళితులకుమూడు ఎకరాల భూమి ఇవ్వాలి. దీనివల్ల దళిత కుటుంబాలకు శాశ్వత



స్థిర ఆస్తి కలిపించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. అవేవీ పట్టించుకోని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించి ఇప్పుడు ఉన్న పళంగా ఖజానాపై ఈ పథకంలో భారం మోపాయి. రాష్ట్రంలో 2023 మార్చి 9 ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగినతెలంగాణ మంత్రివర్గం సమావేశంతో రెండవ విడత కింద 1,30,000 కుటుంబాలకు దళితబంధు పంపిణీకార్యక్రమాన్ని ప్రారంభించాలని, ప్రతి సంవత్సరం ఆగస్టు మాసంలో దళితబంధు వేడుకలను ఘనంగా జరపాలని నిర్ణయం జరిగింది. 1,30,000 వేల కుటుంబాలకు 10 లక్షల చొప్పున 13వేల కోట్లుఉన్న పళంగా కావాలి. దీనితో ఎన్నికల వేళ ఈ పథకానికి ప్రభుత్వం నిధులు కొరత కనిపిస్తుంది. సమాజంలో ఓట్ల శాతంలో అధిక మొత్తంలో ఉన్నా బిసిలలలో ఇతర కులవృత్తుల వారి ఓట్లను ఆకర్షించడానికి ముఖ్యమంత్రి బిసి బంధు ప్రవేశపెట్టారు. ప్రతి బిసి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించగానే జూన్ 20వ తేదీ కటాఫ్ డేట్ నిర్ణయించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షలపై చిలుకు అప్లికేషన్లు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్నారు. కానీ ఒక బిసి మంత్రి గంగుల కమలాకర్ నియోజకవర్గం అయిన కరీంనగర్‌లో మాత్రమే ఈపథకం కేవలం ఒక 15మందికి ఇచ్చి మిగిలిన వారికీ నిధుల లేమి కొరతను చూపిస్తున్నారు. ఎన్నికలవేళ వరకు ఎలాగైనా పూర్తిస్థాయిలో అందరికి ఇవ్వాలని ప్రభుత్వం ఇతర మార్గాలు అన్వేషిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నా గొల్ల కుర్మలను ఆదుకోవడం లక్ష్యంగా ఏర్పడిన రెండవ విడత గొర్రెల పంపిణీలో కేంద్ర రంగ సంస్థ ఎన్ జాతీయ సహకార సంస్థ రుణసహాయం నిలిపివేయడంతో గొర్రెల పంపిణీ ఆగిపోయింది. రెండో విడతలో రూ.6085 కోట్లతో లబ్ధిదారులకు 75 లక్షల గొర్రెల యూనిట్లను పంపిణీ చేయాలనేది లక్ష్యం కానీ ఎన్సీడీసీ నుంచి 4,500 కోట్ల రుణం కోరింది. మిగిలిన రూపాయలు 1585 కోట్లకు లబ్ధిదారులకు జమచేస్తూ కొనుగోలుకు వెచ్చించాలని ప్రణాళిక. కానీ ఎన్సీడీసీ మొదట్లో హామీఇచ్చి ప్రస్తుతం చేతులు ఎత్తివేయడంతో గొర్రెల పంపిణీలో జాప్యం జరుగుతుంది. సెప్టెంబర్ నెలాఖరులోగా ఏదోవిధంగా పంపిణీచేసి ఎన్నికలకు వెళ్లాలని అనుకుంటున్నారు. ఇవేకాకుండా నెలవారీగా ఇవ్వాల్సిన నిధులు కార్యాలయాల భత్యాలు రెండు పడకగదులు ఇండ్ల నిర్మాణం, ఆసరా పెన్షన్లు ఉపకారవేతనాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, పల్లె ప్రగతి, పంచాయతీ, ఉద్యోగుల సమ్మె, నివారణ రానున్న ఎన్నికల్లో రైతులు ఎదురు చూసే రుణమాఫీ లాంటి పథకాలకు నిధులు సేకరించడం ప్రభుత్వం వద్ద ఉన్నా ప్రధాన కర్తవ్యం. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం అసలే లోటు బడ్జెట్లో ఉండి ఎన్నికల సమీపిస్తున్న కొలది ప్రతిపక్ష పార్టీలు ఇస్తున్న హామీలకు దీటుగా మరిన్ని హామీలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో మిగులు బడ్జెట్‌గా ఉన్న ఖజానా నేడు మూడు లక్షల కోట్ల అప్పుగా ఉందని దేశ ఆర్థిక విత్తమంత్రి సెలవిచ్చారు. ముందు ముందు ఈ అప్పు మరింత పెరిగి ప్రజలు రుణగ్రస్తులుగా మారడంతోపాటు ఖజానా లోటును పూడ్చడం దుస్సాహసంగా మారనుంది. రాష్ట్ర ప్రభుత్వం ముందు గా ఆలోచించకుండా అలవికాని హామీలను ఇచ్చి నేడు ఖజానాపై పెనుభారం మోపుతోంది. దీనితో ప్రజలకు అటు ప్రభుత్వానికి అప్పుల కుప్పగా మారుతుంది. ●

# గుంటూరు వార్త

# నాణ్యతా ప్రమాణాలతో అర్జీలను పరిష్కరిస్తే ప్రజలకు మేలు జరుగుతుంది

-జగనన్నకు చెబుదాంలో నమోదైన అర్జీలు పునరావృతం అయితే ఉపేక్షించేదిలేదు

బాపట్ల, జూలై24,ప్రభాతవార్త : స్పందనలో,జగనన్నకు చెబుదాంలో నమోదైన అర్జీలు పునరావృతమైతే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు.స్థానిక జిల్లాకలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నలుమూలలనుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విన్నవించుకున్నారన్నారు. స్పందనలో వచ్చిన 81అర్జీలను కలెక్టర్‌పరిశీలించి



తక్షణమే పరిష్కార మార్గం చూపాలనిఅ ధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో పంచాయితీశాఖకు సంబంధించిన 95 అర్జీలు గ్రామీణ ప్రాంతాల నుంచిపునరావృతం అయ్యాయన్నారు. విద్యుత్‌శాఖలో మరో 30 నమోదు కావడాన్ని ఆరా తీసారు. అదే విధంగా స్పందనలోవచ్చిన అర్జీలు పునరావృతం కావడాన్ని అధికారులను ప్రశ్నించారు.గ్రీన్ బాపట్ల పేరుతో ఈ నెల 28వ తేదినజిల్లా వ్యాప్తంగా 2లక్షల మొక్కలు నాటాలన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మండల పరిధిలోని వెదుళ్లపల్లిలో నిర్వహిస్తామన్నారు. గర్భిణీలకుపోషక విలువలు అధికంగా ఉండే 10 రకాల సరుకులను ఆగస్టు 1వ తేది నుంచి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు.జగనన్న పాల వెల్లువ కార్యక్రమాన్నిసమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. కోస్టల్ మేనేజ్‌మెంట్ కింద బాపట్లలోని 33 బీచ్‌ల వివరాలను ప్రభుత్వానికి నివేదించామన్నారు.పర్యాటకరంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం సూచించిన మేరకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు శరవేగంగా నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న భవన నిర్మాణాలకు నిధుల కొరత లేదని ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా వాటినిపూర్తి చేయాలన్నారు. అదుదాం ఆంధ్ర కార్యక్రమాలు ఆగస్టు ,సెప్టెంబర్ ,అక్టోబర్ నెలలలో చేపట్టెందుకు అధికారులు సంసిద్ధం కావాలన్నారు. సీఫుడ్ ఫెస్టివల్ ఈ నెల 28,29,30 తేదిలలో విజయవాడలో జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రులను ఆయన విడుల చేశారు. జిల్లాలో కూడ సీఫుడ్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంయుక్తకలెక్టర్ సిహెచ్ శ్రీధర్,,డిఆర్‌ఓ కె.లక్ష్మిశివజ్యోతి,అన్నిశాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# 25న రాఘవ పాండవీయం గ్రంథావిష్కరణ సభ

గుంటూరు కల్చరల్, జూలై 24, ప్రభాతవార్త :స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలోని అన్నమయ్య కళావేదికపై మహాకవి పింగళి సూరన్న విరచిత "రాఘవ పాండవీయం"ద్వర్ధికావ్యము,కవిభావ ప్రకాశికా వ్యాఖ్య సహితము గ్రంథరాజం ఆవిష్కరణ సభ 25వ తేది సాయంత్రం జరుగుతుందని నిర్వాహకులు డాక్టర్ మోదుగుల సుబ్బారావు ఎన్ శ్రీనివాసరావులు పేర్కొన్నారు.బ్రహ్మశ్రీ డాక్టర్ ముళ్ళపూడి సత్యనారాయణ శాస్త్రి సభ అధ్యక్షతగా గ్రంధావిష్కరణ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డియ్ దుర్గా ప్రసాద్ చేస్తారని,ముఖ్యఅతిథిగా డాక్టర్ నిష్ఠల సుబ్రహ్మణ్యశాస్త్రి,గ్రంథ సమీక్ష డాక్టర్ అన్నదానం వెంకట సుబ్రహ్మణ్యం,కార్యక్రమ నిర్వహణ భాషా ప్రవీణ చిలుమూరు రామలింగేశ్వరరావు అభినందనలు డాక్టర్ వుయ్యూరు లక్ష్మీనరసింహారావు తెలియజేస్తారని చెప్పారు.నగరంలోని కవులు,సాహితీవేత్తలు,సాహిత్యాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు డాక్టర్ సుబ్బారావు,ఎన్ శ్రీనివాసరావు లు తెలియజేశారు.

# లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు పంపిణీ

మంగళగిరి, జూలై 24, ప్రభాతవార్త : అమరావతిలో నిరుపేద అక్కాచెల్లెమ్మల సొంతింటి కల సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తుంది.ఇందులో భాగంగా నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు పథకం కింద సీఆర్‌డీఏలో 50వేలకు పైగా ఇళ్ళ నిర్మాణానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.భాగంగా సీఎం జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ గూడు లేని పేద అక్కచెల్లెమ్మలకు స్థిరనివాసం సమకూర్చి,వారి భవిష్యత్తుకు భరోసా కలి ్పంచాలన్న కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు.

--సీఆర్డీఏ పరిధిలో 1402.58ఎకరాలు,25లేఅవుట్‌లలో 50,793 మంది పేద అక్కాచెల్లెమ్మలకు ఈ ఏడాది మే 26న ఉచితంగా ఇళ్ళ పట్టాలు అందించిన విషయం తెలిసిందే.

--ఒక్కో ప్లాట్ రూ.5లక్షల నుంచి రూ.10లక్షల విలువ చేసే రూ.1,371.41కోట్ల ఖరీదైన భూమిని పేదలకు ఉచితంగా పంపిణీ చేయడమే కాక...ఆయా లేఅవుట్‌లలో రూ.384.42కోట్లతో మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించనుందని చెప్పారు.

--విద్య,ఆరోగ్య సేవలు అందించేందుకు రూ.73.74కోట్లతో 11అంగన్‌వాడీ కేంద్రాలు,11పాఠశాలలు,11డిజిటల్ లైబ్రరీలు,12ఆస్పత్రుల నిర్మాణం కూడా



చేపట్టనుందని తెలిపారు.

--లే అవుట్ల పరిధిలో పచ్చదనాన్ని పెంపొందించి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటుచేసేందుకు రెండు దశల్లో రూ.168లక్షలతో 28,000మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోనున్నారు.

--ఇలా ఇళ్ళ నిర్మాణం,మౌలిక సదుపాయాల ఏర్పాటుతో ఒక్కో పేద అక్కాచెల్లెమ్మల చేతుల్లో దాదాపు రూ.10లక్షల నుంచి రూ.15లక్షలకు పైగా విలువైన స్థిరాస్తిని పెట్టబోతోంది.

--ఈ లెక్కన ఏపీ గృహ నిర్మాణ సంస్థ ద్వారా సీఆర్‌డీఏలోని ఈడబ్ల్యూఎస్ లేఅవుట్లలో రూ.1,829.57కోట్ల వ్యయంతో పేదలకు పక్కా గృహాలను సమకూరుస్తుంది.కార్యక్రమంలో మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంకి బొకే అందించి స్వాగతం పలికిన మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట, జూలై24,ప్రభాతవార్త: గుంటూరు జిల్లా కృష్ణాయపాలెం లే అవుట్ వద్ద పేదలకు



నిర్మించనున్న ఇళ్లకు శంకుస్థాపనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని బొకే అందించి స్వాగతం పలికారు. అనంతరం సీఆర్డీఏ పరిధిలో రూ 1830 కోట్ల వ్యయంతో 50,793 పేద అక్క చెల్లెమ్మల ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిఎంని కలిసిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట, జూలై24,ప్రభాతవార్త: సిఆర్డిఏ పరిధిలో 50,793 పేదల ఇళ్ల నిర్మాణాలకు వెంకటాయపాలెం, కృష్ణాయపాలెం లే అవుట్‌లలలో భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని సోమవారం శాసనమండలి సభ్యులు, కృష్ణ,ఎన్‌టీఆర్,గుంటూరు జిల్లాల వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# పదోన్నతుల సైకిల్ సృష్టించడమే మా లక్ష్యం

-సోమరౌతు శ్రీనివాసరావు,అధ్యక్షులు,పిఆర్‌టిఎఫ్

గుంటూరు విద్య, జూలై 24, ప్రభాతవార్త : ప్రోగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్,తెనాలి పట్టణ శాఖ మున్సిపల్ ఉపాధ్యాయ సేవా కేంద్రం ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ మోస్ట్ మున్సిపల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెలగా శాంతకుమారి రిబ్బన్ కత్తిరించి,సేవా కేంద్రాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో సహోదరి జి.సంధ్యారాణి,పట్టణ అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు,కార్యదర్శి మండే శ్రీనివాస్,ఆర్థిక కార్యదర్శి ఎన్.మహేష్,కె.శ్రీనివాసరావు,టి.



భాస్కరరావు,బి.శ్రీనివాస్,పి.శ్రీనివాసరావు మరియు పిఎంటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సోమరౌతు శ్రీనివాసరావు,తురిమెళ్ల నిత్య నారాయణలు పాల్గొని విజయవంతం చేయడమైంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 39సంవత్సరాల సుదీర్ఘ సర్వీసు చేసిన ప్రధానోపాధ్యాయులు శాంతకుమారికి రాజ్యాంగం ప్రకారం మూడు భౌతిక పదోన్నతులు రావాల్సి ఉండగా,కాని 24సంవత్సరాలు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసి పదోన్నతి పొందారని,ఇంకా పై పదోన్నతులకు చాన్స్ లేకపోవడంతో 15సంవత్సరాలు ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఉన్నారని,ఇలాంటి వివక్ష మున్సిపల్ ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.అందుకే ప్రోగ్రెసివ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటు జరిగిందని చెప్పారు.జూనియర్ లెక్చరర్స్,ఎంఈఓ,డిప్యూటీఈఓ పోస్టులకు పదోన్నతులు రావాలంటే మున్సిపల్ ఎడ్యుకేషనల్ యూనిఫైడ్ సర్వీసు రూల్స్ విడుదల జరగాలన్నారు.అప్పుడు మాత్రమే మా మున్సిపల్ సెకండరీ గ్రేడ్ టీచర్లకు పది సంవత్సరాల్లోనే పదోన్నతులు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఇదే లక్ష్యంతో పిఎంటిఎఫ్ ఏర్పాటు జరిగిందని,అదే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు.తెనాలి పట్టణంలో మున్సిపల్ ఉపాధ్యాయుల కోసం ప్రతిరోజు సాయంత్రం 4గంటల నుంచి సేవా కేంద్రం అందుబాటులో ఉంటుందని పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తెలియజేశారు.సేవా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# అభ్యుదయ కవి ప్రజాకవి తెలుగు ప్రజలకవి గుర్రం జాషువా

గుంటూరు కల్చరల్, జూలై 24, ప్రభాతవార్త : పుట్టుకతో దళితుడై,కృషితో కవిశిఖరుడై,నవయుగ కవి చక్రవర్తి అయి తనకవితా యాత్ర విజయకేతనాన్ని తెలుగు సాహితీగగనంలో ఉవ్వెత్తున ఎగురవేసిన విశ్వమానవుడు గుర్రం జాషువా అని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.సంస్థ కార్యాలయంలో జరిగిన మహాకవి గుర్రం జాషువా వర్ధంతి కార్యక్రమం జరిగింది.అనంతరం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాసాధ,జిల్లా సాంస్కృతిక రంగ ప్రముఖుడు బి.వేదయ్య మాట్లాడుతూ జాషువా కవితాకంఠం విలక్షణమైనది ,యావన్మంది ప్రజల సుఖసంతోషాలకోసం,అవమానాల పాలు కాకూడదన్నలక్ష్యం కోసం జాషువా కవిత హృదయం ఆహరహం ఆక్రోశించిందన్నారు.కార్యక్రమంలో జాషువా పద్యాలను సాహితీవేత్త ముప్పాళ్ళ వి.ఎస్.ప్రసాదరావు,ఎవికే సుజాత,రంగారావు,సుబ్బారావు తదితరులు ఆలపించారు.

# 26న మాస్టర్ మైండ్స్ ఆధ్వర్యంలో జూనియర్ ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

గుంటూరు విద్య, జూలై 24, ప్రభాతవార్త : 2023 ఏప్రిల్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన జూనియర్ ఇంటర్ విద్యార్థులకు మాస్టర్ మైండ్స్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందించనున్నట్లు సంస్థ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు.ఈనెల 26వ తేది బుధవారం సాయంత్రం 5గంటలకు ధర్మవరం పట్టణ విద్యార్థులు,షిర్డి సాయిబాబా కళ్యాణ మండపం పుట్టపర్తి రోడ్డు,చిరునామాలో జరిగే ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.అదోని పట్టణ ప్రాంత విద్యార్థులు బుధవారం సాయంత్రం 5గంటలకు ద్వారకా కళ్యాణ మండపం ద్వారకా థియేటర్ పక్కన రైల్వేస్టేషన్ రోడ్డు చిరునామాలో జరిగే ప్రతిభా పురస్కారాలకు హాజరు కావాలన్నారు.ఎంపిసి విద్యార్థులు 430మార్కులకు పైగా బైపిసి విద్యార్థులు 400మార్కులకు పైగా ఎంఈసి విద్యార్థులు 470మార్కులకు పైగా సిఈసి విద్యార్థులు 450మార్కులకుపైగా సాధించిన విద్యార్థులు ఈ ప్రతిభా పురస్కారాలు పొందడానికి అర్హులని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులకు జ్ఞాపికతో పాటు నగదు పురస్కారం,ప్రశంసాపత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు.విద్యార్థులు కార్యక్రమానికి హాజరయ్యేటప్పుడు ఇంటర్ మార్కు మెమో ఇంటర్‌నెట్ నుంచి డౌన్‌లోడ్ చేసింది తీసుకురావాలన్నారు.అలాగే ఆధార్,కళాశాల ఐడి కార్డు కూడా వెంట తెచ్చుకోవాలని సూచించారు.అర్హులైన విద్యార్థులు 89784 80385, 85558 30687 మొబైల్ నంబర్లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని,అర్హులైన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మట్టుపల్లి మోహన్ కోరారు.

# నవయువ కవి చక్రవర్తి జాషువా

గుంటూరు కల్చరల్, జూలై 24, ప్రభాతవార్త : కవికోకిల గుర్రం జాషువా తన బాల్యం నుండే గ్రామ అసమానతలను సరిచూసి తన అక్షరం ద్వారా తెలుగుజాతిని నిదురలేపిన కవి కోకిల నవయుగ కవి గుర్రం జాషువా 52వ వర్ధంతి సందర్భంగా గుంటూరు నగరపాలెం లోని గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తున్న దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు ఈ కార్యక్రమానికి రిటైర్డు డిజిపి స్వాంప్ రిక్రూట్మెంట్ పాపెల బాలస్వామి మాట్లాడుతూ అసమానతల సమాజాన్ని తన రచనల ద్వారా తన జాతి అనుభవిస్తున్న బాధలను గబ్బిలం ద్వారా శివుడికి సందేశం పంపించినటువంటి మహాకవి గుర్రం జాషువా ఆయన సామాజిక విహాకాలను ప్రోత్సహించి తన ద్వారా అసమానతలను రూపుమాపాలని మహాత్మాజ్యోతిరావు ఫులే,అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్ళిందుకు నిరంతరం తన పాటల ద్వారా కొనియాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం,ప్రజా గాయకుడు పి.బి.రమణ,దళిత బహుజన పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పులగడ్డ శ్రీకాంత్,బహుజన చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు దొంతా సురేష్,భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు జల్లి మోహన్ ,దొడ్డ గంధ్రంధప్రసాద్,ఆర్‌పిఐ జిల్లా నాయకులు విప్పర్ల ముత్తయ్య,భీమ్ భారత్ ఎస్సి ,ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అంకం శ్యామ్,తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ మాట్లాడుతూ దళిత బహుజన ఉద్యమ పితామహుడు అంబేద్కర్ ఆలోచన అధ్యాయనకర్త కత్తిపద్మారావు 70వ జన్మదినాన్ని కల నిర్మూలనా దినోత్సవంగా జరుపుకుంటూ ఆడ బహిరంగ సభను ఈనెల 29న పొన్నూరు బుంబిని వనంలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

# ఘనంగా కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు

గుంటూరు, జూలై 24, ప్రభాతవార్త : భారత రాష్ట్ర సమితి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ ఐటీ శాఖమంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటిఆర్) జన్మదిన వేడుకలు తోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గుంటూరులోని భారాస ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి బిఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున హాజరై భారీ జన్మదిన కేకును కటింగ్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నేతలు టి.రామారావు,కొప్పరాజు మారుతీ కిషోర్,మెండెం కిరణ్‌కుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపే దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కేసిఆర్ కే దక్కుతుందన్నారు.తెలంగాణా రాష్ట్రాన్ని ఇన్నోవేషన్ టెక్నాలజీ రంగంలో దూసుకుపోవడానికి మంత్రి కేటీఆర్ చూపిస్తున్న చొరవ ప్రశంసనీయమని కొనియాడారు.బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తోట చంద్రశేఖర్ సారధ్యంలో పార్టీ బలమైన శక్తిగా ఆవిర్భవించనుందని ధీమా వ్యక్తంచేశారు.ఏపిలో ప్రత్యామ్నాయ రాజకీయశక్తిగా ఎదిగి రానున్న ఎన్నికల్లో కీలకపాత్ర పోషించనుందని స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతల రేజేటి రామకృష్ణ,షేక్ ఖాజావలి,మెండెమ్ కిరణ్‌కుమార్,ఏపి నాయుడు,సైదావలి,లాం ప్రకాష్,కె.భాస్కర్ ,కె.సురేష్,ఎన్.రమేష్,సిహెచ్ రత్నరాజు,నాగభూషణం,షేక్ ఇబ్రహీం బాషా,షేక్ షకీర్,షేక్ యాసిన్,షేక్ నాగూర్‌వలి,షేక్ సిరాజుద్దీన్,పి.రామకోటేశ్వరరావు,టి.బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బహుళ అంతస్తు నివాసదారుల సమస్యలు పరిష్కరించండి

గుంటూరు నగరపాలక సంస్థ, జూలై 24, ప్రభాతవార్త : విద్యానగర్ ఎక్స్‌టెన్షన్ సీతయ్యతోటలో ఉన్న ఒక బహుళ అంతస్తుల భవనానికి సంబంధించిన నివాసులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో,నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన స్పందనలో అధికారులకు వినతిపత్రం ద్వారా సమస్యలను విన్నవించుకున్నారు.బహుళ అంతస్తులకు సంబంధించిన బిల్డర్ ప్రభుత్వం నుండి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ తీసుకోలేదని,మున్సిపల్ కుళాయి కూడా ఏర్పాటు చేయలేదని,సెల్లార్ ఫైర్ డిపార్ట్‌మెంట్ నుండి అనుమతి ఎన్ఓసి లేదని,సోలార్ పవర్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయలేదని,వస్తు చెల్లింపు విషయంలో గుంటూరు నగరపాలక సంస్థను వక్కచారి పట్టించారంటూ ఆ వినతి పత్రంలో ఫిర్యాదు చేశారు.లిఫ్టుల విషయంలో కూడా అన్యాయం జరిగిందని,దారుణం ఏమిటంటే సెల్లార్‌లో అప్పుడే భీమాలనుండి రెగ్యులర్‌గా వాటర్ లీకేజ్ అవుతుందని చెప్పిన ఆగ్రిమెంట్‌కు విరుద్ధంగా భవన యాజమాన్యం అనేక అవకతవకలకు పాల్పడిందని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో రెంటాల కోటేశ్వరరావు,కావాని శంకరరావు,సుభాష్ చంద్రబోస్,జగన్మోహనరావు,కిరణ్‌కుమార్,జాన్‌డేనియల్,రవికుమార్, విజయభాస్కర్ పాల్గొన్నారు.

# మలద్వార సమస్యలపై అవగాహన

గుంటూరు కల్చరల్, జూలై 24, ప్రభాతవార్త : మనశ్శాంతి లేకుండా చేసే ఫైల్స్‌తదితర మలద్వార సమస్యల గురించి ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సిగ్గుపడి ఎవరికీ చెప్పకుండా డాక్టరును సంప్రదించకుండా ఉంటే జీవితం నరకప్రాయమవుతుందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్యసభలో ప్రముఖ మలద్వార వ్యాధి నిపుణులు డాక్టర్ గోపిచంద్ ట్రైబరెనని అన్నారు.తీవ్ర మానసిక వత్తిళ్ళు,మల విసర్జన జరిగక మలబద్ధకం ఏర్పడటం,ఎక్కువ సేపు కుర్చీలో కూర్చోవడం తక్కువ నీరు త్రాగడం,ఫాస్ట్‌ఫుడ్స్,వేపుళ్ళు అతిగా తినడం,మాంసాహారం తరచూ తినడం వల్ల ఫైల్స్,తదితర మలద్వార సమస్యలు ఎక్కువగా వస్తుంటాయన్నారు.మలద్వార సమస్యలను గుర్తించి తక్కువ నొప్పితో త్వరగా కోలుకొని సామాన్య స్థితికి రావడానికి వీలైన ఆధునిక విధానాలు అందుబాటులోనికి వచ్చాయని అయితే సిగ్గుపడకుండా వైద్యం పొందాలన్నారు.సభానంతరం డాక్టర్ గోపిచంద్‌ను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు చంద్రశేఖర్,సాయిరాం,అంజిరెడ్డి,గోష్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులపై దాడులను నిరసిస్తూ ర్యాలీ

గుంటూరు, జూలై 24, ప్రభాతవార్త : ఏపి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనోరంజని,ఏపి రాష్ట్ర పాస్టర్ల ఫెలోషిప్ జోన్ ప్రెసిడెంట్ రెవ.డాక్టర్ ఎం.ఎస్.విక్టర్‌పద్మస్ ఆధ్వర్యంలో జిల్లాలోని 32మండలాల పాస్టర్స్ ఫెలోషిప్‌ల సహకారంతో మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ,భారతీయుల సంఘీభావాన్ని తెలుపుతూ వందలాది మంది పాల్గొని ఆంధ్రక్రిస్టియన్ కళాశాల నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.క్రైస్తవుల హక్కులను కాపాడాలని,మంగళగిరిలో ఆపివేసిన బాప్టిస్టు ఘాట్ నిర్మాణం పూర్తిచేయాలని డాక్టర్ విక్టర్ పద్మస్ కోరారు.ఈ సందర్భంగా మనోరంజని మాట్లాడుతూ దేశంలో శాంతిని నెలకొల్పాలని,క్రైస్తవులపై దాడులు ఆపాలని,క్రైస్తవుల కొరకు కొత్తచట్టం తేవాలని ఆకాంక్షించారు.యుపిఎఫ్ ప్రెసిడెంట్ బాలశౌరి,జెపిఎస్ విల్సన్,జిఎమ్ రాజు,బిషప్ దేవదాస్,రాఫా అమ్మ,వందలాది మంది పాస్టర్లు పాల్గొని ప్రార్థనలు చేశారు.డాక్టర్ ఎ.ఆర్.స్టీవెన్‌సన్,డాక్టర్ జెకె వర్ధన్ పాటలు,సంగీతాన్ని అందించారు.

# ఆదమరిస్తే అపాయమే

తక్కువ ఎత్తులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

మాచర్ల, జూలై 24 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు ఎదురుగా రహదారిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అత్యంత ప్రమాదభరితంగా ఉంది. ఏమాత్రం ఆదమరిచినా ప్రాణాలు అపాయంలో పడినట్లే.



కేవలం అడుగు ఎత్తులోనే ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో అటుగా వెళ్లాలంటే పట్టణ ప్రజలు జంకుతున్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌కు కూతవేటు దూరంలోనే కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉంది. వందలాది స్కూల్ పిల్లలు ఈ మార్గం గుండానే స్కూల్‌కు చేరుకోవాల్సి ఉంది. ఏక్షణాన ఎటువంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అసలే మాలమలుపు కావడం, దీనికితోడు కొద్ది ఎత్తున మలుపుపై నుంచి వాహనాలు ఈ ప్రదేశంలో వెళ్లాల్సి ఉంది. రోడ్డుకు ఓ మూలన ఉండడం వంటి కారణాలతో అత్యంత ప్రమాదకరంగా మారింది. రాత్రి వేళయితే ఈ మార్గం గుండా కష్టతరంగా వెళ్లాల్సి ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖాధికారులు చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రమాదం జరిగినప్పుడు కాకుండా ముందుగానే స్పందించి చర్యలు తీసుకుంటే బాగుంటుందని పట్టణ వాసులు కోరుతున్నారు.

# ఎప్పటికి ఈ సచివాలయ ప్రారంభం.. జెడ్పీటీసీ ఇలాకాలోనే నాంచుడు ధోరణి

..రోజులు గడుస్తున్నా పట్టించుకోని వైనం..చాలీ చాలని గదులలో ఉద్యోగుల విధుల నిర్వహణ

యద్దనపూడి, జూలై 24, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఇప్పటి వరకు ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను తీసుకు వచ్చింది. ఈ సచివాలయాలలో దాదాపు 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 500వరకు సేవలు అందుబాటులో ఉండనున్నాయి. గ్రామ సచివాలయాల్లో అర్జీ పెట్టుకున్న 72గంటలలోనే సమస్యను పరిష్కారం అయ్యేవిధంగా రూపకల్పన చేశారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ తమకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందలేదని బాధపడే సమస్య రాకూడదన్నదే దీని ఉద్దేశం. అయితే గతంలో ఉన్న పంచాయితీలు వాటి చాలకుండటంతో ఈ సచివాలయాలకు నూతన భవనాలు రూపకల్పన చేసి వాటిని యుద్ధ ప్రాతిపదికన రూపొందించాలని నిర్ణయం తీసుకున్న తరువాత వెంటనే సంబంధిత పనుల నిర్వహణ బాధ్యతను పంచాయితీరాజ్, స్థానిక సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు అప్పగించింది. స్థానిక ఉత్సాహవంతులు నిర్మాణాలు చేపట్టితే వారికి నిర్మాణ బాధ్యతలను అప్పగించారు. అయితే మండల పరిధిలోని కొన్ని పంచాయితీలలో నూతన భవనాల నిర్మాణం అర్ధాంతరంగా నిల్చిపోయాయి. దీనికి ఎవరూ ఎటువంటి సమాధానాలు చెప్పటంలేదు. నూతన భవనాలు లేక ఇటు సిబ్బంది మరియు స్థానిక సమస్యలపై వచ్చే ప్రజలకు తీవ్రఅసౌకర్యం కలుగు తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని వసతివేసేవిధంగా చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావల్సిన ప్రజా ప్రతినిధులు, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తిన విధంగా ఉన్నారు. ఇందులో ప్రధానంగా మండల జిల్లా పరిషత్ సభ్యుడు తన సొంత గ్రామంలో నిర్మాణ పనులను తన భుజస్కందాలపై ఎత్తుకున్నారు. అంతవరకు భాగానే ఉందిగాని తదుపరి భవనం మూడు వంతులు పూర్తైఅయిన తదుపరి దాని పనులను నిలిపివేసారు. సొంత గ్రామంలోనే ప్రజా ప్రతినిధులుగా ఉన్నవారే నిర్మాణాలు పూర్తిచేయలేదు మిగిలిన వారు ఏవిధంగా పూర్తిచేస్తారు అన్న సందేహం ప్రజలలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. మండలం నుండి జిల్లా పరిషత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయనకు ఈ మధ్య ఎంతో ధోరణి అవలంభిస్తున్నారు. దీనికి స్థానిక మంత్రి అధికారులు ఎందుకు ఉపేక్షిస్తున్నారు...ఈయన లాగానే మిగిలిన గ్రామాలలో ఉన్న నిర్మాణాలు అలస్య మవుతున్నాయని అనే విషయాలపై పూర్తిస్థాయిలో సమీక్షనిర్వహించాలని మండల వాసులు కోరుతున్నారు. సొంత గ్రామంలోనే సచివాలయం, ఆర్‌బికె, ఆరోగ్య శాఖ భవనం వంటివి కట్టలేకపోవటం ఇక్కడ పనులు వదిలేసి నియోజక వర్గస్థాయిలో రహదారుల నిర్మాణాలు నిర్వహించడం వెనుక ఉన్న అర్థం పరమార్థం ఏమిటని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం చేయాలని అనేక కార్యక్రమాలను నిర్వహించుతుంటే వీరు మాత్రం ప్రజల సమస్యలపై దృష్టిసారించే పరిస్థితులలో ఉన్నారా లేదా అన్నదే ప్రధాన ప్రశ్నగా మిగిలిపోయింది. ఇక నైనా స్థానిక మంత్రి



వర్యులు వారు దృష్టి సారించి మండలంలో పనులు పూర్తిగాని సచివాలయాల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించి అందుకు సంబంధించిన వారిపై చర్యలు తీసుకొని పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తారని, స్థానికులు ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు.

# జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు లబ్ధి

**రేపల్లె, జులై 24, ప్రభాతవార్త :** జగనన్న సురక్ష పథకం దా వ్రారా ప్రజలకు లబ్ధి చేకూరుతుందనటంలో ఎటువంటి సందేహం లేదని తహశీల్దారు మల్లిఖార్జునరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగా అన్నారు. సోమవారం మండలంలోని చౌడాయిపాలెం పంచాయితీ కార్యాలయం వద్ద పట్టణంలోని 22, 24 వార్డులలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంస్థలు ప్రారంభ దశలో విద్యార్థులకు అవసరమైన క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్ పొందేందుకు



తహశీల్దారు కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలతో పాటు నగదు కూడా చెల్లించుకోవాల్సి వచ్చేదని కానీ జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా 24గంటల్లోనే అందచేస్తున్నారన్నారు. ఈ పథకానికి ప్రజల్లో విశేష స్పందనర లభిస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి మల్లిఖార్జునరావు, స్పెషల్ ఆఫీసర్ బాలగంగాధర్, రేపల్లె మండల వైసిపి కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, సర్పంచ్ మాతంగి రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ టికెవి గుప్తా, కౌన్సిలర్లు బేతపూడి కోటేశ్వరరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందచేయాలి

**రేపల్లె, జులై 24, ప్రభాతవార్త :** టిడో ్క గృహాల నిర్మాణ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరితగతిన పంపిణీ చసేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని టిడ్కో గృహాల సాధన కమిటి నాయకులు పి.నాగాంజనేయులు, గొట్టిముక ్కల



బాలాజిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో ధరా ్న నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో గత ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిన టిడ్కో గృహాల నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసి లబ్ధిదారులకు గృహాలను పంపిణీ చేయాలని కోరారు. సొంతింటి కల నెరవేరతుంది అన్న ఆశతో టిడ్కో గృహాల కోసం అప్పులు చేసి వేలాది రూపాయలు డీడీల రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తే ఇల్లు రాకపోగా చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతుండటంతో లబ్ధిదారులు మానసిక వేతనకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని టిడ్కో గృహాల నిర్మాణ పనులను తక్షణమే చేపట్టాలని లేకుంటే రానున్న రోజుల్లో దశలవారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దాసరి సాంబశివరావు, వెంకటసుబ్బారావు, కొడాలి సాంబశివరావు, శ్రీరావమ్మ, ముసలయ్య, చంద్రశేఖర్, తలశీల సత్యనారాయణ, గోలిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

# మంగళగిరిలో యాదవుల కమ్యూనిటీ హాలుకు ఎమ్మెల్యే ఆర్కే..ఓకే...

**మంగళగిరి, జులై 24, ప్రభాతవార్త :** మంగళగిరిలో యాదవుల కమ్యూనిటీ హాలుకు ఎట్టకేలకు ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఓకే చెప్పారు. ఈ మేరకు సుమారు 25సెంట్లు స్థలం ఇందిరానగర్‌లో కేటాయించారని అలాగే నిర్మాణంకు సుమారు రూ.1కోటి 5లక్షల మంజూరు చేయడం పట్ల మంగళగిరి యాదవ సంఘం నాయకులు హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఇందిరా నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని సోమవారం నియోజకవర్గంలోని యాదవ ప్రముఖులు, వివిధ పార్టీలకు చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, యాదవ సంఘం



నాయకులు, యాదవ్ యూత్ ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ధాల కాలం నుంచి యాదవుల చిరకాల వాంఛ అయిన యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణం రూపూ దాల్చుకోబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కార్పొరేషన్‌లో యాదవ సామాజిక వర్గం ఉండే చోటే ఎంతో విలువైన స్థలాన్ని ఎమ్మెల్యే ఆర్కే యాదవులను గుర్తించి ఇవ్వడం ఎమ్మెల్యేకు యాదవులపై ఉన్న అభిమానానికి నిదర్శనం అన్నారు. మంగళగిరిలో దాదాపుగా అని ్న సామాజిక వర్గాలకు ఎమ్మెల్యే ఆర్కే కమ్యూనిటీ హాల్స్‌కు స్థలాన్ని, నిధులను కేటాయించినట్లే కొంత ఆలస్యమైనప్పటికి యాదవులకు కూడా కమ్యూనిటీ హాల్ కేటాయించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో దుగ్గిరాల ఎంపిపి దానబోయిన సంతోష రూపరాణి, నియోజకవర ్గ సిపిఐ కార్యదర్శి చిన్ని తిరుపతయ ,మాజీ జెడ్పిటీసీ సభ్యులు బల్లా శ్రీనివాసబాబు, వైసీపీ నాయకులు తోట శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కుర్రా పున్నారావు, బిజేపి నియోజకవర్గ మాజీ కన్వీనర్ తులిమిల్లి శ్రీనివాసరావు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట శివరామప్రసాద్ యాదవ్, సిపిఐ నాయకులు చిన్ని సత్యనారాయణ, నియోజకవర్గంలోని పలువురు యాదవ్ యూత్ ప్రతినిధులు హాజరయ్యారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా వైసీపీ పాలన

**మంగళగిరి, జులై 24, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి అప్పటికి అప్పుడే వైసీపి ప్రభుత్వం పరిష్కారాలు చేస్తుందని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పేర్కొన్నారు. సూర్యనారాయణ నగర్‌లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పాల్గొని ప్రసంగించారు .సోమవారం



మంగళగిరి రత్నాల చెరువులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్, వైసీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎన్నో తెలియని సమస్యలను కూడాఅతి త్వరగా పరిష్కరిస్తున్న మన జగనన్న ప్రభుత్వం రానున్న రోజుల్లో ఇంకెన్నో మంచి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో సేవలందించడానికి ముందుకు సాగుతుందని చెప్పారు. మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ప్రజలందరూ జగనన్న నే మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కష్టాన్ని ప్రజలు గుమ్మం దాటకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటున్న వ్యక్తి జగన్మోహనరెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో మంగళగిరి–తాడేపల్లి నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ హేమామాలిని రెడ్డి, జేసిఎస్ టౌన్ కన్వీనర్ మహ్మద్ ఫిరోజ్, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, అధికారులు, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణకు ఘన నివాళి

**తెనాలి, జులై 24, ప్రభాత వార్త :** గ్రంధాలయాల ద్వారా సామాజానికి మెరుగైన విజ్ఞానం లభిస్తుందన్న సదాశయంతో గ్రందాలయాల అభివృద్ధికి కృషి చేసిన పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య సేవలు నిరుపమానమని పలువురు వక్తలు ఆయన జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళి అర్పించారు. స్థానిక శాఖ గ్రందాలయం వేధికగా సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రంధాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య జయంతి కార్యక్రమాన్ని, అదే విధంగా కళాప్రపూర్ణ పాతూరి



నాగభూషణం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సహజకవి డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో విశ్రాంత గ్రంధాలయాధికారి మొవ్వా సుబ్బారావు ముఖ్య అతిధిగా పాల్గొన్న కార్యక్రమంలో ఆ మహనీయుల చిత్రపటాలకు పూలదండలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మొవ్వా సుబ్బారావు మాట్లాడుతూ పాతూరి వారు బోటు గ్రంధాలయాలు నడిపించి పాటకులకు అమూల్యమైన గ్రంధాలను అందుబాటులోకి తెచ్చారని, స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని, సామాజిక చైతన్యాన్ని రగిలించారని కొనియాడారు. ఆలపాటి కళావతి రవీంద్రపీఠం అధ్యక్షులు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో గ్రంధాలయాలను నిర్వహించడంలో ప్రముఖ పాత్రను పోషించి గ్రామగ్రామాన గ్రంధాలయం ప్రచారం కొరకు రామదండు పేరుతో గ్రంధాలయ సేవలను అందించారని ఆ మహనీయుని సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. గ్రంధాలయాధికారిణి కావూరి రమాదేవి మాట్లాడుతూ పాతూరు వారి గ్రంధాలయ శిక్షణాలయాన్ని గ్రంధాలయ సర్వస్వం మాస పత్రికను, బోయి గ్రంధాలయాలను నడుపుతూ సర్వోత్తమ గ్రంధాలయాన్ని నడుపుట వారికే సాధ్యపడిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠకులు, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజమోహాన్ సేవలు చిరస్మరణీయం

## ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, జులై 24, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా రాజమోహాన్ అందించిన సేవలు మరువలేనివని ఆయన మన మధ్య భౌతికంగా లేకపోయినా ఆయన అందించిన సేవలు గుర్తుండిపోతాయని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ రాజమోహాన్ సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళి అర్పించారు. తెనాలి మండల వైఎస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ అధ్యక్షులుగా విశిష్ట సేవలు అందించి ఇటీవల మృతి చెందిన స్వర్గీయ కఠారపు రాజమోహాన్ సంస్మరణ సభ సోమవారం మండలంలోని కొలకలూరు గ్రామంలో గల ఎ1 ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శివకుమార్ రాజమోహాన్ చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ సెల్ నాయకుడు మండల ఎస్సీ సెల్ నాయకుడు రాజమోహాన్ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమంలో కర్లపాలెం పంచాయితి ఫస్ట్

**-రెవిన్యూ,పంచాయితి ,సచివాలయ సిబ్బందిని అభినందించిన కోనా రఘుపతి - సర్పంచ్ నక్కా లలిత కుమారి కృషిని కొనియాడిన కోనా**

**కర్లపాలెం, జులై24, ప్రభాతవార్త :** జగనన్న సురక్ష కార్యక్రమంలో కర్లపాలెం పంచాయితీ రాష్ట్రంలోనే ప్రథమస్థానాన్నిసాధించటం చాలాసంతోషంగా ఉందని మాజి డిపూ ్యటీస్పీకర్, శాసన సభ్యులు కోనా రఘుపతిఅన్నారు. మండల పరిదిలోని కర్లపాలెం లో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కోన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం3940 గృహాలు ఉండగా సురక్ష కార్యక్రమంలో భాగంగా 10,262 సర్వీసులను అందించారని ఇదే ఇప్పటి వరకు రాష్ట్రంలో ప్రదమస్థానమన్నారు. పంచాయి సర్పంచ్ నక్కా లలిత కుమారి, కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, డిజిటల్ అసిస్టెంట్ రత్నబాబు, విఆర్వో రమేష్‌రెడ్డి సచివాలయ సిబ్బ ందిని ఆయనప్రత్యేకంగా అభినందించారు. జగనన్న సురక్ష అనే కార్యక్రమాన్ని సర ్పంచ్ లలితకుమారి చాలెంజ్‌గా తీసుకుని అద్భుతంగా పనిచేశారన్నారు.... అ పనితీరుకు నిదర్శనమే ఈ రోజురాష్ట ్రంలో ప్రథమస్థానంసా తీధించిందన్నారు. సర్టిఫికెట్‌ల కోసం కాళ్ల అరిగేలా తిరిగే స్థాయి నుంచి మన ఇంటి వద్దకే సర్టిఫికెట్‌లు అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. పేదవాడిగా ఆలోచిస్తే పేద వాళ్ళ బాధలు తెలుస్తాయన్నారు. పెత్తందారుల లాగా ఆలోచిస్తే పేదవారి కష్టాలు తెలియవన్నారు.

**బాపట్ల పట్టణ అ భివృద్ధి ప ఆసక్తికర వాఖ్యలు:**



లబ్ధిదారులకు దృవీకరణ పత్రాలనుఅ ందిస్తున్న శాసన సభ్యులు కోనారఘుపతి

రఘుపతి పల్లెటూర్లకు ఏం చేశారు, అంతా బాపట్లనే అభివృద్ధి చేశారని బాపట్ల జిల్లా కేంద్రం, జిల్లాకి గుండేకాయ వంటిదన్నారు. గుండె ఎంత బలంగా ఉంటే శరీరం అంత బలంగా ఉంటుందన్నారు. బాపట్ల జిల్లా కేంద్రం అయింది అంటే దానికి కావల్సిన అన్ని వనరులుసమకూర్చాల్సిన బాధ్యత స్థానిక శాసనసభ్యునిగా నా మీద ఉందన్నారు. ముఖ్యమంత్రి సహాకారంతో జిల్లా కేంద్రాన్నిపట్టు బట్టి సాధించుకున్నానన్నారు. అటువంటి సాధించుకున్న జిల్లా కేంద్రాన్ని మొదట మనం సరా ంగ సుందరంగా అభివృద్ధి చేసుకుంటే పల్లెటూర్లను క్రమంగా అభివృద్ధి చేసుకుంటామన్నారు. అంతేకాని తెలివి తక్కువ మార్పులు అంతా బాపట్లకే చేశాడని వెర్రిగా మాట్లాడటం వారి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. ఈ మధ్య ఒకాయన సూరత్‌నుంచి 50 రూపాయలకు చీరలు తీసుకువచ్చి ఇంటింటికి తిరిగి అమ్మ,నన్ను గుర్తుపెట్టుకొండి అని వేడుకుంటున్నాడన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మహిళలు రూ.50రూపాయల చీరల కోసం అధారపడే రోజులు పోయాయన్నారు. మహిళలను అభివృద్ధి చేయడం కోసం, వారిబాగుకోసం సిఎంఅన్ని పథకాలు వారికి అమలు చేస్తున్నారన్నారు. ఆయన అందించే 50 రూపాయల చీరలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ కమటి చైర్మన్ సీతారామిరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ వెంకటేశ్వరరెడ్డి, ఎంపిడివో రాంబాబు, తహశీల్దార్ కేశవనారాయణ, ఈఓపిఆర్‌డి ఎలిషాబాబు, విద్యుత్ ఏఈ కుమార్, వ్యవసాయ ఉపాధి హామీ ,అర్‌డబ్ల్యూఎస్, పంచాయితిరాజ్, ఏఈలు, ఏపిఎం శ్రీనివాసరెడ్డి, నాయకులుతాజ్, పరమానంతకుమార్, పెద్ద శ్రీనివాస్‌రెడ్డి, అమీర్‌బేగ్, సర్పంచ్‌లు మల్లెల అదాం, ఎంపిటీసిలు, లక్ష్మణ్ అసీఫ్, అలీ ,బెనర్జ్జి, తదితరులు పాల్గొన్నారు.

# దూండీ రాకేష్ వాణిజ్య విభాగానికి అందిస్తున్న సేవలు ముదావహం

## మున్సిపల్ మాజీ ఛైర్మన్ పెండ్యాల వెంకట్రావు

**తెనాలి, జులై 24, ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులుగా దూండీ రాకేష్ వ్యాపార వర్గాలకు అందిస్తున్న సేవలు నిరుపమానమని ఇటువంటి సేవలు మరెన్నో అందిస్తూ ఉన్నతంగా ఎదగాలని మున్సిపల్ మాజీ ఛైర్మన్ పెండ్యాల వెంకట్రావు అన్నారు. దూండీ రాకేష్ జన్మదిన వేడుకలను సోమవారం మున్సిపల్ మాజీ ఛైర్మన్ పెండ్యాల వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను పెండ్యాల వెంకట్రావు కట్ చేసి



రాకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ దూండీ రాకేష్ గత 160రోజులుగా నారా లోకేష్ యువగళం పాదయాత్రలో వెన్నంటి ఉంటూ వ్యాపారులకు వస్తున్న ఇబ్బందులను లోకేష్ దృష్టికి తీసుకువెళుతూ వాణిజ్య విభాగానికి తెలుగుదేశం పార్టీకి సంధాన కర్తగా వ్యవహరిస్తూ పార్టీ పూర్వ వైభవానికి పాటుపడుతున్నారని అన్నారు. మున్ముందు రోజుల్లో మరెన్నో ఉన్నత పదువులు రాకేష్‌ను వరించాలని ఆకాంక్షించారు. గుంటూరు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు నిడమానూరు వెంకటరత్నం, పట్టణ వాణిజ్య విభాగం అధ్యక్షుడుమువ్వల శ్రీనివాసరావు, తెనాలి నియోజకవర్గ వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బొమ్మిశెట్టి వెంకట ఉమామహేష్, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి రహంతుల్లా, మద్ది మల్లిఖార్జునరావు, దర్శి అనంతమోహన్, యక్కల శ్రీమన్నారాయణ, పెండ్యాల చంద్రశేఖర్, చిన్నా తదితరులు పాల్గొన్నారు. ఇదే సందర్భంగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన మువ్వల శ్రీనివాస్‌ను సభ్యులు అభినందించారు.

# ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నేడు తెనాలి బంద్

**తెనాలి, జులై 24, ప్రభాత వార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారం చేపట్టాక విద్యార్థుల ప్రయోజనాలకు పెద్ద పీత వేస్తామని, కేజీ నుండి పీజి వరకు విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇవ్వడమే గాని పరిష్కరించింది లేదని ఈ క్రమంలో అఖిలభారత విద్యార్థి సమాఖ్య విద్యార్థుల సమస్యల పరిష్కారం కోరుతూ బంద్‌కు పిలుపునిచ్చిన క్రమంలో ఈనెల 25న పట్టణంలో బంద్ చేపడుతున్నట్లు ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్ పేర్కొన్నారు. బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా విద్యార్థులకు ఇంకా న్యాయం జరగలేదని, ఇదే కొనసాగితే మరో వారం రోజుల్లో ఉద్యమాన్ని పెద్ద ఎత్తున చేపడతామన్నారు. పిజీ విద్యార్థులకు జీవో నెం.77ను వెంటనే రద్దు చేయాలని, టెన్త్ పూర్తి చేసుకున్న వారికి పాలిటెక్నికల్ చదువుకునేందుకు వీలుగా తెనాలి ప్రాంతంలోనే కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని, ఉచిత పుస్తక పంపిణీ కార్యక్రమం చేయాలన్నారు. ఈ ప్రదర్శనలో మద్దినేని కిరణ్‌బాబు మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ హాస్టల్స్‌లో మూడు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. దీంతో విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే విడుదల చేయాలన్నారు. అదే విధంగా బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ విభాగాలకు హాస్టల్ సదుపాయం అద్దె భవనాల్లో కాకుండా స్వంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం చేపట్టే బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు విద్యార్థుల సమస్యలను దృష్టిలో తోడ్పడాలని కోరారు. ఈ ప్రదర్శనలో పలువురు విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలను త్రికరణ శుద్ధిగా ఆచరిస్తున్న వజ్రాల రామలింగాచారి

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వేజళ్ళ ఉమామహేశ్వర్

**తెనాలి, జులై 24, ప్రభాత వార్త :** మహాత్మగాంధీ ఆశయాలను త్రికరణ శుద్ధిగా ఆచరిస్తూ గత 30సంవత్సరాలుగా నిరాదరణకు గురైన వృద్ధులకు సేవలో తరిస్తున్న వజ్రాల రామలింగాచారి సమాజినికి స్ఫూర్తిగా నిలుస్తారని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వేజళ్ళ ఉమామహేశ్వర్ అన్నారు. స్థానిక బిసి కాలనీలో వేజళ్ళ ఉమామహేశ్వర్ తండ్రి వేజళ్ళ వెంకట సుబ్బారావు 9వ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తొలుత వెంకట సుబ్బారావు వ్యవసాయ అధికారిగా ఆ రంగానికి అందించిన సేవలే కాకుండా, ఆయనకున్న అభిరుచి మేరకు విద్యా రంగానికి ఎంతో సేవలు అందించారని వక్తలు ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న చెన్నైకి చెందిన గురునానక్ కాలేజీ ప్రొఫెసర్ కె.జి.సంజీవబాబు మాట్లాడుతూ వేజళ్ళ వెంకట సుబ్బారావు పేరిట ఆయన తనయుడు వేజళ్ళ ఉమామహేశ్వర్ ట్రస్టును ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబుద్ధులు అందిస్తున్న తీరు ముదావహమన్నారు. ఇదే సందర్భంలో పట్టణానికి చెందిన మహాత్మ సేవా శాంతి ఆశ్రమం వ్యవస్థాపకులు వజ్రాల



రామలింగాచారి వృద్ధుల సేవలో సమాజానికి అందిస్తున్న సేవనలు గుర్తించి వేజళ్ళ వెంకట సుబ్బారావు మెమోరియల్ ట్రస్టు ద్వారా రామలింగాచారిని అభినందిస్తూ ఆశ్రమ నిర్వహణకు తమ వంతుగా రూ.25వేలు నగదు పారితోషకాన్ని ట్రస్టు ద్వారా వేజళ్ళ నవ్య రామలింగాచారికి అందజేశారు. ఆ దిశగా విద్యా రంగంలో ఎంతో విలువలతో సేవలందించిన వేజళ్ళ ఉమామహేశ్వర్ తన విశ్రాంత జీవితంలో కూడా తండ్రి పేరిట విద్యా ట్రస్టును ఏర్పాటు చేసి భవిష్యత్‌కు మంచి సమాజాన్ని అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్ళడం ముదావహమన్నారు. అదే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరూ ఎంతోకొంత తోటి వారికి సేవ చేయడం అలవర్చుకోవడం ద్వారా సమాజం సన్మార్గంలో పరిడవిల్లుతుందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాఠశాలలోని విద్యార్థులకు గ్రంథపఠనంపై ఆసక్తిని పెంచే విధంగా కృషి చేస్తున్న ఉపాధ్యాయులు కె.బాగ్యలక్ష్మి, పి.సౌజన్య, డి.మల్లిక, కె.పద్మావతి, టి.రాంబాబులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రావి సుబ్బారావు, మొవ్వా వెంకటేశ్వరరావు, వేజళ్ళ ఝాన్సీలక్ష్మి, బి.శివసాయిప్రసాద్, టి.భాస్కరరావు, వేజళ్ళ గోపి, అలపర్తి వెంకటేశ్వరరావు, టి.శివప్రసాద్, రాజేంద్రకుమార్‌రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మణిపూర్ హింస పై క్రైస్తవ సంఘాల శాంతియుతర్యాలీ

**కర్లపాలెం,.జులై24, ప్రభాతవార్త :** మణిపూర్‌లో జరుగుతున్న మారణ హోమాన్ని ముక్తకంఠంతో ఖండించాలని పలువురు దైవ సేవకులు తెలిపారు. మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను, మారణకాండను మహిళలపై జరుగుతున్న హత్యాచారాలను నిరసిస్తూ కర్లపాలెం మండలంలోక్రైస్తవ సంఘాలు సోమవారం శాంతియుత ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా దైవసేవకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకుని మణిపూర్ మారణకాండను అపాలన్నారు. నిరాశ్రయులైన మణిపూర్ క్రైస్తవులకు అశ్రయం కల్పిస్తూ శిదిలమైన ప్రార్దనా మందిరాలను పునర్నిర్మాణాలు చేసి మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలన్నారు. మరళా ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతియుత ర్యాలీ కర్లపాలెం లోని దాస్ నగర్ వద్ద నుంచి సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు భారీగా ప్రదర్శననిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కేశవనారాయణకు వినతీ పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల హోప్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులురమేష్, లాబాన్‌రాజు, ప్రసంగి, షడ్రక్, సాల్మన్‌రాజు, కాగితడేవిడ్, ఏసురత్నం, బాబూరావు, మోపర్తిజాన్, శామ్సన్, ఓబద్య, చంటి మేజర్‌రమేష్, యేసయ ్య, దళిత నాయకులు మందపాటి పరమానందకుమార్, మార్పు బెనర్జీ, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠాను అరెస్టు చేసిన బాపట్ల పోలీసులు

**-16 మంది ముద్దాయిలు అరెస్టు-రూ.2లక్షల 50వేల విలువైన 25కేజిల గంజాయి,8 సెల్‌ఫోన్‌లు,వాహనం స్వాదీనం**


**బాపట్ల. జులై24, ప్రభాతవార్త :** బాపట్ల లో చాపకింద నీరులా విస్తరిస్తున్న గంజాయి విక్రయం, వినియోగాన్ని జిల్లా పోలీసులు ఎంతో చాకచక్యంగా చేదించి మొత్తం 16మంది ముద్దాయిలను, రూ. 2లక్షల50వేల విలువైన 25కేజిల గంజాయిని స్వాదీనం చేసుకుని గంజాయి ముఠాపై ఉక్కుపాదం మోపారు. ఈ



సందర్భంగా స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గంజాయి ముఠా వివరాలను తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పోలీసులు సమిష్టిగా పనిచేసి మంచి నిఘా వ్యవస్థ ద్వారా గంజాయి నెట్ వర్క్‌ను చేదించారన్నారు. 25కేజిల గంజాయిని స్వాదీనం చేసుకోవడంతో పాటు 16 మంది ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 20వేల నగదు ,8 సెల్ ఫోన్‌లు, గంజాయి రవాణాకు ఉపయోగించిన కారును స్వాదానం చేసుకోవడం జరిగిందన్నారు. ఒరిస్సా రాష్ట్రంలో పండిన గంజాయిని అటవీ ప్రాంత ద్వారా అదివాసుల సహాయంతో విశాఖపట్నంకు చెందిన దినేష్, గూండోడులు సేకరించగా వారి వద్ద నుంచి స్టువార్టుపురంకు చెందిన బోగిరి ప్రదీప్ అతని స్నేహితుడు ప్రేమ్‌చంద్‌లు కలిసి ఒంగోలుకు తెచ్చి ఒంగోలుచుట్టు పక్కల స్టువార్టుపురం ,చీరాలలో వివిధ ప్రాంతాలలో విక్రయిస్తూ ఉంటారన్నారు. వారి వద్ద నుంచి గతంలో గంజాయి కేసులో అరెస్టు కాబడిన మాత్ర శ్రావణ్, నాని, బన్ను అతను గంజాయి కొనుగోలు చేసి చీరాల పరిశర ప్రాంతాలోల బేల్దారి పనులకు వెల్లే వారికి ఇతర కూలీలలకు ఎక్కువరేటుకు విక్రయించి వారి జల్సాలకు వాడుకునే వాడన్నారు. ఈ కేసులో గంజాయివిక్రయించే 5 మందిని, గంజాయి సేవించే 11 మందిని కూడా ముద్దాయిలుగా చేర్చి మొత్తం 16 మందిని అరెస్టు చేశామన్నారు. ఇంకను కొంత మంది ముద్దాయిలను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. గతంలో గంజాయిని విక్రయించే వారిని మాత్రమే అరెస్టు చేసి సేవించే వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగేదన్నారు. కాని ప్రస్తుతం సేవించే వారిని కూడా కేసులో అరెస్టు చేస్తున్నామన్నారు. గంజాయి కేసులో అరెస్టు అయిన వారిపై సస్పెక్ట్ షీట్ లు ఓపెన్ చేస్తున్నామన్నారు. విద్యార్థులకు గంజాయి సేవించడంవలన కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించి మత్తు పదార్థాల విషపు కూపంలో కూరుకు పోకుండా వారిలో చైతన్యం తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో బాగంగా జిల్లాలో 51 కళాశాలలో సంకల్పం అనే కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. అసాంఘీక కార్యక్రమాల గురించి సమాచారాన్ని గురించి సంబందిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు, డైల్ 100, ఎస్పీబాపట్ల హెల్స్‌లైన్ నెంబర్ 8333819228కు కాల్ చేసి సమాచారం అందించవచ్చునన్నారు. ఈ కేసులో బాపట్ల డిఎస్పీ, వెంకటేశులు, బాపట్లరూరల్ సిఐ వేణుగోపాల్‌రెడ్డి, వేదుళ్ళపల్లి ఎస్సై నాగశ్రీను, సిబ్బ ంది అత్యంత చాకచక్యంగా వ్యవహరించి ముద్దాయినలు అరెస్టు చేయడం జరిగిందన్నారు. గంజాయి ముఠాను అరెస్టు చేసినందుకు సిబ్బ ందిని అభినందించి, ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశులు, రూరల్ సిఐ వేణుగోపాల ్‌రెడ్డి, వేదుళ్ళపల్లి ఎస్సై నాగశ్రీనులు, సిబ్బ ంది ,తదితరులు పాల్గొన్నారు.

# నవయుగ కవివైతాళికుడు గుర్రం జాషువా సాహిత్య సేవలు ముదావహం

**తెనాలి, జులై 24, ప్రభాత వార్త :** సమాజంలోని అసమానతలను తమ సాహిత్యం ద్వారా కవితల ద్వారా ప్రతిభించిన నవయుగ కవివైతాళికుడు గుర్రం జాషువా అందించిన సామాజిక సాహిత్య సేవలు నిరుపమానమని రాష్ట్ర నవచైతన్య బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మేడిబోయిన గంగాయాదవ్ అన్నారు. సోమవారం గుర్రం జాషువా 52వ వర్ధంతిని పురస్కరించుకని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో జాషువా విగ్రహానికి బిసి సంఘ నాయకులు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగాయాదవ్ మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోయిన రుగ్మతులను రూపుమాపేందుకు తన సాహిత్యం ద్వారా కృషి చేసిన గొప్ప వ్యక్తి గుర్రం జాషువా అని అన్నారు. జాషువా కవిత్వం ప్రజల్లో చైతన్యం



నింపిందన్నారు. ఆ మహనీయుని సేవలకు గుర్తింపుగా కవితా విశారధ, కవికోకిల, నవయుగ కవిచక్రవర్తి, విశ్వకవి సామ్రాట్ వంటి బిరుదులెన్నో లభించాయన్నారు. ఎన్నో సత్కారాలను అందుకున్న గుర్రం జాషువా సమాజానికి ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి తన సాహిత్యాన్ని వినియోగించి అందించిన సేవలను స్మరించుకుంటూ నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.భీష్మపాములు, కె.పవన్‌కుమార్, కొడాలి సుబ్రమణ్యం, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు బచ్చనబోయిన శ్రీనివాసరావు, పి.దైవకుమార్, దాసరి రవికుమార్, కూరపాటి బుల్లయ్య, యల్లమంద పాల్గొన్నారు.

# రాజకీయంగా కన్నాను ఎదుర్కొనలేక విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలను మంత్రి అంబటి మానుకోవాలి

**- టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర నేతలు ధ్వజం**

**సత్తెనపల్లి, జూలై 24 ప్రభాతవార్త :** రాజకీయంగా కన్నాను ఎదుర్కొనలేక విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలను మంత్రి అంబటి మానుకోవాలని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోడూరి అఖిల్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు టిడిపి అధికారంలో ఉన్న సమయం లో కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అమలు చేయకుండా తీసేసి కాపులకు ద్రోహం చేసిన దుర్మార్గుడు జగన్‌మోహన్‌రెడ్డి అని ఆరోపించారు. ప్రభుత్వంలో ఒక మంత్రిగా ఉండి కాపులకు, కాపు జాతికి ఇంత అన్యాయం చేస్తున్న దద్దమ్మ ముఖ్యమంత్రిని కనీసం ప్రశ్నించలేని నీకు మంత్రి పదవి అవసరమా అని ఎద్దేవ చేశారు. దళిత సంక్షేమం, అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో చంద్రబాబు దాదాపు 27 పథకాలు తీసుకొస్తే ఆ పథకాలన్నీ రద్దు చేసిన దళిత ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డిని బాధ్యత గల ఒక మంత్రిగా మా దళిత ఓట్లతో నెగ్గిన అంబటి రాంబాబు మా దళితుల కోసం ముఖ్యమంత్రిని ప్రశ్నించలేని మీకు మంత్రి పదవి అవసరమా అని ఆరోపించారు. విలువలతో కూడిన రాజకీయం చేసే వ్యక్తి కన్నా అని అన్నారు. ఇప్పటికైనా మంత్రి అంబటి పద్ధతి మార్చుకోవాలన్నారు. లేకుంటే రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో టిడిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి అంకాల ప్రభుదాసు, ఎల్.రవి, బండారు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గుర్రం జాషువా వర్ధంతి

**సత్తెనపల్లి, జూలై 24 ప్రభాతవార్త :**

గుర్రం జాషువా వర్ధంతిని సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు.

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాషువా అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# సారూ రోడ్డు వేయండి

**సత్తెనపల్లి, జూలై 24 ప్రభాతవార్త :** మండలంలోని రామకృష్ణాపురం కేంద్రీయ విద్యాలయం వద్ద రోడ్డు అస్తవ్యస్థంగా తయారైంది. విద్యార్థినీ విద్యార్థులు, పాదాచారులు ఈ మార్గంలో నడిచే పరిస్థితి లేదు. అడుగు తీసి అడుగు పెట్టలేని పరిస్థితి. అసలే వర్షాకాలం, దీనికి తోడు పిల్లలు ప్రతి రోజూ పాఠశాలకు రాకపోకలు సాగించే సమయంలో పలు ఇక్కట్లకు గురవుతున్నారు. సమస్యపై అధికారులు స్పందించి పాఠశాలకు వెళ్ళే మార్గంలో రోడ్డును బాగు చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మణిపూర్ మహిళలపై జరిగిన అమానుష దాడికి నిరసనగా న్యాయవాదుల నిరసన

**సత్తెనపల్లి, జూలై 24 ప్రభాతవార్త :** మణిపూర్ రాష్ట్రంలో జరిగిన అల్లర్ల నేపథ్యంలో మహిళలపై హీనమైన దాడులు అకృత్యాలు, గృహ దహనాలు, ఆస్థుల ధ్వంసం, విధ్వాంసకాండకు నిరసనగా మణిపూర్ బాధితులకు సంఘీభావంగా సోమవారం స్థానిక తాలూకా మెయిన్ గేటు వద్ద ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర పిలుపు మేరకు న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. మణిపూర్ సంఘటనకు దమనకాండకు బాధ్యులైన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మణిపూర్ హింసాత్మక ఘటనలను నివారించి శాంతిభద్రతలను కాపాడాలన్నారు. దాడులకు, అకృత్యాలకు పాల్పడిన నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలని, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారూరి లింగారెడ్డి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నరిశేటి వేణుగోపాల్, సీనియర్ న్యాయవాదులు చిట్టా విజయభాస్కరరెడ్డి, దేవినేని దస్తగిరి, అనుమోలు జయరాం, బత్తిన శ్రీనివాస్‌బాబు, సయ్యద్ అబ్దుల్ రహీం, బంకా సంగీతరావు, జానీ ఖాజావలి, చావా బాబూరావు, దివ్వెల శ్రీనివాస్, గుజ్జర్లపూడి యేసురత్నం, రామిరెడ్డి, జూపూడి శేషయ్య వెంకటశివ, బుర్రి సైదయ్య, పాపారావు, మధు, అమర్ నాయక్, హరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# నేడు మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

**పెదకూరపాడు, జూలై 24 ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుందని ఎంపిడిఓ నరసింహారావు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి అన్నిశాఖల అధికారులు తమ పరిధిలో చేపట్టిన పనులు, ప్రణాళికల డేటాను వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు, మండల అధికారులు పాల్గొనాలని ఆయన తెలిపారు.

# పదోన్నతి పొందిన సత్యనారాయణకు సత్కారం

**పెదకూరపాడు, జూలై 24 ప్రభాతవార్త :** పదోన్నతిపై స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నుండి వెళ్ళిన అధికారి బలుసుపాటి సత్యనారాయణను ఎంపిపి మేకల హనుమంతరావు స్థానిక కార్యాలయంలో సత్కరించారు. విద్యాశాఖ చేపట్టిన ప్రమోషన్లలో ఆయన ఉద్యోగోన్నతి పొందారని తెలియజేశారు. మండలంలో ఆయన విశేషమైన సేవలు అందించారని తెలిపారు. ఈపూరు మండలానికి పదోన్నతిపై వెళ్తున్న ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలను అందుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీత మాట్లాడుతూ తనకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వాలి

**సత్తెనపల్లి, జూలై 24 ప్రభాతవార్త :**

ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి కోట సాయికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట కళాశాల విద్యార్థులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ గురుకుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం సకాలంలో పాఠ్య పుస్తకాలు ఇవ్వకపోవడం వలన కేవలం 36 శాతం విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారన్నారు. కళాశాల ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా ఇంతవరకు పుస్తకాలు ఎందుకు ఇవ్వటం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో 470 ఇంటర్మీడియట్ కళాశాలలు ఉంటే కేవలం 200 కళాశాలలకు మాత్రమే ప్రిన్సిపాల్స్ ఉన్నారని, ఖాళీగా ఉన్న కళాశాలలకు పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సత్తెనపల్లి డివిజన్ కార్యదర్శి దుగ్గి అమూల్య, జిల్లా కమిటీ సభ్యులు జి.గోవిందు, పట్టణ కమిటీ సభ్యులు ఇట్లాస్, సాంబశివరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# జూనియర్ కళాశాలల అధ్యాపకులతో కలెక్టర్ సమావేశం

**నరసరావుపేట, జూలై 24 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులతో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులలో ప్రతిభ చూపిన విద్యార్థులను గుర్తించాలన్నారు. వారిలో వంద మంది బాలికలను, మరో వంద మంది బాలురను ఎంపిక చేయాలన్నారు. ప్రతిభ కలిగిన వా రిని అన్ని వసతులతో ఉన్నటువంటి వెల్ఫేర్ హాస్టల్స్‌లో ఉంచి ఉన్నత చదువుల కొరకు పరీక్షలకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, పల్నాడు జిల్లాల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.



# కవి చక్రవర్తి గుర్రం జాషువా 52వ వర్ధంతి

**నరసరావుపేట టౌన్, జూలై 24 ప్రభాతవార్త :** పట్టణంలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు వైకాపా ఎస్సీ సెల్ నాయకులు కవి చక్రవర్తి గుర్రం జాషువా 52వ వర్ధంతిని నిర్వహించారు. ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, పంగులూరి విజయ్‌కుమార్, ఎస్.సి, ఎస్.టి. విజిలెన్స్ మెంబర్ మల్లెల అశోక్, నవబాబు, మేరీబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాట్రగడ్డపాడు గ్రామంలో గుర్రం జాషువా జన్మించారని తెలియజేశారు. ఆయన రచించిన ఫిరదోసి, క్రీస్తు చరిత్ర, గబ్బిళం తదితర రచనలు ఎంతో ప్రాచుర్యం చెందాయని తెలిపారు. 1971లో ఆయన మృతిచెందారని తెలిపారు. ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.



# బ్రహ్మానందంకు కోడి రామకృష్ణ ఉత్తమ సేవారత్న అవార్డు

**నరసరావుపేట, జూలై 24 ప్రభాతవార్త :** కోడి రామకృష్ణ ఉత్తమ సేవా అవార్డును విశ్వజనని ఫౌండేషన్ ఛైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందంకు సినిమా నటులు సుమన్, బాబుమోహన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా బాబుమోహన్, సుమన్‌లు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో విశ్వజనని ఫౌండేషన్‌ను స్థాపించి అనాథలకు, పేదలకు చేతనైనంత సహాయాన్ని ఆయన చేస్తున్నారని తెలిపారు. ఇటువంటి వారికి ఉత్తమ సేవారత్న అవార్డును ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. బ్రహ్మానందం మాట్లాడుతూ తమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. అదే విధంగా తనకు అవార్డు రావడం పట్ల శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**: వామపక్షాల నాయకులు**

**నరసరావుపేట, జూలై 24 ప్రభాతవార్త :**

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వామపక్షాల నాయకులు సోమవారం విజ్ఞప్తి చేశారు. ఈ నెల 30న విజయవాడ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో కార్మిక కర్షక సదస్సు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్థానిక మార్కెట్‌యార్డులో నిర్వహించిన సమావేశంలో సిపిఎం, సిపిఐ, ఆ పార్టీల అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఢిల్లీలో 13 నెలలు పోరాటం చేస్తే రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకున్నారని తెలిపారు. రైతులు కార్మిక సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో సదస్సు జరుగుతుందన్నారు. పల్నాడు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో రైతులు, కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాధాకృష్ణ, శివకుమారి, కాసా రాంబాబు, రాము, ఈవూరి లక్ష్మారెడ్డి, విజయ్‌కుమార్, ఏడుకొండలు, ఎస్.కె.జిలానీమాలిక్, షేక్.శిలార్, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, పిచ్చారావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పేద బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు అందజేత


**నరసరావుపేట, జూలై 24 ప్రభాతవార్త :** పేద బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులను క్రమం తప్పకుండా అందజేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. వాగ్దేవి స్మార్త పురోహిత సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అదే విధంగా లోక కళ్యాణం కొరకు రుద్ర పారాయణం వంటి ప్రత్యేక పూజాధి కార్యక్రమాలను నిర్వాహకులు సుబ్రమణ్యం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 108 మందికి అవసరమైన సరుకులను అందిస్తున్నారని తెలిపారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ 12న తన జన్మదినం సందర్భంగా పేద బ్రాహ్మణులకు చేయూతను అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వంశపారంపర్యంగా దేవాలయాలలో పూజలు నిర్వహించే వారికి గౌరవ వేతనం అందించడంతో పాటు సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగ విరమణ లేకుండా ప్రత్యేక జీవోను జారీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రెండు వేల దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నారని దానిలో భాగంగానే నియోజకవర్గంలో పది దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇస్సపాలెం దేవాలయం పునర్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.కోటి 60 లక్షలను అందజేసిందన్నారు. కోటప్పకొండ మెట్ల మార్గాన్ని త్వరలోనే నిర్మాణం చేపడతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పురోహిత సంఘం సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



# సిఎం జగన్ నిర్మిస్తున్నది ఇల్లు కాదు ఊళ్ళు

**: ఎమ్మెల్యే గోపిరెడ్డి**

**నరసరావుపేట, జూలై 24 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిర్మిస్తున్నది ఇల్లు కాదని ఊళ్ళకు ఊళ్ళే నిర్మిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంగళగిరి మండలం కృష్ణయ్యపాలెం, వెంకటపాలెంలోని సిఎం పర్యటనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఘనంగా ఆయన స్వాగతం పలికారు. నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. అదే విధంగా వివిధ కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందించాలని, తగిన ప్రోత్సాహం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ సానుకూలంగా స్పందించి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సిఆర్‌డిఏ పరిధిలో పేద అక్క చెల్లెమ్మలకు రూ.1829 కోట్ల వ్యయంతో 50,793 పేదల ఇళ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారని తెలియజేశారు.



# రాజకీయ లబ్ది కోసమే జీ.వీ ఆరాటం

**.....ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు**

**వినుకొండ, జులై24, ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అందులో భాగంగానే అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని తనపై ఆరోపణలు చేయడంలో వాస్తవం లేదని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఖండించారు. తన పొలంలో డెయిరీ ఫాం నిర్మాణం కొరకు నేలను చదును చేసి పునాదులు కోసం తీసిన మట్టిని కుప్పగా పోయడం జరిగిందని ఆ మట్టి కుప్పలు చూపించి అక్రమ మట్టి తవ్వకాలు చేశారని తప్పుడు ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దమ్ముంటే ఆధారాలతో నిరూపించాలని హెచ్చరించారు.



# పాము కాటుకు రైతు మృతి

**ఈపూరు, జులై24, ప్రభాతవార్త:** పాము కాటుకు రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కొచ్చర్ల గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన రైతు తన్నీరు శివయ్య (50) పొలంలో దోసకాయలు కోస్తుండగా పాటు కాటుకు గురయ్యాడు. వెంటనే గ్రామంలోని ప్రాథమిక వైద్యశాలకు తరలించినా ప్రయోజనం లేకుండా పోయింది.

# గుర్రం జాషువా మహనీయులు

**వినుకొండ, జులై24, ప్రభాతవార్త:** గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గల జాషువా విగ్రహానికి జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమసమాజ స్థాపకు జాషువా చేసిన కృషి ఎనలేనిదని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గ్రావెల్ తరలింపుకు పాల్పడిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే జీ.వీ డిమాండ్**

**వినుకొండ, జులై24, ప్రభాతవార్త:** మండలంలోని వెంకుపాలెం సర్వే నంబరు 1 ప్రభుత్వ భూమిలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ ్వర్యంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆరోపించారు. సోమవారం ఈ మేరకు పార్టీ శ్రేణులతో కలసి ఆ ప్రాంతంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లా అధికారాన్ని అడ్డుపెట్టుకొని అనధికారికంగా మట్టి, ఇసుక తవ్వకాలు చేసి కోట్లు దోచుకుంటున్నారన్నారు. తన ఆవుల పరిశ్రమ కొరకు వేల ట్రకు ్కలు మట్టిని తరలించారని దీనిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే బొల్లాపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

**తహశీల్దార్ వివరణ.......**తెదేపా నాయకులు జీ.వీ ఆంజనేయులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఎటువంటి అక్రమ మట్టి తవ్వకాలు సర్వే నంబరు 1 ప్రభుత్వ భూమిలో జరగలేదని తహశీల్దార్ కిరణ్‌కుమార్ పాత్రికేయులకు వెల్లడించారు. పునాదుల కోసం తవ్విన మట్టిని కుప్పలుగా పోశారని ఆవుల ఫాంలో ఎటువంటి మట్టి తరలింపులు జరగలేదని స్పష్టం చేశారు.



# ఘనంగా గుర్రం జాషువా వర్ధంతి

**వినుకొండ, జులై24, ప్రభాతవార్త:** నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కారా ్యలయం వద్ద ఉన్న జాషువా విగ్రహానికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సామాజిక రుగ్మతలపై పోరాడిన వ్యక్తి జాషువా అని అటువంటి గొప్ప మహనీయులు వినుకొండ ప్రాంతానికి చెందిన వారు కావడం గర్వకారణంగా ఉందన్నారు. జాషువా ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులతో యువకుని ఆత్మహత్య

**నూజెండ్ల, జులై24, ప్రభాతవార్త:** మండలంలోని రాముడుపాలెం గ్రామానికి చెందిన సతీష్‌బాబు డిగ్రీ మూడో సంవత్సరం చదువుతూ క్రికెట్ బెట్టింగులకు ఆన్‌లైన్‌లో అలవాటు పడి అప్పులు పాలై బెట్టింగ్ నిర్వాహకుల ఒత్తిడికి తట్టుకోలేక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ వెళ్లి ప్రైవేటు హాస్టల్‌లో ఉంటూ గదిలో ఉరి వేసుకోవడం జరిగింది. హైదరాబాద్‌లో పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనట్లు తెలిపారు.



# నూజెండ్ల మండల రిసోర్స్ కో ఆర్డినేటర్‌గా కంచర్ల సుబ్బరామయ్య బాధ్యతలు

**నూజెండ్ల, జులై24, ప్రభాతవార్త:** స్వచ్ఛభారత్ మిషన్ నూజెండ్ల మండల రిసోర్స్ కో ఆర్డినేటర్‌గా కంచర్ల సుబ్బరామయ్య ని యమితులయ్యారు. ఈ మేరకు మండల ఎంపిపి మేడం జయరామిరెడ్డి, ఎంపిడివో టి. వీరభద్రాచారి నుంచి నియామక పత్రాన్ని సోమవారం అందుకొని బాధ్యతలు స్వీకరించారు. 2014 నుంచి 2018 వరకు కంచర్ల సుబ్బరామయ్య సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్‌గా విధులు నిర్వర్తించారు. ఇటీవల ప్రభుత్వం మండల రిసోర్స్ కో ఆర్డినేటర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# శాంతియుత నిరసనకు అడ్డంకులు

**రాజుపాలెం, జూలై 24 ప్రభాతవార్త :** శాంతియుత నిరసనకు ప్రభుత్వం అడ్డంకులు కల్పించడం శోచనీయమని జనసేన నాయకులు అన్నారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకటస్వామి ఈ సందర్భంగా మాట్లాడారు. ఛలో కృష్ణయ్యపాలెం వెళ్లకుండా రాజుపాలెం పోలీస్‌స్టేషన్ నుండి తనకు నోటీసు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో శంఖుస్థాపనల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారని, ఆ నేపథ్యంలోనే తాము కృష్ణయ్యపాలెంకు వెళ్ళేందుకు నిర్ణయించుకున్నామన్నారు. పోలీసులు ఏ విధంగా తమను అడ్డుకుంటారని ఆయన ప్రశ్నించారు.

# ధరణికోటలో జగనన్న సురక్ష

**పెదకూరపాడు, జూలై 24 ప్రభాతవార్త :** ప్రభుత్వాన్ని గడప వద్దకు తెచ్చిన గొప్ప పాలన సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిదని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సోమవారం ధరణికోటలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ అధికారుల దృష్టికి 641 ఫిర్యాదులు వచ్చాయన్నారు. అన్ని ఫిర్యాదులకు తగిన పరిష్కార మార్గాలను అధికారులు చూపుతున్నారని తెలియజేశారు. దేశంలోనే అత్యధికంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిది అన్నారు. విప్లవాత్మకమైన ఆలోచన జగనన్న సురక్ష అని తెలిపారు. ప్రజలకు మంచి చేసే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ తోడుగా, అండగా నిలవాలన్నారు. చంద్రబాబు అన్నివర్గాలను మోసం చేశారన్నారు. అందుకే ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని తెలిపారు. వాలంటీర్ వ్యవస్థపై దారుణమైన విమర్శలు చేస్తూ పైసాచిక ఆనందాన్ని పొందుతున్నారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మండిపడ్డారు. వారికి బుద్ధిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

### మాజీ ఎమ్మెల్యే యరపతినేని

**గురజాల, జూలై 24 ప్రభాతవార్త:** సైకో పోవాలి.. బాబు రావాలి అని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో నిర్వహించిన టీడీపీ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆగష్టు నెలలో నియోజకవర్గంలో జరిగే నారా లోకేష్ యువగళం పాదయాత్రకు అందరూ సిద్ధమవ్వాలని, ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ఆర్డీవో కార్యాలయం నిర్మించింది టీడీపీ హయాంలోనే అని గుర్తు చేశారు.



దైద అమరలింగేశ్వరస్వామి ఆలయాన్ని శైవ క్షేత్రంగా మనం మార్చితే వైసీపీ నేతలు గంజాయి వనంగా చేశారన్నారు. బీఎల్‌వోలకు ఓటరు వెరిఫికేషన్‌పై వివరించారు. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొనకుండా చూడాలని బూత్ లెవల్ ఏజెంట్లకు సూచించారు. ఓటు ప్రతి ఒక్కరి హక్కు అని, సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి బీఎల్‌వో తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఒక సైకోతో మనం పోరాడుతున్నామన్నారు. ఈ కౌరవ సభకు రాను, నేను గెలిచాక గౌరవసభకు మాత్రమే వస్తానని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు చేసిన ప్రతిజ్ఞను గుర్తు చేశారు. 1994 నుంచి ఆరుసార్లు పోటీ చేశాను.. పల్నాడు ప్రజలు తనకిచ్చిన గౌరవమని అన్నారు. గెలిచినా, ఓడినా ప్రజల పక్షానే ఉంటానన్నారు. టీడీపీకి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు నాయకులు, కార్యకర్తలు 11 మందిని అతికిరాతకంగా చంపారన్నారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పల్నాడు ప్రజల పట్ల నీతి లేకుండా కేవలం కాసుల కోసం మాత్రమే పల్నాడు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. పల్నాడులో వెన్నుపోటు రాజకీయాలు లేవు గానీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి గొంతు కోస్తున్నా నొప్పి తెలియకుండా కోస్తారన్నారు. ఎప్పుడైనా, ఏనాడైనా ఏ కార్యకర్తకయినా మంచినీళ్లు, టీ అయినా ఇచ్చావా, భోజనం అయినా పెట్టావా అంటూ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డిని ప్రశ్నించారు. 1991లో రాజీవ్‌గాంధీ చనిపోయినప్పుడు మాచర్లలో ఎన్టీఆర్ పర్యటనను ఆపాలని పిన్నెల్లి సుందరరామిరెడ్డి ఎన్ని అడ్డంకులు సృష్టించినా అన్నింటిని ఎదుర్కొని పర్యటనను విజయవంతం చేశామన్నారు. 2013లో గురజాల నియోజకవర్గం నుంచి నారా చంద్రబాబునాయుడు ఆత్మగౌరవయాత్రను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పొందుగులలో లక్ష మందితో స్వాగతం పలికామని గుర్తు చేశారు. 2014లో టీడీపీ అధికారంలోకి రావడానికి ఆత్మగౌరవయాత్ర కూడా ఒక కారణమని చంద్రబాబునాయుడు అనేక మార్లు చెప్పారన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఎంతో చారిత్రాత్మకమైనదని, లక్షలాది మంది దీవెనలు అందుకుంటున్నారని అన్నారు. మూడు తరాలతో పనిచేసే అవకాశం తనకు దక్కిందన్నారు. ఈ సమావేశానికి గురజాల పట్టణ, మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు, కౌన్సిలర్లు బొల్లయ్య, చాగంటి శ్రీనివాసరావు, కొట్టే శ్రీనివాసరావు, పోటు నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ నేత యేసుపొంగు రాంబాబు, శివపార్వతి, నజీమూన్ పాల్గొన్నారు.

# 31న మాతా అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

### లక్ష గాజుల అలంకరణలో దర్శనమివ్వనున్న అమ్మవారు

**మాచర్ల, జూలై 24 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని సొసైటీ కాలనీలో కొలువుదీరి ఉన్న శ్రీమాతా అన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆలయంలో ఈనెల 31వ తేదీన ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని లక్ష గాజులతో అలంకరించనున్నారు. ఉదయం 7:30 గంటలకు శ్రీలక్ష్మీ సమేత హయగ్రీవ స్వామి వార్ల కల్యాణ మహోత్సవం, 9 గంటలకు శ్రీగాయత్రి మాత అమ్మవారికి పంచామృత అభిషేకం, 10:30 గంటలకు శ్రీలలిత సహస్రనామ పూర్వక సామూహిక కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు జరపనున్నారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించనున్నారు. అలాగే శ్రావణమాసంలో ప్రతి మంగళవారం మంగళగౌరి వ్రతం, ప్రతి శుక్రవారం వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గం

### ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి

**కారంపూడి, జూలై 24 ప్రభాతవార్త:** జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గమని ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కారంపూడిలోని సచివాలయం1లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శారదా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలకు కూడా



జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పరిష్కారం చూపుతున్నామన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటిలను ఏర్పాటు చేసి పార్టీ కార్యకర్తలే లబ్ధిపొందారు తప్ప సామాన్యులకు న్యాయం జరగలేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి 360 అర్జీలు అందగా వాటిని పరిష్కరించి లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ షేక్ షఫి, కోఆప్షన్ సభ్యుడు అంతరగడ్డ యేసోబు, ఎంపీటీసీలు ఆరిఫ్, బొమ్మిన అల్లయ్య, సచివాలయ కన్వీనర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి కసిన్యానాయక్, వీఆర్వో కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభలో కారంపూడి ఆర్యవైశ్యులకు పదవులు కేటాయింపు


**కారంపూడి, జూలై 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ, అనుబంధ సంస్థల్లో స్థానిక ఆర్యవైశ్యులకు పదవులు కేటాయించారు. పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సాధు ప్రతాప్, వాసవీ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ బిజినేపల్లి శరత్, ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు బవిరిశెట్టి రామారావు అధ్యక్షతన పదవుల కేటాయింపు జరిగింది. మండల



ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెలుగూరి శ్రీనివాసరావు, నగరేశ్వరస్వామి ధర్మకర్త మిత్తింటి సాంబశివరావు, వాసవీ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా ఉమా మహేశ్వరరావు, ట్రెజరర్ కొత్తమాసు రామ్మోహనరావు, వాసవీ దేవస్థానం అధ్యక్షుడు చీతిరాల వెంకటకోటేశ్వరరావులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ఆర్యవైశ్య విద్యా కమిటి చైర్మన్‌గా బవిరిశెట్టి రామారావు, యువజన సంఘం కార్యదర్శిగా ఆత్మకూరి శివరామకృష్ణ, ఈసీ మెంబర్‌గా చలవాది మాధవరావు, పబ్లిక్ రిలేషన్ కమిటి వైస్ చైర్మన్ ముచ్చర్ల రామకోటేశ్వరరావు, రాజకీయ కమిటి వైస్ చైర్మన్‌గా వెంకటనాగసుబ్రహ్మణ్యం, సంక్షేమ కమిటి వైస్ చైర్మన్‌గా సన్నిధి లక్ష్మీ వెంకట జగన్‌మోహన్‌రావు, ప్రచార కమిటి వైస్ చైర్మన్‌గా గుండా వెంకట ఉమామహేశ్వరరావు, వాణిజ్య విభాగం వైస్ చైర్మన్‌గా సూరె ఆంజనేయులు, వాసవీ సేవాదళ్ కమిటి కార్యదర్శిగా కాసుల చలమయ్య, ఉపాధ్యక్షునిగా సముద్రాల సాయి, జిల్లా యువజన సంఘం ఈసీ మెంబర్‌గా సూరె వెంకట నాగేశ్వరరావు, గజిబిల్లి సాయిచందులు నియమితులయ్యారు. అనంతరం వీరికి నియామక పత్రాలు అందించారు.

# పంట నమోదుపై అవగాహన

**దుర్గి, జులై 24, ప్రభాతవార్త :** పంట నమోదుపై తహశీల్దారు కార్యాలయంలో సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఈ క్రాఫ్ బుకింగ్‌పై గ్రామస్థాయి అధికారులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు రమేష్‌కుమార్, మండల వ్యవసాయ శాఖాధికారి అమీర్‌రెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులకు సిసి ఆర్‌సి కార్డులు అందించాలని కౌలు రైతులు సాగు చేసిన పంటలను ఖచ్చితంగా ఈ క్రాఫ్ బుకింగ్



చేయాలన్నారు. మండలంలోని ప్రతి రైతు తాను వేసిన పంట ఈ క్రాఫ్ బుకింగ్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో విఆర్వోలు, విఏఏ, విహెచ్‌ఏలు పాల్గొన్నారు.

# నాదెండ్ల బిసి కాలనీలో రూ49.50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ ప్రారంభం

### మంత్రి విడదల రజిని

**నాదెండ్ల, జూలై 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలోని బిసి కాలనీలో సోమవారం సాయంత్రం రూ49.50లక్షలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్, సిమెంట్ కాలువలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించారు. అదేవిధంగా సిడిపిఓ కార్యాలయంలో రూ 12లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు



గదులను మంత్రి ప్రారంభించారు. అనంతరం బిసి కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి 4.3 సంవత్సరాల కాలంలో జగనన్న చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రి వారికి వివరించారు. అదేవిధంగా బిసి కాలనీ వాసులకు అందించిన లబ్ధిని ముద్రించిన బుక్‌లెట్స్‌ను అందచేసి రానున్న కాలంలో జగనన్నకు సహాయ సహకారాలు అందించాలని కోరాఉ. ఈ కార్యక్రమంలో నాదెండ్ల జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, మారె ్కట్‌యార్డ్ చేర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, ఎంపిపి తలతోటి రాణి, మండల వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిఎం బోకే అందించిన జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా

**చిలకలూరిపేట, జూలై24, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా కృష్ణాయపాలెం వద్ద నూతనంగా పేదలకు నిర్మించనున్న ఇళ్లకు శంకుస్థాపనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమం త్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి బోకే అందచేసి జాన్‌సైదా స్వాగతం పలికారు.



# మంత్రి రజినికి తెలిసింది దోచుకోడం, దాచుకోవడమే

### : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జూలై24, ప్రభాతవార్త:** మంత్రి రజినికి తెలిసింది దోచుకోవడం, దాచుకోవడమేనని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం చిలకలూరిపేట మండలం పసుమర్రులో రక్షిత మంచినీటి పథకం, షాదీఖానా పనులపై సెల్ఫీ దిగి మంత్రి రజినికి సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేటను మంత్రి రజిని, ఆమె కుటుంబీకులు లూటి చేశారని ఆదాయ మార్గాలపై తప్ప ఓట్లేసిన ప్రజలపై ఇసుమంత శ్రద్ధ కూడా లేదని అన్నారు. దాదాపు 50 శాతం పూర్తయిన తాగునీటి పథకాన్ని కూడా అందుబాటులోకి తీసుకురాలేని దుస్థితిలో మంత్రి రజిని ఉన్నారని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. పసుమర్రులో రక్షిత మంచినీటి సరఫరాపథకం పునురుద్దరణ కోసం టిడిపి హయంలో రూ6 కోట్ల నాబార్డు నిధులతో పనులు ప్రారంభించామన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత 4.3ఏళ్లయినా పూర్తి చేయలేకపోయారని అన్నారు. 12 వేలమంది జనాభాకికి



ఉపయోగపడే తాగునీటి పథకాన్ని కూడా అందుబాటులోకి తీసుకురాలేదని మంత్రి సిగ్గుపడాలన్నారు. మంత్రి రజినికి తెలిసింది దోచుకోవడం, దాచుకోవడమేనని గుత్తేదారు కమీషన్ ఇవ్వలేదనే పనులు పూర్తి చేయడం లేదన్నారు. అస్తులు కూడబెట్టుకోవడంపై ఉన్న శ్రద్ధ ఓట్లేసిన ప్రజలపై లేదని 10శాతం శ్రద్ధ పెట్టినా 5శాతం పనులు పూర్తయ్యేవని ప్రత్తిపాటి అన్నారు. మొన్నటి వరకు ఆర్వోప్లాంట్‌ను కూడా నిరుపయోగంగా ఉంచి హడావుడిగా అందుబాటులోకి తెచ్చారన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక పసుమర్రులో రెండు ఎత్తిపోతల పథకాలను పాడుబెట్టారని, రైతులపై కక్షతోనే ఎత్తిపోతల పథకాలను మూలనపడేశారా అని ప్రశ్నించారు. టిడిపి హయంలో 1999-2004 మధ్య రూ 11 కోట్లతో 5 గ్రామాల పరిధిలో 6వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరిచ్చేందుకు ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకాలను పూర్తిచేసి రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో అనేక ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని, అన్నింటిని మూలనపడేలా చేశారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం రాగానే కమిటీలన్ని మార్చేశారని, ఎత్తిపోతల పథకాలను వాడుకలో ఉంచాలనే కనీస ఇంగితజ్ఞానం కూడా మంత్రి రజిని లేదన్నారు. ఎత్తిపోతల పథకాల ద్వారా నీరు అందివ్వలేనప్పుడు, మరమ్మత్తులు చేపట్టలేనప్పుడు కమిటీలను ఎందుకు మార్చారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పసుమర్రులో రెండు ఎత్తిపోతల పథకాలను పాడుబెట్టి రైతులకు తీవ్రనష్టం కలిగించారని ఆరోపించారు. పసుమర్రులో టిడిపి హయంలో రూ25లక్షలతో షాదీఖానా పనులు ప్రారంభించి శ్లాబు కూడా వేశామని ముసి ్లం మైనారిటీలపై కక్షతోనే 4.3ఏళ్లుగా షాదీఖానాను పూర్తి చేయలేదని ఆరోపించారు. చిలకలూరిపేటలో బారులన్నీ మంత్రి రజిని కుటుంబసభ్యుల ఆధీనంలోనే ఉన్నాయని, వారి ఆదాయం పెంచుకోవడానికి దుర్మార్గంగా పట్టణంలో ఉన్న మద్యం దుకాణాన్ని పసుమర్రుకు తరలించారని అన్నారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా డిగ్రీ కళాశాల, ఉన్నత పాఠశాల, 500మంది మహిళలు పనిచేస్తున్న కంపెనీ, ముస్లింలకు పవిత్రమైన ఈద్గా వద్ద మద్యం దుకాణం ఎర్పాటు చేశారని ప్రత్తిపాటి మండిపడ్డారు.

# గట్టినేని నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి

**నాదెండ్ల, జూలై24, ప్రభాతవార్త:** మండలంలోని ఎండుగుంపాలెం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త గట్టినేని నారాయణమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు గ్రామంలోని నారాయణమ్మ ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నారాయణమ్మ కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు నాదెండ్ల మండల అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, గట్టినేని రమేష్, గ్రామ అధ్యక్షులు నాగబాబు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బండారుపల్లి సత్యనారాయణకు జన్మదిన వేడుకలు

### పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జూలై24, ప్రభాతవార్త:** నాదెండ్ల మండల టిడిపి అధ ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలను టిడిపి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర ్వహించారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి, టిడిపి నాయకుల సమక్షంలో బండారుపల్లి సత్యనారాయ ణ కేక్ కట్‌చేశారు. బండారుపలి ్లకి పుష్పగుచ్ఛం అందించి ప్రత్తిపాటి తదితర టిడిపి నాయకులు శుభాకాంక్ష లు తెలిపారు. ఈ కార్య క్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి



సదాశివరావు, చిలకలూరిపేట, యడ్లపాడు మండలాల టిడిపి అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, కామినేని సాయిబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ అధ్యక్ష, కార్యదర్శులకు ఘన సత్కారం

**చిలకలూరిపేట, జూలై24, ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ అధ్యక్ష, కార్యదర్శులు నల్లపాటి రాజ్యలక్ష్మి, నార్నె జయలక్ష్మిలను గత సంవత్సరంలో చేసిన విస్తృత సేవలను గుర్తించి సోమవారం రోటరి కమ్యూనిటీ హాల్‌లో క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మణికంఠ అనే పేద విద్యార్థికి ఆపరేషన్ నిమిత్తం క్లబ్ మాజీ అధ్యక్షురాలు కరణం విజయలక్ష్మి ఆర్థిక సహకారంతో రూ 10వేలను క్లబ్ అధ్యక్షురాలు మారెళ్ల ఇందిర అందచేశారు. అదేవిధంగా ఇటీవల ఇన్నర్‌వీల్



జిల్లా 315 చైర్మన్‌గా పదవీ భాద్యతలు చేపట్టిన కోలా విజయలక్ష్మిని కూడా క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. క్లబ్ సభ్యురాలు పుప్పాల రమాదేవి, కె మహలక్ష్మి, బి లక్ష్మి, జి రత్న, కె విజయలక్ష్మి, పి విజయలక్ష్మిల పుట్టినరోజులను కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్‌లో నూతనంగా చేరిన సభ్యులకు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మారెళ్ల ఇందిర, రాయని హరితలు మొక్కలు అందచేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు తియ్యగూర రమాదేవి, పోతినేని పద్మ, కందిమళ్ల భారతి, జాష్టి ప్రమీల, సాదినేని పద్మ, ఎం పద్మ, రమాదేవి, పి లలిత, గట్టు సరోజని, కందిమళ్ల అంజనాదేవి, బచ్చు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత భోజనం

**చిలకలూరిపేట, జూలై24, ప్రభాతవార్త:** ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2మొబైల ్ అన్న క్యాంటిన్ల ద్వారా పట్టణంలోని గడియారస్థంభం సెంటర్, నరసరావుపేట సెంటర్ వద్ద పేదలకు, కార్మికులకు, యాచకులకు ఉచితంగా భోజనాన్ని గత 51రోజులుగా ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో



మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అందచేస్తున్నారు. సోమవారం 2 కా ్యంటిన్ల వద్ద 960మందికి ఉచితంగా భోజనాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దురా ్గరావు, బ్రహ ్మం, రమేష్, జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకరసింగ్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు తదితరులు స్వచ్ఛందంగా సేవలు అందించారు.

# నామినేషన్ వర్క్‌ద్వారా రూ 2.70 కోట్లు డ్రాచేసి ఏం చేశారు

### : చైర్మన్‌ను ప్రశ్నించిన షేక్ జమాల్ భాషా

**చిలకలూరిపేట, జూలై24, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలో గత 2 సంవత్సరాల కాలంలో నామినేషన్ పద్దతిలో ఒక్కొక్క పని లక్షరూపాయిల వంతున మొత్తం 270 పనులు రికార్డులో చేసినట్లు, వాటి మొత్తానికి 2.70 కోట్లు డ్రా చేసినట్లు ఆర్‌టిఐ యాక్ట్ ద్వారా సమాచారం సేకరించినట్లు మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకుడు షేక్ జమాల్ భాషా సోమవారం విలేకరులకు తెలిపారు. ఆ డబ్బులను ఏం చేశారని చైర్మన్‌ను ప్రశ్నించారు. ఆ డబ్బును ప్రస్తుత చైర్మన్, అధికారులు దోచుకొని దాచుకున్నారని ఆయన ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికలు జరిగినప్పుడు ప్రస్తుత చైర్మన్‌గా ఉన్న రఫాని మున్సిపాలిటికి రూ15 లక్షలు పన్ను బకాయి ఉన్నారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ మొత్తానికి ప్రజలకు లెక్కలు చెప్పాలని జమాల్‌భాషా డిమాండ్ చేశారు.

# నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత భోజనం

**చిలకలూరిపేటటౌన్, జూలై24, ప్రభాతవార్త:** నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భాష్యం ప్రవీణ్ ఆర్థిక సహకారంతో పట ్టణంలోని 2 ఉచిత అన్నక్యాంటిన్ల ద్వారా పేదలకు, కార్మికులకు, యాచకులకు ఉచిత భోజనాన్ని అందిస్తున్నారు. పట్టణంలోని కళామందిర్ సెంటర్, రైతుబజారు ఎదురుగా ఉన్న 2 అన్న కా ్యంటిన్ల ద్వారా సోమవారం ఉచిత భోజనాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గొట్టిపాటి రామారావు,



ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, షేక్ అబ్దుల్ మజీద్, హరిబాబు, కె సదాశివరావు, మండవ శ్రీనివాసరావు, దగ్గుమల్లి కోటేశ్వరరావు, పొన్నం రామాంజనేయులు, చుండి సురేష్, కె వసంత్, గాలం కోటేశ్వరరావు, కె రమేష్, షేక్ ఆబు, పరమేశ్వరరావు, జి శివదుర్గారావు, వెంకటేశ్వర్లు తదితరులు తమ సేవలు అందించారు.

# ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా : తహశీల్దార్

**యడ్లపాడు, జులై 24, ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించుతుందని, కావున ప్రతి వాలంటీరు విధిగా




లబ్దిదారులను గుర్తించి వారి అవసరాలను సత్వరమే పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటారని, తదుపరి జరిగే సమావేశాలలో ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్స్ అందజేయ బడుతాయని తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉన్న వ గ్రామంలో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో అయన ప్రసంగించారు. ఈ సందర్భంగా వివరిస్తూ అర్హులై ఉండి ఏ కారణంతోనైనా ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ఈ జగనన్న సురక్ష ద్వారా ఇంటింటిని జల్లెడ పడుతున్నామని, తద్వారా వారికి లబ్ది చేకూర్చడంతో పాటు వారికి ఇంకాఏమైనా సర్టిఫికెట్లు అంటే జనన, మరణ, కుల, సీసీఆర్సీ, రేషన్ కార్డు డివిజన్, హౌస్ హోల్డ్ డివిజన్, ఇన్‌కమ్ మొదలైన 11రకాల ధృవీకరణ పత్రాలు సర్వీస్ ఫీజ్ లేకుండా వాటిని ఉచితంగా అందించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో జరిగిన దాడులకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి


**నరసరావుపేట, జూలై 24 ప్రభాతవార్త :** మణిపూర్‌లో జరిగిన మారణ హోమానికి నిరసనగా జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో సోమవారం ఆందోళన జరిగింది. ఏఐవైఎఫ్, ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ నాయకులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మోడీ, అమిత్‌షా డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఏ రాజ్యాంగం ప్రకారం మోడీ, అమిత్‌షాలు ఎన్నికయ్యారో అదే రాజ్యాంగానికి వారు తూట్లు పొడుస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో బిజెపి ఇంటికి వెళ్తుందన్నారు. వివిధ రాష్ట్రాలలో మతాలు, కులాల మధ్య ఉన్న ఘర్షణలను తగ్గించాల్సిన కేంద్ర ప్రభుత్వం వాటిని మరింతగా రెచ్చగొడుతుందన్నారు. దాడులను ఎందుకు ప్రధాని ఖండించడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాగర్‌బాబు, నిర్మలా, కాసా రాంబాబు, వైదన వెంకట్, మార్క్, ఆనంద్, శశి, దేవి తదితరులు పాల్గొన్నారు.

# పోలేపల్లిలో జగనన్న సురక్ష

**దుర్గి, జులై 24, ప్రభాతవార్త :** పోలేపల్లిలో సోమవారం జగనన్న సురక్ష గ్రామసభ జరిగింది. పలు రకాల ధృవీకరణ పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగనన ్న సురక్ష పథకం పేదలకు రక్షణ కవచం లాంటిదని, ఈ పథకం వలన ప్రజల సమస్యలు సత్వర పరిష్కారం అవుతున్నాయన్నారు. సామాన్యుడి సమస్య పరిషా ్కరానికి జగనన్న సురక్ష కార్యక్రమం అద్భుతమైన ఫలితాలను ఇస్తుందన్నారు. గత నెలరోజులుగా జరుగుతున్న జగనన్న సురక్ష గ్రామసభలు సోమవారం పోలేపల్లి గ్రామసభతో ముగిశాయి. ఈ గ్రామసభలు ఎంతో అద్భుతమైన ఫలితాలను ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు రమేష్‌కుమార్, ఎంపిడిఓ సమతావాణి, ఎవో అమీర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ దేశం శ్రీనివాసరెడ్డి, దేశం అంజిరెడ్డి, వెంకటరెడ్డి, పలుశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులను అక్రమంగా అరెస్టు చేయటం పోలీసులకు తగదు

**రేపల్లే, జులై 24, ప్రభాతవార్త :** కృష్ణాయపాలెంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గృహనిర్మాణ పనులు చేపడుతున్న సందర్భంగా అక్రమంగా జనసేన నాయకులను అరెస్టు చేయడం తగదని పట్టణ జనసేన నాయకులు రాచంశెట్టి మహేష్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జనసేన నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాజధాని కోసం రైతులు ఇచ్చిన భూములలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి గృహనిర్మాణ కార్యక్రమాన్ని




ఈ శంఖుస్థాపన చేయటం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి తగదన్నారు. ప్రజలను గొర్రెలను చేస్తూ మభ్యపెట్టేందుకు కోర్టు పరిధిలోని రాజధాని భూముల అంశాన్ని లెక్కచేయకుండా భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయకుండా రాజధాని కోసం రైతులు ఇచ్చిన భూములను అక్రమంగా ఇండ్ల స్థలాల పంపిణీ, గృహనిర్మాణం చేపడుతూ జనసేన నాయకులను గుంటూరు జిల్లాలో గాదె వెంకటేశ్వరరావును, మా నాయకులను అరెస్టు చేయటం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. అరెస్టు అయిన వారిలో మండల అధ్యక్షులు జానకయ్య, నాయకులు బత్తుల మల్లి, పరిశా పవన్ కళ్యాణ్, దేవగిరి శంకర్, కోటా వెంకట్, చందు తదితరులు ఉన్నారు.

# జీరో ఎఫ్ఐఆర్‌తో మణిపూర్ పోలీసులకు కొత్త చిక్కులు



## దర్యాప్తు చేయాలంటే భయం భయం

**న్యూఢిల్లీ, జూలై24:** గత కొన్ని నెలలుగా ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అల్లర్ల కుంపటి మండుతూనే ఉంది. ఈ క్రమంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దేశ అత్యున్నత న్యాయస్థానమే దీనిని సుమోటోగా తీసుకుని విచారించింది. మరోవైపు ఇప్పటివరకు మొత్తం 7గురు మహిళలపై లైంగికదాడి జరిగినట్లు అక్కడి వర్గాలు చెబుతున్నాయి.కాగా వివిధ నేరాలపై ఆ రాష్ట్రంలో నమోదైన జీరో ఎఫ్ఐఆర్‌లు అక్కడి పోలీసులకు కొత్త చిక్కులు తెచ్చిపెడుతున్నాయి. ఇప్పటి వరకు దాదాపు 6000కు పైగా జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు అక్కడి పోలీసు అధికారులు చెబుతున్నారు. వీటిని దర్యాప్తు చేసేందుకు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు పంపాల్సి ఉండగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులతో తీవ్ర జాప్యం ఏర్పడుతోందని అంటున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే నమోదు చేసుకుంటారు. దాన్ని ఫస్ట్ ఇన్వెస్టిగేషన్ రిపోర్ట్ అంటారు. ఇది నేరం ఎక్కడ జరిగితే ఆ ప్రాంతానికి సంబంధించిన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. ఆ తరువాత ఆ స్టేషన్ అధికారులే ఆ కేసును సంబంధిత పోలీస్ స్టేషన్‌కి బదలీ చేస్తారు. నిర్భయ కేసు తరువాత వచ్చిన అనేక చట్టపరమైన మార్పుల్లో ఇదొకటి. జస్టిస్ వర్మ కమిటీ నివేదిక ఆధారంగా క్రిమినల్ లా సవరణ చట్టం 2013లో ఈ జీరో ఎఫ్ఐఆర్ ప్రక్రియను ప్రవేశపెట్టారు. మణిపూర్ అల్లర్లలో దాదాపు 50 వేల మంది నిరాశ్రయులైనట్లు అంచనా. దీంతో తమకు జరిగిన అన్యాయంపై వారంతా వివిధ పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్నారు. వాటిని పరిశీలించిన అధికారులు సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు కేసును బదలీ చేయాల్సి ఉంటుంది. ఇటీవల కుకీ తెగకు చెందిన ముగ్గురు మహిళలను మైతేయ్ వర్గానికి చెందిన కొందరు లైంగికంగా వేధించారు. ఈ ఘటన మైతేయ్ తెగ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న తౌబాల్ జిల్లాలో చోటు చేసుకుంది. దీంతో అక్కడ కేసు నమోదు చేసేందుకు భయపడిన కుకీ తెగకు చెందిన బాధితులు సైకిల్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాదాపు నెల రోజుల తర్వాత కేసును సంబంధిత పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఇదే తరహా ఘటన ఇంఫాల్‌లోను చోటు చేసుకోగా సైకుల్ పోలీస్‌స్టేషన్‌లోనే ఎఫ్ఐఆర్ నమోదైంది. కేవలం ఈ ఒక్క పోలీస్ స్టేషన్‌లోనే 202 జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు పోలీసులు చెబుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న పోలీస్‌స్టేషన్‌లో ఆయా తెగల ప్రజలు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నారు. స్థానికంగా ఫిర్యాదు చేసేందుకు వెళితే అక్కడ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న తెగవారు అడ్డుకోవడమే దీనికి కారణమని తెలుస్తోంది. దీంతో తమ తెగ ఎక్కువగా నివసిస్తున్న ప్రాంత పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లో జీరో ఎఫ్ఐఆర్‌లను నమోదుచేస్తున్నారు. మరావద్పూర్ పోలీస్‌స్టేషన్‌లో 1,700 జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాజధాని ఇంఫాల్ పరిసర ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లలోనే అత్యధికంగా జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు సమాచారం. వీటిలో ఎక్కువ ఎఫ్ఐఆర్‌లు మైతేయ్ తెగకు చెందిన వారే దాఖలు చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసులపై దర్యాప్తు చేయడం పోలీసులకు ఓ సవాలుగా మారుతోంది. ఈ రెండు తెగలకు చెందిన వారిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను విచారించేందుకు పోలీసులు కూడా వెనకడుగు వేస్తున్నారు. దర్యాప్తు కోసం వారి ఇళ్లకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఒక తెగకు చెందిన పోలీసులు వస్తేనే వాళ్లు కూడా అనుమతిస్తున్నారు. లేదంటే దాడికి దిగుతున్నారు. దీంతో ఎఫ్ఐఆర్‌లో పేరు ఉన్న వారిని ఫోన్ ద్వారా కాంటాక్ట్ చేసి స్టేషన్ రప్పించి మాట్లాడుతున్నారు. దీంతో దర్యాప్తులో తీవ్ర జాప్యం ఏర్పడుతోందని పోలీసు అధికారులు చెబుతున్నారు. మరోవైపు నెలలు గడుస్తున్నా రాష్ట్రంలోని పరిస్థితుల్లో ఏ మాత్రం మార్పు రావడం లేదు. ఎప్పుడోకచోట ఘర్షణలు, అందోళనలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో వారిని అదుపు చేసి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా చూసేందుకే సమయం సరిపోతోందని, జీరో ఎఫ్ఐఆర్‌లపై దర్యాప్తు చేసేందుకు సమయం సరిపోవడం లేదని పోలీసులు చెబుతున్నారు.

# సూడాన్ విమానాశ్రయం వద్ద కూలిన విమానం

## నలుగురు సైనిక సిబ్బంది సహా 9 మంది మృత్యువాత

**ఖర్తోమ్(సూడాన్), జులై 24:** పోర్టు సూడాన్ విమానాశ్రయం వద్ద విమానం కూలిపోయింది. ఈ ప్రమాదంలో నలుగురు సైనిక సిబ్బందిసహా తొమ్మిది మంది మరణించినట్లు సైన్యం తెలిపింది. ఆదివారం నాటికి సూడాన్ సైన్యానికి, పారా మిలిటరీకి మధ్య కొనసాగుతున్న యుద్ధం 100వ రోజుకు చేరుకుంది. విమానంలో తలెత్తిన సాంకేతిక కారణంగా వల్ల పోర్టు సూడాన్ విమా నాశ్రయంలో ప్రయాణికులతో వెళుతోన్న అంటోనోవ్ విమానం సోమవారం కూలిపోయిన ప్రమాదంలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని, వీరిలో నలుగురు సైనిక సిబ్బంది కూడా ఉన్నారని సూడానీస్ సైన్యం ఆన్‌లైన్‌లో పోస్టు చేసింది. ఈ ప్రమాదంలో ఒక శిశువు మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడని సైన్యం తెలిపింది. సూడాన్ సైన్యం, పారా మిలిటరీకి చెందిన రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య గత ఏప్రిల్ 15న యుద్ధం మొదలైందని, ఆ రోజు డార్ఫుర్ ప్రాంతంలో రాకెట్ల దాడిలో కనీసం 16 మంది మృత్యువాత పడ్డారని అల్‌జజీరా పేర్కొన్నది. ఈ యుద్ధం దక్షిణ దార్ఫుర్‌లోని న్యాలా రాజధాని వద్ద మొదలైందని స్థానిక లాయర్ల సంఘం తెలిపింది. అంతేకాకుండా.. ఈ యుద్ధంలో స్నిపర్స్ పశ్చిమ డార్ఫుర్ ప్రజలను,చాద్‌కు సమీపంలోని రాజధాని ఎల్-జెనెయినాను లక్ష్యంగా చేసుకున్నారు. దాంతో భీతావహులైన వేలాది మంది ప్రజలు సరిహద్దుల గుండా పారిపోతున్నారని అల్‌జజీరా



తెలిపింది. పశ్చిమ డార్ఫుర్ ప్రాంతం నుంచి వేలాది మంది ప్రజలు సరిహద్దులకు సమీపంలో ఉన్న చాద్‌లోకి పారిపోతూనే ఉన్నారు. అయితే చాద్‌కు చేరుకున్న శరణార్థులతో ఘర్షణ చోటుచేకుని పెద్ద ఎత్తున హింస పెరగడాన్ని తాము గమనించామని డార్ఫుర్ బార్ అసోసియేషన్ పేర్కొన్నది. సూడానీస్ నగరమైన ఓమ్ దుర్మాన్‌లో నివాస ప్రాంతంలో జరిగిన వైమానిక దాడుల్లో డజన్ల కొద్దీ మరిణించారని, దాంతో సూడాన్ యుద్ధం అంచున ఉన్నట్లయిం దని రెండు వారాల క్రితం ఐక్యరాజ్య సమితి హెచ్చరించిందని సిఎన్ఎన్ తెలిపింది. అలాగే ఈ నెల 8న జరిగిన వైమానిక దాడిలో 22 మంది ప్రాణాలు కోల్పోగా చాలా మంది గాయపడ్డారని దేశ ఆరోగ్యమంత్రిత్వ శాఖ తెలిపారు. దేశంలో సూడాన్ సైన్యానికి ప్రత్యర్థి సైనిక దళాలకు మధ్య అంతర్గత పోరు నెలల తరబడి కొనసాగుతున్నది. రాజధాని నగరం ఖర్తోమ్ తర్వాత ఉన్న ఓమ్ దూర్మాన్‌లోని నివాస ప్రాంతాలపై చోటుచేసుకున్న దాడి కారణంగా లెక్కలేనంత మంది గాయపడ్డారని దేశ ఆరోగ్యమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలియజేసింది. సౌదీ అరేబియాలో బుర్హాన్, దాగ్లో ప్రతినిధుల మధ్య సంధి విషయమై చర్చలు కొనసాగుతున్నాయి. అయితే సంధి విషయమై తమకు ఎటువంటి సమాచారం లేదని సూడాన్ ప్రభుత్వం తోసిపుచ్చింది.

# అమెరికా నౌకాదళానికి మొదటి మహిళా చీఫ్

**వాషింగ్టన్, జులై 24:** అమెరికా నావికా దళానికి నూతన అధిపతిగా అధ్యక్షుడు జో బైడెన్ లీసా ఫ్రాంచెట్టి పేరును ప్రతిపాదించారు. ఒకవేళ యుఎస్ సెనేట్ గనుక బైడెన్ ప్రతిపాదనను సమర్థిస్తే, అడ్మిరల్ లీసా ఫ్రాంచెట్టి అమెరికా నావికా దళాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటి మహిళగా చరిత్ర సృష్టిస్తారు. జో బైడెన్ ప్రతిపాదన అయితే చేశారు కానీ అందుకు యుఎస్ సెనేట్ ఆమోదించాల్సిన అవసరముంది. అధికార యంత్రాంగాన్ని నియమించడంలో అమెరికా కాంగ్రెస్‌కు భారత పార్లమెంటు కంటే విశేష అధికారాలుంటాయి. కాకపోతే ఈ ప్రతిపాదనకు రిపబ్లికన్లు కూడా మద్దతు తెలపాల్సి ఉంటుంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాట్లాడుతూ, లీసా



లీసా ఫ్రాంచెట్టి

ఫ్రాంచెట్టి గత 38సంవత్సరాలుగా ఆమె స్వీకరించిన ప్రతి పదవికి వన్నె తీసుకొస్తూ అమెరికా నావికా దళానికి విశేష సేవలందించారు. ప్రస్తుతం ఆమె అమెరికా నావికా దళానికి వైస్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. లీసా అమెరికా నౌకాదళంలో ఫోర్‌స్టార్ అడ్మిరల్‌గా నియమించబడిన రెండో అధికారి.

ఒకవేళ ఆమె నియామకంపై సెనెట్లో గ్రీన్ సిగ్నల్ వస్తే అమెరికా నావీకి చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన తొట్టతొలి మహిళగా నిలు స్తారన్నారు. రిపబ్లికన్లకు అమెరికా నౌకాదళం పేరు ప్రఖ్యాతలు గురించి, దాని సామర్థ్యం గురించి పరిజ్ఞానం ఉందనే అనుకుంటున్నాను. దేశఖ్యాతిని మరింతగా ఇనుమడింపజేసే విధంగా తొలి మహిళా అడ్మిరల్ నిర్ణయాన్ని వారు ఆమోదిస్తారని అనుకుంటున్నానని అన్నారు.

# జ్ఞానవాపి మసీదులో సర్వేపై 26 దాకా 'సుప్రీం'స్టే

**న్యూఢిల్లీ, జులై 24:** కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలోని జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వే వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు వెలువరించింది. వారణాసి కోర్టు ఇచ్చిన ఈ సర్వే ఆదేశాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. రెండు రోజుల పాటు అంటే జులై 26 సాయంత్రం 5 గంటల వరకు మసీదు ప్రాంగణంలో ఎలాంటి సర్వే చేపట్టరాదని ఆదేశించింది. జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని వారణాసి కోర్టు గత వారం కీలక తీర్పు వెలువరించింది. కోర్టు ఆదేశాల మేరకు భారత పురావస్తు విభాగ అధికారుల బృందం సోమవారం సర్వే ప్రారంభించింది. అయితే దీన్ని వ్యతిరేకిస్తూ మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వారణాసి కోర్టు సర్వే ఆదేశాలపై స్టే విధించాలని కోరింది. ఈ పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది.

ఈ సందర్భంగా ధర్మాసనం విచారణ జరుపుతూ సర్వే సమయంలో మసీదు ప్రాంగణంలో పురావస్తు అధికారులు తవ్వకాలు చేపడతారా? అని కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనికి కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, ఒక్క ఇటుకనూ తొలగించట్లేదు. అలాంటి ప్రణాళిక కూడా లేదు. ప్రస్తుతానికి అక్కడకేవలం కొలతలు, ఫొటోగ్రఫీ, రాడార్ ప్రక్రియ మాత్రమే కొనసాగుతోంది. ఇది మసీదు నిర్మాణాలపై ఎలాంటి ప్రభావం చూపించదు' అని కోర్టుకు తెలిపారు. మసీదు



ప్రాంగణంలో నిర్మాణాల తొలగింపు లేదా తవ్వకాలు చేపట్టట్లేదని ఎస్‌జి పేర్కొన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న సిజెఐ ధర్మాసనం, సర్వేపై స్టే విధించింది. జులై 26 వరకు మసీదు ప్రాంగణంలో ఎలాంటి శాస్త్రీయ సర్వే చేపట్టరాదని స్పష్టం చేసింది. వారణాసి కోర్టు ఆదేశాలపై మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతినిచ్చింది. మొగల్ కాలంలో హిందూ ఆలయ స్థానంలో ఈ మసీదు నిర్మితమైందని, ఈ విషయాన్ని సర్వే నిర్వహించి నిర్ధారించాలని కోరుతూ నలుగురు హిందూ మహిళలు పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన వారణాసి కోర్టు, మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని కీలక తీర్పు వెలువరించింది. అయితే సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీల్ చేసిన వజూఖానా ప్రాంతాన్ని మినహాయించి మసీదు ప్రాంగణమంతా కార్బన్ డేటింగ్, ఇతరపద్ధతుల ద్వారా శాస్త్రీయ సర్వే నిర్వహించాలని భారత పురావస్తు విభాగాన్ని ఆదేశించింది.

# కిమ్‌ను అదుపు చేసేందుకు మరో అణు జలాంతర్గామి రాక!

**సియోల్, జులై 24:** రోజుల వ్యవధిలోనే అమెరికాకు చెందిన రెండో అణుశక్తి జలాంతర్గామి దక్షిణ కొరియాలో లంగరేసింది. లాస్ ఏంజెల్స్ శ్రేణికి చెందిన యుఎస్ఎస్ అన్నాపోలిస్ జలాంతర్గామి జిజు ద్వీపంలో ఆగింది. ఉత్తరకొరియా క్రూయిజ్ క్షిపణి ప్రయోగాలు నిర్వహించిన కొన్ని గంటల్లోనే అమెరికా అణు జలాంతర్గామి ప్రత్యక్షం కావడం విశేషం. శత్రువుల నౌకలు, జలాంతర్గాములను ధ్వంసం చేయడానికి అమెరికా ఈ సబ్‌మెరైన్‌ను వాడుతుంది. యుఎస్ఎస్ అన్నాపోలీస్‌లో ఓ న్యూక్లియర్ రియాక్టర్ కూడా ఉంది. తాజాగా జిజు ద్వీపం నుంచి ఈ సబ్‌మెరైన్‌కు అవసరమైన నిత్యావసరాలను సేకరిస్తోంది. కానీ ఉత్తరకొరియా మాత్రం అమెరికా నౌకాదళం దక్షిణి కొరిచాకు శిక్షణ ఇస్తోందని, అందుకే ఈ జలాంతర్గామి వచ్చిందని అనుమానిస్తోంది. వారం క్రితం అమెరికా అణు క్షిపణులను ప్రయోగించే సామర్థ్యమున్న జలాంతర్గామి యుఎస్ఎస్ కెంటకీ, బుసాన్ రేవుకు వచ్చిన విషయం విదితమే. ఈ పరిణాం ఇక్కడ ఉద్రిక్తతను మరింత పెంచింది. ఈ అంశమే తాము దక్షిణ కొరియాపై అణుదాడి చేయడానికి కారణం కావచ్చని ఉత్తరకొరియా రక్షణ మంత్రి హెచ్చరికలు జారీచేశారు. 1980ల తర్వాత ఒక ఎస్ఎస్‌బిఎన్ ఆ ప్రాంతానికి రావడం ఇదే తొలిసారి. ఓ అమెరికా సబ్ మెరైన్ దక్షిణ కొరియా జాలాల్లోకి గత వారం వచ్చింది. ఇది జరిగిన వారంలోపే మరో అణుశక్తి జలాంతర్గామి రావడం విశేషం. ఉత్తరకొరియాలోకి చొరబడి అక్కడి దళాలకు దొరికిపోయిన అమెరికా సైనికుడు ట్రావిస్ కింగ్ అప్పగింతపై చర్చలు మొదలయ్యాయి. యునైటెడ్‌నేషనల్స్ కమాండ్, ఉత్తరకొరియా ఈ చర్చలు చేపట్టాయి. ఈ విషయాన్ని



అమెరికా నేతృత్వంలోని మల్టీనేషనల్ కమాండ్ వెల్లడించింది. కొరియా యుద్ధం సందర్భంగా ఏర్పాటుచేసిన వ్యవస్థ ద్వారా ఈ చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది. తాము సైనికుడి భద్రతపై ఆందోళన చెందుతున్నట్లు అమెరికా పేర్కొంది.

# అర్ధరాత్రి భార్య, మేనల్లుడిని చంపి..

## గన్‌తో కాల్చుకున్న ఎసిపి




**పుణె, జులై 24:** మహారాష్ట్రలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఓ పోలీస్ అధికారి తన భార్య, మేనల్లుడిని సర్వీస్ రివాల్వర్‌తో కాల్చి, అనంతరం తనను తాను కాల్చుకుని చనిపో యాడు. ఈ ఘటన పుణెలో చోటు చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. వివరాల్లో వెళితే, అమరావతి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ భరత్ గైక్వాడ్ తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకున్నారు. అంతకంటే ముందు తన భార్య మోని(44), మేనల్లుడు దీపక్(35)లను తుపాకీతో కాల్చి చంపాడు.

సోమవారం తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. అయితే గైక్వాడ్ భార్య తన ఇద్దరు పిల్లలతో కలిసి పుణెలో ఉంటున్నారు. గైక్వాడ్ అమరావతి ఎసిపిగా విధులు నిర్వహించి ఇంటికి వచ్చిన తర్వాతే ఇలా జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. మరోవైపు ఈ ఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించి, ఆ ముగ్గురినీ జూపిటర్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వారు చనిపోయి నట్లు వైద్యులు తెలిపారు. కాగా కాల్పులపై కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# కెనడాలో భారతీయ విద్యార్థిపై దాడి..చికిత్స పొందుతూ మృతి

**టొరంటో, జులై 24:** కెనడాలో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో ఓ భారతీయ విద్యార్థి మృతి చెందాడు. గుర్‌విందర్ నాథ్ (24) ఒంటారియో ప్రావిన్స్‌లో పిజ్జా డెలివరీబాయ్‌గా పని చేస్తున్నాడు. జులై 9న మిస్సిసాగా ప్రాంత్రంలో పిజ్జా డెలివరీ చేసేందుకు వెళ్లిన గుర్‌విందర్‌పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి, అతడి వాహనాన్ని దొంగిలించారని పలు సంస్థలు తెలిపాయి. ఈ దాడిలో గుర్‌విందర్ తల, శరీర భాగాల్లో తీవ్ర గాయాలు కావడంతో అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ జులై 14న మృతి చెందినట్లు టొరంటోలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం తెలిపింది. 'గుర్‌విందర్ మృతి ఎంతో బాధాకరం. అతడి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాం' అని టొరంటోలోని భారత కాన్సులేట్ జనరల్ సిద్ధార్థ్ నాథ్ ప్రకటించారు. గుర్‌విందర్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు స్థానిక పోలీస్



అధికారి ఫిల్ కింగ్ తెలిపారు. 'గుర్‌విందర్ నుంచి వాహనాన్ని దొంగిలిం చాలనే ప్రణాళికతోనే నిందితులు పిజ్జా ఆర్డర్ చేసి నట్లు విచారణలో వెల్లడైంది. దాడి అనంతరం నింది తుల్లో ఒక వ్యక్తి గుర్‌విందర్ వాహనాన్ని తీసుకుని అక్కడినుంచి పరారైనట్లు గుర్తించాం. దాడి జరిగిన ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో నిందితుడు వాహనాన్ని విడిచి వెళ్లాడు. ప్రస్తుతం వాహనాన్ని ఫోరెన్సిక్ పరీక్షల కోసం పంపించాం. నిందితుల్ని త్వరలోనే పట్టుకుంటాం' అని ఫిల్ కింగ్ తెలిపారు. జులై 27న గుర్‌విందర్ మృతదేహాన్ని భారత్‌కు తరలించనున్నారు. ప్రస్తుతం చివరి సెమిస్టర్ పరీక్షల కోసం గుర్‌విందర్ కెనడాలో ఉన్నాడని, చదువు పూర్తి కాగానే సొంతంగా పిజ్జా ఔట్‌లెట్ ఓపెన్ చేయాలని కలలు ఉన్నాడని, అంతలోనే ఇలా జరగడం ఎంతో బాధాకరమని అతడి స్నేహితులు తెలిపారు. గుర్‌విందర్‌పై దాడిని ఖండిస్తూ, అతడికి నివాళిగా సుమారు 200 మంది భారతీయ విద్యార్థులు మిస్సిసాగాలో క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహించారు.

# రష్యా ఆక్రమణ నుంచి సగం భూభాగానికి విముక్తి: అమెరికా విదేశాంగ మంత్రి


**వాషింగ్టన్, జులై 24:** యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఉక్రెయిన్‌లోని చాలా భూభాగాన్ని రష్యా ఆక్రమించుకొంది. అయితే రష్యా ఆధీనంలో ఉన్న సగం భూభాగాన్ని ఉక్రెయిన్ తిరిగి సొంతం చేసుకున్నట్లు అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ వెల్లడించారు. ఓ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. 'ఉక్రెయిన్ నుంచి రష్యా ఇప్పటి వరకు ఆక్రమించిన సగం భూభాగాన్ని విడిపించుకోగలిగింది. ఆ భూభాగాన్ని తిరిగి దక్కించుకునేందుకు ఉక్రెయిన్ ఎంతో శ్రమించింది. ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఈ ఎదురుదాడి ఇలానే కొనసాగుతుంది. ఇది రోజులు, వారాల్లో ముగిసేది కాదు. చాలా నెలల పాటు కొనసాగవచ్చు. ఉక్రెయిన్ దక్షిణాన ఉన్న కొన్ని గ్రామాలతో పాటు తూర్పున శిథిలమైన బఖ్ముత్ నగరం చుట్టూ ఉన్న భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది' అని అన్నారు. అమెరికా తయారు చేసిన ఎఫ్-16 యుద్ధ విమానాలను ఉక్రెయిన్ పొందుతుందా? అని అడిగిన ప్రశ్నకు ఆంటోనీ స్పందిస్తూ ఎఫ్-16 యుద్ధ విమానాలు ఉక్రెయిన్‌కు అందుతాయని నమ్ముతున్నాను.



కానీ అవి చేరే లోపు వారి పైలట్లు సరైన శిక్షణ పొంది, వాటిని సమర్థంగా వినియోగించుకోవడానికి సిద్ధంకావడం ముఖ్యం' అని తెలిపారు. ఆగస్టులో 11 దేశాల సంకీర్ణ కూటమి ఉక్రెయిన్ పైలట్‌లకు డెన్మార్క్‌లో ఎఫ్-16 యుద్ధ విమానాలను నడిపేందుకు శిక్షణ ఇవ్వనుంది. రొమేనియాలో కూడా ఈ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఎఫ్-16 యుద్ధ విమానాల కోసం ఉక్రెయిన్ చాలా కాలం గా అమెరికాకు విజ్ఞప్తి చేస్తోంది. అయితే గత నెలలో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవన్ తుది నిర్ణయం తీసుకోలేదు. యుద్ధ విమానాల పంపిణీ, శిక్షణకు కనీసం 18 నెలల సమయం పడుతుందని అమెరికా అధికారులు అంచనా వేశారు.

# ఇండోనేసియాలో ఘోర ప్రమాదం

## పడవ బోల్తా పడి 15 మంది దుర్మరణం



**జకార్తా, జులై24:** ఇండోనేషియాలోని సులవెసి ద్వీపంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. సామర్థ్యాన్ని మించి ప్రయాణికులను ఎక్కించడంతో ఓ పడవ బోల్తా పడింది. ఈ ఘటనలో 15 మంది దుర్మరణం చెందారు. ఈ బోటు ఆగ్నేయ సులవెసి ప్రావిన్స్‌లో లాంటో గ్రామం నుంచి మరో గ్రామానికి వెళుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. చెక్కతో చేసిన ఈ బోటులో కేవలం 20 మంది ప్రయాణికులు మాత్రమే వెళ్లగలరు. కానీ బోటు నిర్వాహకులు దాదాపు 50 మంది వరకు ప్రయాణికులను ఎక్కించినట్లు అధికారులు తెలిపారు. దీంతో బయల్దేరిన కాసేపటికే పడవ బోల్తా పడింది. సమాచారమందుకున్న రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో 15 మంది మృతదేహాలను గుర్తించారు. నీటిలో పడిపోయిన ఆరుగురిని సహాయక సిబ్బంది కాపాడగా మరో 27 మంది ఈదుకుంటూ బయటకు రాగలిగారు. ఇండోనేషియా 17 వేలకు పైగా దీవుల సముదాయం. ఇక్కడ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లడానికి ఫెర్రీలు, పడవలనే ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే భద్రతా ప్రమాణాలు సరిగా పాటించకపోవడం, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటి కారణాలతో తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతుంటాయి. 2018లోసామర్థ్యానికి మించి ఓ పడవలో 200 మంది ప్రయాణించడంతో అది బోల్తా పడింది. ఆ ఘటనలో 167 మంది ప్రాణాలు కోల్పోయారు.

# ఆర్ఆర్‌టిఎస్‌కు రూ.415 కోట్లు ఇవ్వాల్సిందే: ఢిల్లీ సర్కార్‌కు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, జులై 24:** రీజనల్ రాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ (ఆర్ఆర్‌టిఎస్)కు రెండు నెలల్లో రూ. 415 కోట్లు చెల్లించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. ఆమ్ ఆద్మీ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం గత మూడేళ్లలో ప్రకటనల కోసం రూ.1000 కోట్లు ఖర్చు చేయగలిగినప్పుడు తప్పనిసరిగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సైతం నిధులు సమకూర్చవచ్చు అంటూ జస్టిస్ ఎస్‌కె కౌల్, జస్టిస్ సుధాన్షు ధులియా ధర్మాసనం మందలించింది. గత విచారణలో అయితే ఆర్ఆర్‌టిఎస్ ప్రాజెక్టు కోసం నిధులను ఖర్చుచేయలేమని ఢిల్లీ ప్రభుత్వం గతంలో సుప్రీంకోర్టుకు తెలిపింది. దీంతో ధర్మాసనం గత



మూడేళ్లలో చేసిన ప్రకటనల జారీ కోసం చేసిన ఖర్చులకు సంబంధించిన వివరాలను రెండువారాల్లోగా ఇవ్వాలని గతంలో ఆప్ సర్కార్‌ను సుప్రీం కోర్టు ఆదేశించింది. రీజనల్ రాపిడ్ ట్రాన్స్ పోర్ట్ సిస్టమ్ అనేది ఢిల్లీ, ఘజియాబాద్, మీరట్ నగరాలను కలుపుతూ నిర్మిస్తున్న రైలు కారిడార్. దీని పొడవు 82 కిలోమీటర్లు, ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.31,632 కోట్లు, ఈ మార్గంలో సెమీ హైస్పీడ్ రైళ్లు నడవనున్నాయి. ఇందుకు సంబంధించిన నిర్మాణ పనులు సాగుతున్నాయి. ర్యాపిడ్ ఎక్స్ ప్రాజెక్ట్ ఫేజ్ 1 కింద ఉన్న మూడు ర్యాపిడ్ రెడ్‌కారిడార్లలో ఇదీ ఒకటి. అయితే ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించేందుకు ససేమిరా అనడంతో సుప్రీంకోర్టు మందలించింది.

# మద్యం తాగి కారు నడిపిన న్యూజిలాండ్ మహిళా మంత్రి రాజీనామా

**వెల్లింగ్టన్, జులై 24:** ఆమె ఓ దేశ న్యాయశాఖ మంత్రి. మద్యం తాగి కారు డ్రైవింగ్ చేస్తూ ప్రమాదానికి కారణం అయ్యారు. అక్కడికి చేరుకున్న పోలీసులు బ్రీతింగ్ పరీక్ష నిర్వహించగా ఆమె మోతాదుకు మించి మద్యం తాగినట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఆమెను అరెస్టు చేయబోగా తీవ్రంగా ప్రతిఘటించారు. కానీ పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. విషయం గుప్పుమనడంతో చివరికి పదవికి రాజీనామా చేశారు. ఈ ఘటన న్యూజిలాండ్‌లో చోటు చేసుకుంది. న్యూజిలాండ్ న్యాయశాఖ మంత్రి కిరి అలెన్‌ను తాజాగా పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ఆమె



పదవికి రాజీనామా చేశారు. మద్యం తాగి కారును అతివేగంగా నడిపారు. దీంతో ఓ పార్కింగ్‌లోని వాహనాలను ఆమె కారు ఢీకొంది. వెంటనే పోలీ సులు అక్కడకు చేరుకుని పరీక్షించగా ఆమె మద్యం తాగినట్లు తేలింది. దీనికి తోడు ఆమె అరెస్టుకు సహకరించ లేదు.చివరికి ఆమెను పోలీస్‌స్టేషన్‌కు తరలించి నాలుగుగంటలపాటు ఉంచారు. తాజాగా ఆమె కోర్టులో కేసును ఎదు ర్కోవాల్సి ఉంది. ఈ కారణంగా మంత్రి సోమ వారం పదవికి రాజీనామా చేశారు.


మిస్ సుప్రనేషనల్ ఆసియా కిరీటాన్ని ధరిస్తున్న ప్రజ్ఞ

## మిస్ సుప్రనేషనల్ ఆసియా కిరీటం దక్కించుకున్న ప్రజ్ఞ పుల్లేటికుర్రులో హర్షాతిరేకాలు

**అంబాజీపేట,జూలై 24, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో విద్యాభ్యాసంతో పాటు, సంప్రదాయ నృత్యకళలు,ఫైన్‌ఆర్ట్స్,చదరంగం,ఫ్యాషన్ డిజైనింగ్‌లో తర్ఫీదు పొందిన కోనసీమ అమ్మాయి అయ్యగారి ప్రజ్ఞ మిస్ సుప్రనేషనల్ ఆసియా కిరీటంను దక్కించుకోవడంతో కోనసీమ వాసులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. పోలెండ్ దేశంలో జరిగిన అందాల పోటీల్లో ప్రజ్ఞ మిస్ సుప్రనేషనల్ (అతీతజాతి) కిరీటాన్ని కైవశం చేసుకుంది.పోలెండ్‌లో ఈ నెల 14న జరిగిన మిస్ సుప్రనేషనల్ ఆసియా గ్రాండ్ ఫినాలేలో వివిద దేశాలనుండి 70 మంది పాల్గొనగా భారత్ తరుపున పాల్గొన్న ప్రజ్ఞ కిరీటం సాధించి దేశ ప్రతిష్టలు ఇనుమడింపజేసింది. సంప్రదాయ కుటుంబంలో జన్మించిన ప్రజ్ఞకు చిన్నతనం నుండే అమ్మ,అమ్మమ్మలు భారతీయ సంసృతి,సంప్రదాయాలతో పాటు,ఆమె 7వ ఏటనుండే భరతనాట్యంలో శిక్షణ ఇప్పించారు.10వ ఏటనుండే ఫ్యాషన్ డిజైనింగ్ చేయాలనే తపనను గుర్తించిన తండ్రి శ్రీనివాసరావు హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్‌లో చేర్పించారు.భరతనాట్యంలో దేశవ్యాప్తంగా 70 ప్రదర్శనలిచ్చి మరిన్ని పేరు ప్రతిష్ఠలు సంపాదించింది.ఆత్మరక్షణకోసం కరాటే,తన భావాలకు ప్రతిరూపమిచ్చే చిత్రకళ,ఫైన్‌ఆర్ట్స్,మేధస్సుకు మరింత పదునుపెట్టే చదరంగంలో కూడా ఎన్నో అవార్డులు గెలుచుకుంది.హైదరాబాద్ స్థిరపడిన ప్రజ్ఞ కుటుంబం సొంతూరు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు.దాదాపు 25 ఏళ్ళ క్రితమే ప్రజ్ఞ తండ్రి శ్రీనివాసరావు,తల్లి మాధవిలు ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు.శ్రీనివాసరావు సోదరి దేశరాజు పద్మ అమలాపురంలో ఉంటున్నారు. తనమేనకోడలు ప్రజ్ఞ మిస్ సుప్రనేషనల్ కిరీటం దక్కించుకోవడంతో సంతోషం వ్యక్తం చేసింది.అలాగే పుల్లేటికుర్రులోని అయ్యగారి కుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.


తెలంగాణ లిక్కర్ రవాణాచేస్తూ పట్టుబడిన ఎంఎల్‌ఏ వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ చిత్రాలను ప్రదర్శిస్తున్న మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, పార్టీ నాయకులు

## అవినీతి అక్రమాల అడ్డా జగ్గయ్యపేట

### మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జూలై 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అక్రమాలకు అదుపు లేకుండా పోయిందని, అవినీతికి అడ్డాగా జగ్గయ్యపేటకు మార్చివేశారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆరోపించారు. జగ్గయ్యపేటలోని తన నివాసంలో సోమవారం రాజగోపాల్ మాట్లాడుతూ గడచిన నాలుగు సంవత్సరాల నుండి గంజాయి వ్యాపారానికి జగ్గయ్యపేట కీలక అడ్డాగా మారిందన్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలో గంజాయి వ్యాపారం విచ్చలవిడిగా సాగుతోందన్నారు. అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేకుండా స్థానిక ఎంఎల్ఏ ప్రతిపక్ష నాయకులపై నిరాధార ఆరోపణలు చేస్తుండటం సిగ్గుచేటన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో గంజాయి విచ్చలవిడిగా దొరుకుతుండటంతో విద్యార్థులు, యువకులు గంజాయికి బానిసలవుతూ ఘర్షణలకు దిగుతున్న సంఘటనలు, దొంగతనాలకు పాల్పతున్న విషయాలు ఇక్కడి ప్రభుత్వ తీరుతెన్నులను సుస్పష్టం చేస్తున్నాయన్నారు. నాలుగు రోజుల క్రితం ఎంఎల్ఏ వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ తెలంగాణ నుండి అక్రమంగా లిక్కర్‌ను ఆంధ్రాలోకి తీసుకువస్తూ పట్టుబడ్డారన్నారు. ఈమేరకు పోలీసులు అరెస్ట్ చేసిన చిత్రాలను ప్రదర్శించారు. అలాగే గతంలో నల్గొండ జిల్లాలో ఇదే విధంగా పట్టుబడింది ఎవరో ఎవరి అనుచరులో ప్రజలకు తెలుసునన్నారు. ఓడిపోతామన్న భయంతో, టిక్కెట్ కూడా రాదన్న అసహనంతో తమపై ఆరోపణలు చేస్తున్న వారి గురించి నియోజకవర్గ ప్రజలు అవగాహన చేసుకున్నారన్నారు. ఇప్పటికైనా ఎంఎల్ఏ పద్ధతి మార్చుకుని అక్రమాలను ఆపివేయాలని లేనిపక్షంలో ప్రజలే తగు రీతిలో బుద్ధి చెపుతారని అన్నారు. కాగా సమావేశంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, నాయకులు కర్రి శేషగిరిరావు (చిన్నా), షేక్ సత్తార్, సయ్యద్ అన్వర్, వేదులపురి సైదేశ్వరరావు, మారేపల్లి శౌరి, షేక్ మదార్ సాహెబ్, వంకాయలపాటి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. గత 385 రోజులుగా పట్టణంలో కొనసాగిస్తున్న అన్నక్యాంటీన్‌లో సోమవారం 615 మంది క్షుద్బాధను తీర్చుకున్నారు.


రోడ్డుపైగల గుంటల్లో వరినాట్లు వేస్తూ నిరసన తెలుపుతున్న షేర్‌మహ్మద్‌పేట గ్రామ ప్రజలు

## షేర్‌మహ్మద్‌పేట గుంటల రోడ్డుపై వరినాట్లు

**జగ్గయ్యపేట, జూలై 24, ప్రభాతవార్త :**ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట-గంద్రాయి రోడ్డును నిర్మించాలని నినాదాలుచేస్తూ రోడ్డుపై పడిన గుంటల్లో సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ మహిళలు వరినాట్లువేసి తమ నిరసన తెలిపారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ మండల, జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, గ్రామ మహిళలు మాట్లాడుతూ వర్షాకాలం వర్షాకాలం వచ్చిందంటే ఈరోడ్డుపై ప్రయాణించటం ప్రాణ సంకటంగా మారిందన్నారు. పాదచారులు, ద్విచ క్ర వాహన దారులు బురద నీటితో నిండివున్న ఈరోడ్డు గుంటల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈరోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నా అధికారులు, పాలకుల్లో ఇంత వరకు చలనం రాలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మించాలని లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగమణి తోపాటు దంతాల రాజేశ్వరి, దంతాల వెంకటేశ్వర్లు, కోట కృష్ణ, ఎస్.రామనాథం, సిమ్మసర్తి దుర్గ, నిర్మల, మేడ గురవమ్మ, నాగమ్మ, భూలక్ష్మి, పగిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ధర్మపురికి సోషల్ మీడియా బాధ్యతలు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర విండ్‌కు సోషల్ మీడియా బాధ్యతలు అప్పగించాలని బిజెపి నిర్ణయించింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాను విస్తృతంగా ఉప యోగించుకోవాలని కమలం పార్టీ నిర్ణయించింది. ఈ క్రమంలో సోషల్ మీడియా బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కెసిఆర్ సర్కార్ అవినీతిని ఎంపి అరవింద్ సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకుని వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుంది.

# అత్యాచారానికి గుర్త్రై, అనుమానాస్పద పరిస్థితుల్లో బాలిక మృతి

### బాలిక కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సహకారం అందించిన ప్రభుత్వం

**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా పామర్రు మండలం నిబానుపూడికి చెందిన ఓ మైనర్ బాలిక అత్యాచారానికి గుర్త్రై,అనంతరం అనుమానస్పద పరిస్థితుల్లో మృతి చెందింది.నాలుగు రోజుల కితం స్కూల్‌కు వెళ్ళిన బాలిక శవమై కన్పించింది.తొమ్మిది తరగతి చదువుతున్న బాలిక ఈ నెల 20వ తేదిన స్కూల్‌కు వెళ్ళింది.అయితే ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఈ నెల 21న పోలీసులకు ఫిర్యాదు చేసారు.బాలిక ఆచూకి కోసం గాలిస్తున్న పోలీసులు నాలుగు రోజుల తరువాత మువ్వమండలంలోని సూరసానిపల్లి వద్ద పంట కాల్వలో ఆమె మృతదేహాన్ని గుర్తించారు.దీంతో కేసును తీవ్రంగా తీసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు.నిమ్మకూరు తొమ్మిదవ తరగతి చదువుతున్న బాలికతో కొండిపర్రుకు చెందిన యువకుడు లోకేశ్‌తో ప్రేమలో ఉన్నట్లు గుర్తించారు.లోకేశ్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా అతను తెలిపిన వివరాలతో కేసు మిస్టరీ వీడింది.అతడు ఈ నెల 20న బాలికను మాటలతో నమ్మించి తన బైక్‌పై ఉయ్యూరు రామచంద్ర లాడ్జికి తీసుకుని వెళ్ళాడు.లోకేశ్, అతనికి సోదరుడు వరుసయ్యే నరేంద్ర,లంకా రాజేష్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. తరువాత బాలికను మరుసటి రోజు గ్రామసమీపంలో వదిలివెళ్ళిపోయారు.అయితే బాలికను నిందితులు చంపారా?, తరువాత కాల్వలో పడేసారా?అనే అంశంపై స్పష్టత రాలేదు.నిందితులనుంచి ఈ వివరాలను పోలీసులు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. బాలిక అత్యాచారం,మృతి ఘటనపై ఏపీ మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది.కమిషన్ చైర్మన్ ఈ అంశంపై విచారణకు ఆదేశించింది.సీఎం జగన్ సైతం బాలికపై అత్యాచారం,మృతి ఘటనను తీవ్రంగా తీసుకున్నారు. ఈ ఘటనలో మృతి చెందిన బాలిక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించింది. బాలిక కుటుంబానికి ఈ మొత్తానికి చెక్కును హోం మంత్రి తానేటి వనిత,గృహనిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్యే కైలె అనిల్‌కుమార్, కలెక్టరు రాజాబాబులు అందజేసారు.బాదిత కుటుంబానికి మనో ధైర్యం చెప్పారు. మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటామని,మైనర్‌బాలిక అత్యాచారానికి గుర్త్రై మరణించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేసారు,ఇటువంటి పరిస్థితులు ఏ కుటుంబానికి రాకూడదన్నారు.దుర్మార్గంగా అత్యాచారానికి చేసిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదన్నారు.ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి తానేటి వనిత తెలిపారు.నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నిందితులపై ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం.ఫోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేసినట్లు మంత్రి వివరించారు.

# పేదల అభ్యున్నతిని సహించలేని స్థితిలో విపక్షాలు: సిఎం జగన్



**విజయవాడ,జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** పేదల అభ్యున్నతిని సహించలేని స్థితిలో విపక్షాలున్నాయని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్రంగా వ్యాఖ్యానించారు. అమరావతి రాజధాని భూములను పెత్తందారులకే అప్పగించాలనే లక్ష్యంతో వ్యవహరించారన్నారు. అక్కడ పేదలకు ఇళ్లు ఇస్తామంటే న్యాయస్థానాలను ఆశ్రయించారన్నారు.అన్నింటిని అధిగమించి ఇళ్ళు నిర్మిస్తున్నామన్నారు.ఈ విషయంలోనే పేదలకు మంచి చేయాలని చేపట్టిన ప్రతి పనిని చంద్రబాబు,ఆయన దత్తపుత్రుడు. అనుకూల శక్తులు,కనీస గుర్తింపు లేని సంఘాలు ప్రయత్నించాయన్నారు.అమరావతి జోన్-5 పరిధిలో పేదల ఇళ్ళకు శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా జరిగిన సభలో ఆయన విపక్షాల వైఖరిపై ధ్వజమెత్తారు.గత ప్రభుత్వం చేయని మంచిని నాలుగేళ్ళుగా చేసిన చూపించామన్నారు. మంచి చేస్తున్న మన ప్రభుత్వానికి మీ ఆశీస్సులు ఉండాలని కోరారు.అక్క చెల్లెమ్మల సాధికారతకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.పేదల పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదవకూడదా?, పెత్తందారుల పిల్లలే ఇంగ్లీషు మీడియం చదవాలా? అంటూ నిలదీసారు. పేదల శత్రువులపై పేదలు సాధించిన విజయం ఇదన్నారు. నా ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలు,పేదలందరికి ఈ రోజు మరిచిపోలని రోజుగా పేర్కొన్నారు. ఎన్నో అవరోధాలను అధిగమించి ఇళ్ళు నిర్మిస్తున్నామన్నారు.ఇళ్ళు కట్టిస్తానంటూ గతంలో చంద్రబాబు మోసం చేసారని ఆరోపించారు. పేదవాడికి ఇల్లు రాకూడదని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. పేదలకు ఇల్లు రాకూడదనే వీరందరి కుట్ర అన్నారు.దీని కోసం సుప్రీంకోర్టుకు వెళ్ళి అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఇలాంటి దౌర్భగ్య పరిస్థితి మన రాష్ట్రంలోనే చూసామన్నారు. మరెక్కడా ఉందంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు.విపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా సంక్షేమ పథకాలు అమలులో ముందుకు సాగిపోతుమన్నారు.ప్రజలు,దేవుని దయ ఉన్నంత కాలం తాము అభివృద్ధి కార్యక్రమాల అమలులో ముందడుగు వేస్తుందన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన సీఎం జగన్ సభా ప్రాంగణానికి వెళ్ళే సందర్భంలో పలువురు లబ్దిదారులను ఆయన పలుకరించారు.

దివ్యాంగుల సైతం సీఎం జగన్‌కు తమ విజ్ఞప్తులు అందచేసారు.సీఎం జగన్ తాడేపల్లి నుంచి వెంకటాయపాలెం హెలిప్యాడ్ దగ్గరదిగగానే పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆయనకు స్వాగతం పలికారు.

# తెలంగాణలో అధికారమే బిజెపి లక్ష్యం

### ● పార్టీ తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్

**హుస్నాబాద్, జులై 24, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో కాంగ్రెస్‌పార్టీ, తెలంగాణ రాష్ట్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇద్దరూ తోడుదొంగలేనని దొందూదొందేనని బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటీ నిర్వహణకమిటీ అధ్యక్షుల, హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ విరుచుకుపడ్డారు.సోమవార నాడు హుస్నాబాద్ పట్టణంలోని శుభంగార్డెన్‌లో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి ఆత్మీయసమ్మేళన కార్యక్రమానికి ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ కుటుంబపాలనకు దోపిడీ విధానలకు స్వస్తిపలికేలా బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛమైన పాలనను తీసుకురావాలనే కసితో దేశంలోని ప్రధాని మోదీ సీరియస్‌గా యోచిస్తున్నారని రాజేందర్ అన్నారు.కాంగ్రెస్ ఓటు వేస్తే అది ఖచ్చితంగా బిఆర్ఎస్ పార్టీకే వెళుతుందని రాజేందర్ స్పష్టం చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను గద్దెను దింపడమే లక్ష్యంగా కమలం శ్రేణులు తీవ్రంగా కష్టించి పనిచేయాలని వరంగల్ సభావేదికపై నరేంద్రమోదీ, జెపినడ్డాలు పిలుపునిచ్చిన విషయాన్ని రాజేందర్ ఊటంకించారు.

తెలంగాణ రాష్ట్రం బాగుకోసం తాను 14ఏళ్ళు కష్టించి పనిచేసినా అర్ధంలేని ఆరోపణలో తనను ఇంటికి పంపారని బిఆర్ఎస్ పార్టీ తీరుపై ఈటెల రాజేందర్ దుమ్మెత్తిపోశారు.తమది రైతుల,సంక్షేమపాలన అని చెప్పుకునే కెసిఆర్ పేదలకోసం నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిర్మించి శిథిలావస్థకు చేరుకుంటున్నా అవి ఇంతవరకు పేదలకు అందించిన దాఖలాలు లేవని తీవ్రంగా మండిపడుతూ ప్రశ్నించారు.బిజెపి అధికారంలోకి రాగానే ఒక ఇంటిలో ఇద్దరు వృద్ధులు ఉన్నా వారికి ఇరువురికి ఫించన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధరను అందిచాల్సిన ప్రభుత్వం మార్కెట్‌లో తరుగు పేరిట రైతాంగాన్ని దోచుకుతింటున్నారని మండిపడ్డారు.ధనిక రాష్ట్రంగా చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం అసలు రైతుల రుణమాఫీని ఎందుకు ఇస్తలేదని ప్రశ్నించారు.ఈ మారు కూడా బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే పేదల బతుకులను ఆగం చేస్తాడని ప్రజలు గమనించి తగిన రీతిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు ఈటెల రాజేందర్ విజ్ఞప్తి చేశారు.అనంతరం రాష్ట్రకార్యవర్గసభ్యులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణాలొడ్డి పోరాడిన యువతకు ఉపాధి అవకాశాలు లేక అన్నమో రామచంద్రా అంటూ బిక్కచచ్చిపోతున్నారని యువతను ఆదుకునేందుకు తనకు హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పిస్తే యువతకు ఉపాధి అవకాశాలకోసం ముందస్తుగా వచ్చే మాసంలో జాబ్‌మేళాను నిర్వహిస్తానని సురేందర్‌రెడ్డి ప్రకటించారు.నియోజకవర్గంలోని ప్రతీ పేదింటి ఆడబిడ్డకు ఆడశిశువును జన్మిస్తే తాను స్వయంగా వారికి జెఎస్ఆర్ మహాలక్ష్మి కానుక పేరిట 5వేల 116 రూపాయలను డిపాజిట్ చేస్తానని ప్రకటించారు.అలాగే నియోజకవర్గంలోని జర్నలిస్టులకు 20లక్షల రూపాయలను వెచ్చించి ప్రమాదభీమా సౌకర్యాన్ని కల్పిస్తానని జన్నపురెడ్డి సేరేందర్ ప్రకటించారు.అలాగే హుస్నాబాద్ ప్రాంతానికి గోదావరి నీటిని తెప్పించి ఆడబిడ్డల కాళ్ళు కడుగుతానని ప్రకటించుకున్న శాసనసభ్యులు సతీష్‌కుమార్ గౌరవెళ్ళి ప్రాజెక్టులోకి 8.4టిఎంసిల నీటిని నింపితేనే రాబోయే ఎన్నికల్లో నామినేషన్ వేయాలని లేనిపక్షంలో పోటీనుండి తప్పుకోవాలని సవాల్ విసిరారు.ఒకవేళ 8.4నీటిని గౌరవెల్లి ప్రాజెక్టులో నీటిని నింపితే తాను


హుస్నాబాద్ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న హుజురాబాద్ శాసనసభ్యుడు ఈటల రాజేందర్

సతీష్‌కుమార్‌ను హీరోగా ప్రకటించి తాను శాసనసభకు రంగంలో ఉండనని ప్రకటించారు.అసలు నిజం చెప్పాలంటే వొడితెల సతీష్‌కుమార్ ఎలా స్థానికుడు అవుతాడో నిరూపించాలని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి,కోమటి సత్యనారాయణ,ఖమ్మం వెంకటేశం,లక్కిరెడ్డి తిరుమల,బత్తుల శంకర్‌బాబు,చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి,గొల్లపల్లి వీరాచారి,దొడ్డి శ్రీనివాస్,బొప్పిశెట్టి భీమేశ్వర్,ఆయా మండలాల అధ్యక్షులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన చందా లింగయ్య దొర

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త :** హైదరాబాద్ గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిమాణిక్‌రావు ఠాక్రేను ఆ పార్టీ మాజీ జడ్పీచైర్మన్ చందా లింగయ్య దొరసోమవారం కలిశారు. ఠాక్రేకు మర్యాద పూర్వకంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి లింగయ్య దొరసత్కారం చేశారు. పినపాక నియోజకవర్గంలోని సమకాలిన రాజకీయ పరిస్థితులు వివరించారు. ప్రజలు గత తొమ్మిది ఏళ్ళుగా నిర్లక్ష్యంకు గురవుతున్నారని ఠాక్రేకు వివరించారు. క్షేత్రస్థాయి సమస్యలపై కాంగ్రెస్ శ్రేణులు స్పందించి వారితో కలిసి పోవాలని ఈ సందర్భంగా ఠాక్రె ఆయనకు హితబోధ చేశారు. పినపాక నియోజకవర్గంటిపిసిసి సభ్యుడు డా. చందా సాంతోష్‌కుమార్‌ఆయన వెంట వున్నారు.

# కృష్ణానదికి వరద మొదలు

### జూరాల గరిష్ట నీటి మట్టానికి చేరిన 'భీమా'

### ఎస్సారెస్పీలో 63.109 గోదావరి టిఎంసిల నీరు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** గోదావరితో పాటు కృష్ణానదిలో జల రాశులు పరుగులు తీయడం ప్రారంభించింది. మహారాష్ట్ర కర్నాటక రాష్ట్రాలలో కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోని కృష్ణాపరివాహక ప్రాంత రైతులు కూడా ఊపిరి తీసుకుంటున్నారు. ఉత్తర తెలంగాణ వరప్రదాయిని గోదావరి ప్రాజెక్టులు జలకళ సంతరించుకొని రైతాంగంకు భరోసాను నింపింది.గోదావరి నదిపై తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తొలి ప్రాజెక్టు శ్రీరామాసాగర్ ప్రాజెక్టులోకి సోమవారం రాత్రి వరకు 63.109 టిఎంసిల నీరు వచ్చి చేరింది. సోమవారం ఉదయం 8 గంటలకు ఎస్సారెస్పీ కి 15777 క్యూసెక్కుల వరద మాత్రమే వస్తుండగా మధ్యాహ్నం వరకు అదనంగా 3,945 క్యూసె క్కులు వరద కూడా జతపడినది. మొత్తంగా ఎస్సారెస్పీకి ఎగువ నుంచి19722 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి వస్తున్నది. ఈ ప్రాజెక్టు గరిష్ట నీటి మట్టం 90.3టిఎంసిలు ఉంది. కడెం,స్వర్ణ, శ్రీపాద ఎల్లంపల్లి, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు జలకళతో సంతరించుకొని ఉన్నాయి. గోదావరికి తోడు ఇపుడు కృష్ణా నదికి కూడా నీటి జాడలు కనపడుతున్నాయి. భీమ నుంచి వస్తున్న వరదతో జూరాల నిండుకుండాల మారింది. జెన్‌కో అధికారులు అక్కడ జల విద్యుదుద్పత్తి ప్రారంభించారు. తొమ్మిది యూనిట్ల ద్వారా కరెంటును తయారు చేస్తున్నారు. మరోవైపు కృష్ణపరివాహక ప్రాంత ప్రాజెక్టుల్లోకి నీరు చేరడంతో రైతాంగంలో ఆశలు చిగురిస్తున్నాయి. ఆలమట్టి లోకి లక్ష క్యూసెక్కులకు పైగా వరదనీరు వస్తున్నది. ఆలమట్టిలో 55 టిఎంసిల నీరు ఇప్పటికే వచ్చిచేరింది అందులోకి మరో 45 టిఎంసిల వరకు నీరు వస్తే కిందకు నీటిని వదలుతారు. నిజామ్‌సాగర్‌లో 11.383 టిఎంసిల నీరు వచ్చి చేరింది. 17.802 టిఎంసిల గరిష్ట నీటి మట్టం ఈ ప్రాజెక్టుకు వుంది. సుమారు నెలపదిహేనురోజులు ఆలస్యంగా వర్షాలు కురిసినా దక్షిణ, ఉత్తర తెలంగాణ ప్రాంతం లోని భారీ, మధ్య, చిన్నతరహా ప్రాజెక్టులు నిండుతుండటంతో ఖరీఫ్ సీజన్‌పై రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితులు లేకుండా పోయింది. శ్రీశైలం నాగార్జునసాగర్ జలాశయాల్లోకి ఆగస్టు మొదటి వారం వరకు ఓ మోస్తారు వరదనీరు వస్తుందని ఆయకట్టురైతాంగం కోటి ఆశలతో ఆశిస్తున్నారు.

| సం. | ప్రాజెక్టు పేరు | గరిష్ట నీటిమట్టం (టిఎంసిలలో) | ప్రస్తుత నీటిమట్టం (టిఎంసిలలో) | ప్రాజెక్టులోకి వచ్చేవరద (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| 1. | అలమట్టి | 129.72 | 64.41 | 114445 |
| 2. | నారాయణపూర్ | 37.64 | 9.09 | 13675 |
| 3. | జూరాల | 9.66 | 8.15 | 26244 |
| 4. | తుంగభద్ర | 105.788 | 25.416 | 47294 |
| 5. | శ్రీశైలం | 215.81 | 34.24 | 6664 |
| 6. | నాగార్జున సాగర్ | 312,05 | 142.97 | 2682 |
| 7. | పులిచింతల | 45.77 | 18.73 | 8532 |
| 8. | శ్రీరామసాగర్ | 90.32 | 63.109 | 19773 |
| 9. | కడెం | 7.60 | 5.320 | 9477 |
| 10. | శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 16.54 | 47738 |
| 11. | ఎల్ఎండి | 24.07 | 12.3 | 2973 |
| 12. | సింగూర్ | 29.92 | 21.27 | 3047 |
| 13. | నిజామ్‌సాగర్ | 17.80 | 11.37 | 6230 |

## థర్మల్ పవర్‌ప్లాంట్లకు సరిపడా బొగ్గు నిల్వలు

### బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడి

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త :** దేశంలోని థర్మల్ పవర్ ప్లాంట్లకు (టిపిపి) సరిపడా బొగ్గు లభ్యత ఉందని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటి వరకూ 33.46 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వ ఉన్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇది గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి ఉన్న బొగ్గు నిల్వతో పోలిస్తే 28 శాతం ఎక్కువ.

గనుల నుండి అన్ని ప్రదేశాల్లో అందుబాటులో ఉన్న బొగ్గు లభ్యత, రవాణా, నిల్వల తోపాటు, థర్మల్ పవర్ ప్లాంట్లలో గత ఏడాది 76.85 మిలియన్ టన్నులు ఉండగా, ఇప్పుడది 103 మిలియన్ టన్నులుగా ఉందని వివరించింది. ఇది గత ఏడాది కంటే 34 శాతం ఎక్కువ. ఈ నెలతో బొగ్గు ఉత్పత్తిని గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉందని పేర్కొంది.

దీంతో పాటు, అదనంగా, బొగ్గు కంపెనీలు ఎగువ సీమ్‌ల నుండి బొగ్గును వెలికితీయాలని ప్రణాళికలు వేశాయని వెల్లడించింది. ఫలితంగా ఈ ఏడాది ఏప్రిల్ నుండి ఇప్పటి వరకూ బొగ్గు ఉత్పత్తి గత సంవత్సరం 236.69 మిలియన్ టన్నుల నుండి 258.57 మిలియన్ టన్నులుగా ఉందని తెలిసింది. అదే సమయంలో విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు బొగ్గు పంపకాలు 233 మిలియన్ టన్నులుగా ఉన్నాయని పేర్కొంది.

### జూపార్కు గంధం చెట్ల నరికివేత కేసులో

## నలుగురు సెక్యూరిటీ గార్డులు తొలగింపు

**హైదరాబాద్ (చార్మినార్), జులై 24, ప్రభాతవార్త :** నెహ్రూ జూలాజికల్ పార్కులో ఈ నెల 20వ తేదీన గుర్తు తెలియని దొంగలు ప్రవేశించి ఏడు గంధం చెట్లు నరికి వేసి గంధం చెక్కలను తీసుకెళ్లిన సంఘటనలో జూపార్కులో విధులు నిర్వహిస్తున్న నలుగురు సెక్యూరిటీ గార్డులను జూ అధికారులు విధులు నుంచి తొలగించారు. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులోని ఏడు గంధం చెట్లను గుర్తు తెలియని దొంగలు నరికి వేసి గంధం చెక క్కలను తీసుకెళ్లిన విషయంవిధితమే.కాగా జూపార్కు క్యూరేటర్ ప్రశాంత్ బాజిరావు పాటిల్ జూపార్కులో పనిచేస్తున్న నలుగురు సెక్యూరిటీ గార్డులను విధినిర్వాహణలో ఆలసత్వం వహించినందుకు విధులు నుంచి తొలగించారు.జూపార్కులో గంధంచెట్లు నరికివేసిన కేసును పోలీసులు విచారి స్తున్నారు.

## డిజిపి కార్యాలయాన్ని ముట్టడించిన కానిస్టేబుల్ అభ్యర్థులు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త :** పోలీసు కొలువులకు ఎంపికైన అభ్యర్థులు జిఓ నంబర్ 46ను రద్దుచేయాలని కోరుతూ సోమవారం నాడు డిజిపి కార్యాలయాన్ని ముట్టడించారు. లోకల్ అభ్యర్థులకు అన్యాయంగా వున్న ఈ జిఓ వల్ల అన్ని జిల్లాలకు చెందిన నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆందోళనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. 200మంది వరకు ఆందోళనకారులు డిజిపి కార్యాలయం వద్దకు వున్నట్లుండి తరలిరావడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.

# టిఎస్ ఐపాస్ వల్ల ఒనగూరిన ప్రయోజనాలేమిటి?

సర్కారుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సూటి ప్రశ్న

హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త: రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు, తద్వారా ఆయా ప్రాంతాలలో ఏర్పడ్డ పరిశ్రమలలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిం చేందుకు ఏర్పాటు చేసిన టిఎస్ ఐ పాస్ వల్ల ఒనగూరిన ప్రయోజనాలు ఏమిటో...? సర్కారు స్పష్టం చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవరెన్స్ డిమాండ్ చేసింది. ఈ మే రకు ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సోమవారం నాడు ఐటి, పరిశ్రమల ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌కు ఒక లేఖ రాశారు. టిఎస్ ఐ పాస్ ఏర్పాటు చేయడం అనేది మంచి సంకల్పమేనని అయితే దీనివల్ల సర్కారు చెబుతున్నట్లుగా లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాలేదని, ఏదో కొంతమేర వచ్చాయని, దీనివల్ల లక్షల సం ఖ్యలో ఉద్యోగాలు వచ్చాయనడం కూడా పూర్తిగా అబద్ధమని ఆయన తెలిపారు.

గత జనవరి నెలలో పరిశ్రమల మంత్రి కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో టిఎస్ ఐ పాస్ ఏర్పాటయ్యాక 3.30 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని, దీని వల్ల ఆయా ప్రాంతాలలో 22.50 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగా లు లభించాయని చెప్పారని పద్మనాభ రెడ్డి తెలిపారు. స్వయంగా మంత్రి కెటిఆర్ టిఎస్ ఐ పాస్ వల్ల భారీ ప్రయోజనాలు కలిగాయని వెల్లడించడంతో తమ సంస్థ స మాచార హక్కు చట్టం కింద పరిశ్రమల శాఖకు లేఖ రాయగా అక్కడి నుంచి అందిన సమాచారంలో మంత్రి వెల్లడించిన వివరాలన్నీ పచ్చి అబద్దాలుగా తేలాయని ఆయన తెలిపారు.

టిఎస్ ఐ పాస్ ఏర్పాటయ్యాక 2.67 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చే అవకాశం వుందని, దీనివల్ల 17.82 లక్షల కోట్ల ఉద్యోగాలు వచ్చే వీలు ఒదని మాత్రమే పరిశ్రమల శాఖ చెప్పిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో ఇప్పటి వరకు ఎన్ని లక్షల కోట్ల రూపాయలు నికరంగా వచ్చాయో...? ఎన్ని లక్షల మ ందికి ఉద్యోగాలు లభించాయో...? పరిశ్రమల శాఖ చెప్పలేక పోయిందని పద్మనాభ రెడ్డి తెలిపారు. సర్కారు గణాంకాలు పరిశీలిస్తే ఆలు లేదు...చూలు లేదు...కొడుకు పేరు సోమలింగం అన్న చందాన వుందని ఆయన తెలిపారు. మంత్రి కెటిఆర్ మాత్రం రాని పెట్టుబడులను వచ్చినట్లు రాని ఉద్యోగాలు వచ్చేసినట్లు మీడియాకు ఊదర గొట్టడం ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు.

తమ సంస్థ చేసిన పరిశీలనలో టిఎస్ ఐ పాస్ వల్ల ఇప్పటి వరకు కేవలం పది పరిశ్రమలకు అనుమతి లభించాయ ని, వీటికి సుమారు 18 కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చి వుంటాయని, వీటివల్ల కేవలం 26 మందికి ఉద్యోగాలు వచ్చి వుంటాయని ఆయన తెలిపారు. టిఎస్ ఐ పాస్ వల్ల అనుమతులు పొందిన పరిశ్రమల్లో చాలా వరకు పిండిమరలు, వెల్డింగ్ పనులు, ఇటుక పనులు, స్టోన్ క్రషర్ వంటివే వున్నాయని, ఈ తరహా పరిశ్రమలు ఇ ంతకు ముందు కూడా వున్నాయని ఆయన వెల్లడించారు.

పెద్ద పరిశ్రమలు వచ్చాయని సర్కారు చెబుతున్నా ఇప్పటి వరకు ఒక్కటి కూడా రాలేదని ఆయన తెలిపారు. టిఎస్ ఐ పాస్ నుంచి అనుమతులు వచ్చినట్లుగా చెబుతున్న మెట్రో రైల్, జిఎంఆర్ అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ, యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్లు, బిడిఎల్ వున్నాయని, ఇవన్నీ ప్రభుత్వ రంగ సంస్థలనీ వీటికి కేంద్రం అనుమతులు ఇవ్వాల్సి వున్నాయని పద్మనాభరెడ్డి తెలిపారు.

దీంతోపాటు రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన కంపెనీలకు కూడా టిఎస్ ఐపాస్ అనుమతులు ఇచ్చిందని చెప్పడం విడ్డూరంగా వుందని ఆయన ఎద్దేవా చేశారు.

## ఐఐటి విద్యార్థి కార్తిక్ అదృశ్యం



కార్తిక్ (ఫైల్)

కంది, జులై 24, ప్రభాతవార్త: ఐఐటి హైదరాబాద్‌లో రెండో సంవత్సరం విద్యను ఆర్జిస్తున్న విద్యార్థి కార్తిక్ (21) క్యాంపస్ నుంచి అదృశ్యమైనట్లు సంగారెడ్డి రూరల్ ఎస్ఐ రాజేష్‌నాయక్ తెలిపారు. ఎస్ఐ రాజేష్‌నాయక్ కథనం ప్రకారం.. నల్గొండ జిల్లా మిర్యాలగూడ వాటర్‌ట్యాంక్ తండాకు చెందిన విద్యార్థి కార్తిక్ ఐఐటి హైదరాబాద్‌లో రెండో సంవత్సరంలో విద్యను అభ్యసిస్తున్నాడు. ఈ నెల 19న కార్తిక్ తల్లిదండ్రులు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వస్తుండటంతో ఆదరాబాదరగా అతడి తల్లిదండ్రులు క్యాంపస్‌కు వచ్చి పరిశీలించారు. అయితే ఈ నెల 17న కార్తిక్ క్యాంపస్ నుంచి బయటకు పోయి తిరిగిరాలేదని తెలుసుకుని తల్లిదండ్రులు నివ్వెరపోయారన్నారు. విద్యార్థి కార్తిక్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా పరిశీలిస్తే విశాఖ వైపు వెళ్లినట్లు తెలుసుకుని పోలీసుల సహకారంతో తల్లిదండ్రులు విశాఖ వెళ్లినట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ వివరించారు.

## స్మితాసభర్వాల్‌కు ఎమ్మెల్యే రఘునందన్‌రావు కౌంటర్

హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త: మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి ఆ తరువాత వారిపై సామూహికంగా అత్యాచారానికి పాల్పడటం దేశవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఐఎఎస్ అధికారి స్మితాసభర్వాల్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. చరిత్రలో ఎలాంటి కలహాలు జరిగినా మహిళలు నిస్సహాయ స్థితిలో నిలుస్తున్నారంటూ ఆవేదన వ్యక్తంచేస్తూ ఈ ట్వీట్‌ను రాష్ట్రపతికి కూడా ట్యాగ్ చేశారు. ఈ ట్వీట్‌పై బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు కౌంటర్ ఇచ్చారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరిగే ఘటనపై స్మితాసభర్వాల్ సత్వరమే స్పందిస్తుంటారని, మీరు తెలంగాణలో జరిగిన దుర్ఘటనపై కూడా స్పందించాలన్నారు. నల్గొండ జిల్లాలో ఒక దళిత మహిళా సర్పంచ్‌పై రక్తం వచ్చేలా దాడి చేశారని, దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు.

## విలాసాలకు రాష్ట్ర సంపద దుబారా

వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త: రాష్ట్ర సంపదను విలాసాలను వాడుకుంటూ, ఒక్కోక్కరి నెత్తిపైన రెండు లక్షల రూపాయల అప్పు పెట్టిన మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. సోమవారం ఈ మేరకు ట్వీట్ చేశారు. రాష్ట్రం పేరుతో అప్పులు చేసి దొర పప్పుకూడు తింటూ ప్రజలకు చిప్ప చేతిలో పెడుతున్నారన్నారు. బంగారు తనకలాంటి ధనిక రాష్ట్రాన్ని తన ధన దాహానికి బలి చేసాడన్నారు. అప్పుపుట్టనిదే, ఉన్న భూములు అమ్మనిదే రాష్ట్రం ముందుకు పోలేని దీనస్థితికి తీసుకుని వచ్చాడన్నారు. రూ.5లక్షల కోట్లు అప్పులు తెచ్చినా రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వలేకపోయే అన్నారు. స్కాములతో నిధులన్ని స్వాహా చేసి, స్కీములను కాం చేశాడన్నారు. ఇంతకాలం దోచుకుతిన్నది చాలక ఎన్నికలకు మూడు నెలల ముందు, పథకాలకు అప్పులు కావాలని కేంద్ర వద్ద కొత్త డ్రామాకు తెర లేపుతున్నాడన్నారు. మరో లక్ష కోట్ల అప్పులకు తంటాలు పడే కెసిఆర్, తెచ్చిన ఐదు లక్షల కోట్ల అప్పులతో రుణామాఫి కింద 21లక్షల కోట్లు ఎందుకు మాఫీ చేయలేదన్నారు. 12లక్షల మంది పక్కా ఇండ్లకు దరఖాస్తు పెట్టుకుంటే ఎందుకు కట్టలేదన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఎందుకు కొన్నియ్యలేదన్నారు. 50లక్షల మంది నిరుద్యోగులకు రూ.3016 రూపాయల నిరుద్యోగ భృతి, కాంట్రాక్టర్లుకు రూ.37వేల కోట్ల రూపాయలను విడుదల చేయలేదన్నారు. చేసిన అప్పులను సొంత ఖజానాకు మళ్లించి రాష్ట్ర సంపదను విలాసాలకు వాడుకుంటున్నారన్నారు.



బిసి మహిళా ధర్నాలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య, డా. పద్మలత తదితరులు

## పార్లమెంట్‌లో మహిళా బిల్లు పెట్టి బిసి మహిళలకు సబ్‌కోటా కల్పించాలి

జంతర్‌మంతర్ ధర్నాలో ఎం.పి. ఆర్.కృష్ణయ్య డిమాండ్

హైదరాబాద్, జులై 24,ప్రభాతవార్త: పార్లమెంట్‌లో మహిళా బిల్లుపెట్టి ,బిసిమహిళలకు సబ్‌కోటా కల్పించాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద బిసి మహిళా సంఘం జాతీయ అధ్యక్షురాలు డా.ఏ పద్మలత ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. దీనికి ఏపీ,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈకార్యక్రవానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగిస్తూ పార్లమెంట్‌లో బిసి మహిళలకు ప్రాతినిథ్యం కల్పించకపోతే మహిళా బిల్లుకు సార్థకత లేదన్నారు. ఇప్పటికే మహిళా బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని, లోక్‌సభలోనూ బిల్లు ప్రవేశపెట్టి పూర్తి చేయాలన్నారు.మహిళాబిల్లు గురించి గొంతులు చించుకుని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బిసి మహిళల గురించి వారికి జరుగుతున్న అన్యాయాలగురించి,అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మహిళల రక్షణకు ఇప్పటికే అనేక చట్టాలు ముఖ్యంగా వరకట్న నిషేదచట్టం, అత్యాచార నిరోధచట్టం, నిర్భయ ,బాల్యవివాహాల నిరోదకచట్టం, దిశాచట్టం లాంటి 19చట్టాలు వచ్చినా హత్యాచారాలు తగ్గడం లేదన్నారు. ముఖ్యంగా ఇలాంటి ఘటనలకు మద్యపానం కారణమవుతుందని కావున సంపూర్ణ మద్యపాన నిషేదం విధించాలన్నారు. బిసి సంక్షేమసంఘం అధికారప్రతినిధి,ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో మహిళా నాయకులు కే.సుభాషిని, ఏలూరు విజయలక్ష్మి, బిసి యువసేన శరత్‌కుమార్, పితాని ప్రసాద్, ఎన్ఆర్ఐ తాతా కృష్ణారావు, భార్గవి, మట్ట వీరబాబు ,గురుదేవ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేయాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ రైతు సంఘాల నేతలు డిమాండ్

హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త: రాష్ట్రంలో రైతులకు 24గంటల ఉచిత కరెంట్ అందించాలని వివిధ రైతుసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ ఆధక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. దీనికి తెలంగాణ రాష్ట్రరైతుసంఘం,తెలంగాణ ప్రగతిశీల రైతుసంఘం ,అఃలభారత రైతు సమాఖ్య తెలంగాణ రైతుకూలి పోరాట సమితి ,అఃలభారత విప్లవ రైతుసంఘం ,మైదానప్రాంత గిరిజన సంఘం తదితర రైతు సంఘాల నాయకులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నసమయంలో ప్రకటించారని అతర్వాత 7గంటల ఉచిత విద్యుత్ అమలువుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2014నుంచి 24గంటల ఉచిత విద్యుత్ వల్ల రైతాంగం సంతోషంగా ఉందని ఏసమయంలోనైనా విద్యుత్‌ను వినియోగించుకోవడానికి ఏర్పడిన వసతిపట్ల ఊరటగా భావించిందన్నారు. అయితే ఇటీవల సిఎండీ ప్రభాకర్‌రావు చేసిన ప్రకటన సింగ్ ఫేస్‌ద్వారా వ్యవసాయానికి ఉచిత కరెంట్ అందిస్తున్నామని మాట్లాడారని.. వ్యవసాయానికి సింగిల్ ఫేస్‌సరిపోదని త్రీఫేస్ ద్వారా 24గంటల కరెంట్‌ని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల కాంగ్రెస్ నాయకులు వ్యవసాయానికి 3 లేదా 8గంటలు కరెంట్ వ్యవసాయానికి సరిపోతుందని చేసిన ప్రకటన పట్ల రైతాంగం ఆందోళనలో పడిందన్నారు.

## మైనారిటీలను మోసగించేందుకు సిద్ధమైన సిఎం

బిజెపి నేత మర్రి శశిధర్‌రెడ్డి



సోమవారం బిజెపి రాష్ట్రష కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ నేత శశిధర్‌రెడ్డి

హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉన్న మైనార్టీలను మోసం చేసేందుకు సిఎం కెసిఆర్ సిద్ధమయ్యారని బిజెపి నేత మర్రి శశిధర్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో ఓట్ల కోసమే మైనార్టీలకు ఆర్థిక సాయం జిఒ అన్నారు. ప్రభుత్వ జిఒలు తేదీలు ఎందుకు ప్రకటించలేదన్నారు. ప్రభుత్వం జిఒపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని, గతంలో ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించలేదన్నారు. రెండున్నర లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అప్లికేషన్ పేరుతో దరఖాస్తులపై ఒక్కోరి నుంచి రూ.2500 నుంచి రూ.5000 వరకు వసూలు చేస్తున్నారన్నారు. ముస్లిం మైనార్టీలకు ఆర్థిక సాయం చేస్తే క్రిస్టియన్, బుద్ధిష్ట్, సిక్ వంటి మైనార్టీలకు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. నిరుద్యోగ భృతి, వృద్ధాప్య పెన్షన్ల వయస్సు 57 సంవత్సరాలకు తగ్గిస్తామన్నారు. ఇచ్చిన హామి ఏమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా అందరికి సాయం చేస్తుందన్నారు. పస్మందా ముస్లింలకు బిజెపి సాయం చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసమే మైనార్టీలకు జిఒ అన్నారు.

## దివ్యాంగుల సంక్షేమంపై సిఎం కెసిఆర్ చర్చకు రావాలి

టిపిసిసి దివ్యాంగుల విభాగం చైర్మన్ ఎం వీరయ్య

హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త: దివ్యాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశుసంక్షేమశాఖలో విలీనం చేసి గత తొమ్మిదేళ్ళుగా క్షోభకు గురిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు వికలాంగుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలపై చర్చకు రావాలని టిపిసిసి వికలాంగుల విభాగం చైర్మన్ ముత్తీనేని వీరయ్య పత్రికా ప్రకటనలో సవాల్ చేశారు. వికలాంగులకు రూ. 4016 పెన్షన్ రావడానికి కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం పోరాటఫలితమే అని ఆయన పేర్కొన్నారు. వికలాంగులకు బడ్జెట్‌లో 5శాతం కేటాయింపులు చేయడంలేదని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 10,46,822 మంది వికలాంగులు వుండగా మీరు ఇపుడు కేవలం ఐదులక్షల మందికి మాత్రమే పింఛన్లు ఇస్తున్నారని ఆయన ప్రకటనలో వివరించారు. 2011లో ఏడు రకాల వికలాంగులు వుండేవారని ఇపుడు 21రకాల వికలాంగులు వున్నారని 2023 వరకు సుమారు 16లక్షల వరకు వికలాంగులు పెరగివుంటారని ఆయన ఉజ్జాయింపుగా సూచించారు. సుమారు పదకొండున్నర లక్షల మందికి వికలాంగుల పింఛన్ ఇవ్వడంలేదని ఆయన ఆరోపించారు. వికలాంగులకు 150 రోజులు ఉపాధిహామి పథకం ద్వారా ఉపాధికల్పించాలని 25శాతం అదవనంగా వేతనం ఇవ్వాలని కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో వుండగా చట్టం చేసి ఆచరించినది ఇపుడు కెసిఆర్ తుంగలో తొక్కారని ఆరోపించారు. దళితబంధులో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ కలిపించాలని కోరారు.

## బిజెపి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లకు చెల్లుచీటీ

ప్రజలను మోసగించడంలో కెసిఆర్ దిట్ట

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త: ప్రజలను మోసం చేయడంలో తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మించిన నాయకుడు లేరని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నిందించారు. సోమవారం శాసనసభ సిఎల్‌పి కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తానని హామి ఇచ్చిన కెసిఆర్ నిలుపుకోలేదని విమర్శించారు. దళిత మూడెకరాల భూమి హామిని ప్రశ్నిస్తే కొనేందుకు భూమి దొరకడంలేదని సాకులు చూపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ హాయాంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకొని రాగా దానిని కెసిఆర్ ఎస్సీ, ఎస్టీ డెవలప్‌మెంట్ గా పేరు మార్చి దానిని అటుకెక్కించాడని ఆరోపించారు. ఇక ' దళితబంధు' పథకం హుజురాబాద్ ఉప ఎన్నికవరకు మాత్రమే పరిమితం అయిందని జీవన్ ఎకసెక్కాలు చేశారు. గత ఆర్థిక యేడాది రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 1500 మందికి దళితబంధు ఇస్తామని చెప్పారు. 2022-23 ఆర్థిక సంవత్సరం దళితబంధు కోం 17,700 కోట్లు కేటాయింపులు చేసినట్లు ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంది. ఆర్థిక ముగిసి నాలుగు నెలలు గడిచినా ఇప్పటికి దళితబంధు ఇవ్వలేదు. 2023-24లో దళిత బంధుకు 17700 కోట్లు కేటాయించాడని కానీ గతంది అమలు చేయలేదు కొత్తది అమలు చేయడంలేదని విమర్శించారు.

రాష్ట్రంలో ఏ ఒక్క బిసికి నయాపైస ఆర్థిక సహాయం చేయని ప్రభుత్వం ఏదైనా వుందంటే అది ఏకైక కెసిఆర్ ప్రభుత్వం మాత్రమే అని ఆయన విమర్శించారు. బిసిలలో కొన్ని సామాజిక వర్గాలకు మాత్రమే ఆర్థిక సహాయం అని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటి వరకు ఎంతమంది బిసిలకు ఆర్థిక సహాయం అందించారో చెప్పాలని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. మైనార్టీబంధు ఇస్తామని జీవో జారీ చేసింది. గడచిన ఐదేళ్ళలో మైనార్టీ కార్యాచరణప్రణాళిక ఏమైనా ఆచరించారాలని ఆయన నిలదీశారు. మైనార్టీలకు 80వేలు ఇస్తామని జీవో ఇచ్చారు. ఇపుడు లక్షరూపాయలని జీవో తెచ్చారు. తెలంగాణ వస్తే బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని భావించాం. తెలంగాణ కోసం కెసిఆర్ ఒక్కరే త్యాగం చేశారా?నిరుద్యోగులు, యువత పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చింది. మైనార్టీలను కెసిఆర్ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్ రద్దుచేస్తామని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అంటున్నారని ఆయన గుర్తు చేశారు.

ముస్లిం రిజర్వేషన్లు మతపరమైనవి కావని గుర్తించాలని కేంద్రమంత్రి తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డికి జీవన్‌రెడ్డి అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. మైనార్టీలలో కూడా సామజికంగా ఆర్థికంగా వేదనకు గురయ్యే వారు ఉన్నారని అలాంటి అణగారిన వర్గాలకు మాత్రమే ఈ రిజర్వేషన్‌లు దోహదపడుతాయని జీవన్‌రెడ్డి భాష్యం చెప్పారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే బలహీనవర్గాల రిజర్వేషన్ పెంచుతామని జీవన్ రెడ్డి వెల్లడించారు. గిరిజనులకు రిజర్వేషన్ పెంపు కోసం కేంద్రం సహకరించడంలేదని చెప్పే కెసిఆర్ మరి మోడీతో 2020 వరకు ఎందుకు అలాయ్‌బలాయ్ తీసుకొన్నాడని ప్రశ్నించారు. కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లులు అన్నింటికి ఎందుకు మద్దతు తెలిపారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎందుకు జాతీయ హోదాసాధించలేదని నిలదీశారు.

## మహిళలను మోసం చేసిన సిఎం కెసిఆర్

కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి



హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త: తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్రంలోని 50 లక్షల మంది మహిళలను మోసం చేశారని కేంద్రమాజీ మంత్రి రేణుకచౌదరి ఆరోపించారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, చేసిన అవినీతి వల్ల ఈ ప్రభుత్వం పతనం అవుతుందని ఆమె జోస్యం చెప్పారు. అభయహస్తం, బంగారు తల్లి పథకాలను నిలిపివేసి మహిళలకు అన్యాయం చేశారని ఆరోపించారు. డ్వాక్రా రుణాలు చెల్లించని మహిళలను ఇబ్బంది పెడుతున్నారని ఆమె విమర్శించారు. ఐదులక్షల పొదుపుసంఘాలను మోసం చేసిన ఘనత కెసిఆర్‌ది అని ఆమె ఎకసెక్కాలు చేశారు. ప్రభుత్వం నుంచి తెలంగాణ మహిళలకు ఏలాంటి సహాయం అందడంలేదు. కెసిఆర్ మొదటి క్యాబినెట్ లో మహిళా మంత్రి లేరని ఆయనకు మహిళల పట్ల వున్న గౌరవం తెలుస్తుందని అన్నారు. పాల్వంచ కెటిపిఎస్ అభివృద్ధి చేసింది కాంగ్రెస్ అని స్వోత్కర్షలు చెప్పుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నీరు రాలేదని కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులతోనే నీరు వస్తుందని ఆమె చెప్పారు. కాళేశ్వరం వల్ల కొత్తగా సాగులోకి వచ్చిన ఎకరాలు ఎన్నో వారు గుండెల మీద చెయ్యివేసుకొని చెప్పాలని సవాల్ విసిరారు గిరిజనుల హక్కులు కాలరాసినది బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం అని ఆమె అన్నారు.

## జనచైతన్యం, సమాజహితాన్ని కోరేవి కవితాక్షరాలు

● తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు



మధుకవనం కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న టి.కిషన్‌రావు, మధుసూదన్‌రెడ్డి, బైసాదేవదాసు, హరిదాసు తదితరులు

హైదరాబాద్ (నాంపల్లి), జులై 24, ప్రభాతవార్త : భాష ఏదైనా ప్రజలను జాగృత పరుస్తూ సమాజ హితాన్ని కోరేవే కవితాక్షరాలు, అసలైన కవిత్వమని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అన్నారు. సోమవారం సాయంత్రం తెలంగాణ తెలుగుభాషా సంరక్షణ సమితి సౌజన్యంతో తన కార్యాలయంలో జరిగిన డా. బుర్ర మధుసూదన్‌రెడ్డి రచించిన మధుకవనం కవితా సంపుటి ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తూ ఈ సంపుటిలో గ్రామీణ వాతావరణం, బడుగుల బతుకు వెతలు, యువచైతన్య అంశాలనే కవితా వస్తువుగా చేసుకొని పామరులకు సహితం సులువుగా అర్థమయ్యేలా కవితలను అద్భుతంగా పండించారని కొనియాడారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత కవి, కాలమిస్టు డా. బుర్ర మధుసూదన్‌రెడ్డి తన తీపి చేదు జీవన అనుభవాలను పునాదులుగా సమాజ అవలక్షణాలు, సుగుణాలను తనదైన శైలిలో కవితలను వ్రాయడం జరిగిందని, పాఠకులకు ఆకర్షించే గ్రంథానికి ప్రయోజనం ఒనగూరుతుందని అన్నారు. విశిష్ట అతిథులు దాస్యం సేనాధిపతి, బైసా దేవదాసులు మాట్లాడుతూ వస్తు ఎంపికలో వైవిధ్యాన్ని పాటిస్తూ రచయిత కవిగా శిల్పంలో చతురత ప్రదర్శించారని, మధుకవన కవిత్వంలో మనసును రంజింపజేసే భావాలు దర్శనమిచ్చాయని కొనియాడారు. ఆత్మీయ అతిథి డా. ఎం.హరిదాసు మధుసూదన్‌రెడ్డి సాహిత్య తృష్ణ కొనయాడదగిందని, కవిత్వంతోపాటు కాలమిస్టుగా తెలుగురాష్ట్రాల్లో పేరుపొందడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఐనంపూడి శ్రీలక్ష్మి, పి.జయ, రాజేశ్వరరావు, బి.కిషన్, ఎ.దయాకర్, విశ్వవిద్యాలయ సిబ్బంది, సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు. చివరిగా మచ్చ హరిదాసు రచించిన మచ్చవీరయ్య భక్తితత్వ ప్రకాశిక గ్రంథాన్ని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు టి.కిషన్‌రావు ఆవిష్కరించి ఆయన్ను అభినందించారు.

## సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో సిఐడి మరో ఘనత

● సిఇఐఆర్ పోర్టల్‌తో 95 రోజుల వ్యవధిలో 4,083 ఫోన్లు బాధితులకు అందజేత




హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త: సెల్‌ఫోన్‌ల చోరీలు, మిస్సింగ్ కేసుల విచారణలో, బాధితులకు న్యాయం చేకూర్చడంలో సిఐడి మరో ఘనతను అందుకుంది. కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ సహకారంతో దేశ వ్యాప్తంగా ఏర్పాటైన సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ (సిఈఐఆర్)ను వాడి గడచిన 95 రోజుల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 49,621 సెల్‌ఫోన్ చోరీల కేసులు నమోదుకాగా ఇందులో 9720 ఫోన్లను గుర్తించే వీలుండడ ంతో వాటిపై దృష్టి సారించారు. ఇందులో 4083 సెల్‌ఫోన్లను బాధితులకు అందచేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ మహేష్ భగవత్ సోమవారం మీడియాకు వెల్లడించారు. సెల్‌ఫోన్ చోరీలు, మిస్సింగ్ కేసులను తీవ్రంగా పరిగణించిన కేంద్రం ఈ తరహా కేసులను వేగంగా పరిష్కరించేందుకు సిఈఐఆర్‌ను గత ఏప్రిల్ నెలలో ప్రారంభించడం తెలిసిందే. దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 31 పోలీసు యూనిట్లలోని 780 పోలీసు స్టేషన్లకు సిఈఐఆర్ యూజర్ ఐడిలను ఏప్రిల్ 18వ తేదీన అందజేశారు. ఈ సందర్భంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఎంపిక చేసిన వారికి దీని అమలుకు సంబంధించి శిక్షణ ఇచ్చారు. కాగా సిఈఐఆర్ పోర్టల్‌కు రాష్ట్ర వ్యాప్త నోడల్ అధికారిగా సిఐడి చీఫ్ మహేష్ భగవత్ వ్యవహరిస్తున్నారు. ఈ పోర్టల్ అమలు వల్ల ఇప్పటి వరకు సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 49,621 సెల్ ఫోన్లు చోరీ లేదా మిస్సింగ్ అయినట్లు గుర్తించారు. ఇందులో గుర్తించేందుకు అవకాశం వున్నవి 9720 తేలింది. ఇదే సమయంలో 4083 ఫోన్లను ఆయా ప్రాంతాలలో స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. మొత్తం మీద సిఈఐఆర్ పోర్టల్ అమలులో భాగంగా సెల్‌ఫోన్ చోరీ లేదా మిస్సింగ్ కేసుల పరిష్కారం 42 శాతంగా వుంది. మొత్తం సెల్‌ఫోన్ రికవరిలో సైబరాబాద్‌లో 554 వుండగా, రాచకొండలో 321 వరంగల్‌లో 300, హైదరాబాద్‌లో 265 వున్నాయి. కాగా సిఈఐఆర్ పోర్టల్ రాష్ట్రంలో సమర్థవ ంతంగా అమలులో సెక్యూరిటీ డిడిజి కె.రాజశేఖర్, డైరక్టర్ మురళీకృష్ణ, అదనపు డైరక్టర్ రాఘవరెడ్డి కీలకంగా వ్యవహరించారు. రాష్ట్రంలో సిఈఐఆర్ పోర్టల్ పక్కాగా అమలవుతున్నందుకు డిజిపి అంజనీ కుమార్ సిఐడి బృందాన్ని అభినందించారు.

ఆట

# హర్మన్‌ప్రీత్ మ్యాచ్ ఫీజులో 75% కోత

## అంపైర్లను విమర్శించిన భారత్ మహిళా కెప్టెన్‌పై కఠిన చర్యలు తీసుకున్న ఐసిసి




**ముంబయి, జులై 24:** బంగ్లాదేశ్ మూడో వన్డేలో తనను ఎల్‌బిడబ్ల్యుగా ఔటిచ్చిన అంపైర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బ్యాట్‌తో స్టంప్స్‌ను కొట్టిన భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌పై ఐసిసి కఠిన చర్యలు తీసుకుంది. ఆ మ్యాచ్‌లో అంపైరింగ్ చెత్తగా ఉందంటూ బహిరంగంగా మాట్లాడటాన్ని తీవ్రంగా పరిగణించింది. హర్మన్ మ్యాచ్ ఫీజులో 75 శాతం కోత విధించింది. క్రమశిక్షణ ఉల్లంఘన కింద మూడు డీమెరిట్ పాయింట్లను భారత కెప్టెన్ ఖాతాలో జమచేస్తున్నట్లు ఐసిసి ప్రకటించింది. దాంతో ఆమెపై నిషేధం కత్తి వేలాడుతోంది. రాబోయే 24 నెలల్లో మరో డీమెరిట్ పాయింట్ హర్మన్ ఖాతాలో చేరితే ఒక టెస్టు మ్యాచ్ లేదా రెండు పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు ఆడకుండా ఆమెపై నిషేధం వేటు పడుతుంది. ఇరు జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్ టై అయింది. దాంతో మూడు వన్డేల సిరీస్‌ను ఇరు జట్టు పెంచుకున్నాయి. అయితే అంపైరింగ్ నాసిరకంగా ఉందని మ్యాచ్ తర్వాత జరిగిన ప్రెజెంటేషన్ సెర్మనీలో హర్మన్ చెప్పడం చర్చనీయాంశమయింది. అలాగే ఇరు జట్ల క్రికెటర్లు ట్రోఫీతో ఫోటోలు దిగుతుండగా అంపైర్లను కూడా పిలవండి. వాళ్లు కూడా మీ జట్టులో భాగమే అంటూ బంగ్లాదేశ్ కెప్టెన్ నిగర్ సుల్తానాతో అనడం విమర్శలకు తావిచ్చింది. హర్మన్ మాటలకు నొచ్చుకున్న నిగర్ అసహనంతో తమ క్రికెటర్లను డ్రెస్సింగ్ రూమ్‌కి తీసుకెళ్లింది.

# 146 యేళ్ల టెస్ట్ చరిత్రలో ఒకే ఒక్కడు

## రోహిత్ అరుదైన ఘనత!



**న్యూఢిల్లీ:** భారత కెప్టెన్ రోహిత్ శర్మ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. విండీస్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో అదరగొట్టాడు. మొదటి టెస్టులో సెంచరీ, ఇప్పుడు రెండో టెస్టులోని రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు బాదాడు. ఈ క్రమంలో అరుదైన ఘనత తను తన ఖాతాలో వేసుకున్నాడు. వరుసగా 30 ఇన్నింగ్స్‌ల్లో డబుల్ స్కోరు చేసిన తొలి బ్యాటర్లగ రికార్డు సృష్టించాడు. ఇప్పటి వరకు ఈ జాబితాలో శ్రీలంక మాజీ కెప్టెన్ మహేల జయవర్ధనె ఉండేవాడు. అతడు వరుసగా 29 ఇన్నింగ్స్‌ల్లో రెండంకెల స్కోరు నమోదు చేశాడు. ఇప్పుడా రికార్డును రోహిత్ అధిగమించాడు. విండీస్‌తో టెస్టు సిరీస్‌కు ముందు రోహిత్ శర్మ డబ్ల్యుటిసి ఫైనల్, ఆసీస్‌తో బోర్డర్, గవాస్కర్ ట్రోఫీ ఇలా వరుసగా టెస్టులు ఆడాడు. గత 30 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో అతడి స్కోర్లు 12, 161, 26, 66, 25, 49, 34, 30, 36, 12, 83, 21, 19, 59, 11, 127, 29, 15, 46, 120, 32, 12, 35, 15, 43, 103, 80 57 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు, అయిదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్‌తో కలిసి అద్భుతమైన భాగస్వామ్యాలను నిర్మిస్తున్నాడు. వీరిద్దరూ కలిసి విండీస్‌పై 466 పరుగులను జోడించారు. అంతర్జాతీయంగా ఇది మూడో అత్యధిక ఓపెనింగ్ పార్టనర్‌షిప్ కావడం విశేషం. దక్షిణాఫ్రికా ఆటగాళ్లు గ్రేమ్‌స్మిత్, నీల్ మెకంజీ 2008లో బంగ్లాపై 479 పరుగులు జోడించారు. అత్యుత్తమ సగటుతో పరుగులు సాధిస్తున్న అయిదో ఓపెనర్‌గానూ రోహిత్ శర్మ నిలిచాడు.

టెస్టుల్లో కనీసం 1000కి పైగా పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో ఆసీస్ బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా టాపర్ కావడం గమనార్హం. వెస్టిండీస్‌తో రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో భారత్ కేవలం 24 ఓవర్లలోనే 181, 2 స్కోరు సాధించి డిక్లేర్డ్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత్ కూడా బజ్‌బాల్ క్రికెట్ బాటలోకి వచ్చిందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడగా అభిమానులు మాత్రం అది బజ్‌బాల్‌కాదు ద్రవ్‌బాల్‌గా అభివర్ణించారు. కోచ్ మెక్‌కల్లమ్ మార్గనిర్దేశంలో ఇంగ్లాండ్ దూకుడుగా ఆడటంతో దానికి బజ్‌బాల్ క్రికెట్‌గా పేరొచ్చింది. అయితే భారత్ జట్టుకు ప్రధాన కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ ఉండటంతో విండీస్‌పై దూకుడైన ఇన్నింగ్స్‌ను అభిమానులు ద్రవ్‌బాల్‌గా పేర్కొంటో సోషల్ మీడియాలో కామెంట్లు పెట్టారు.

# సిఎస్‌కె తదుపరి కెప్టెన్ అతనే

## -అంబటిరాయుడు



**న్యూఢిల్లీ:** చెన్నై సూపర్‌కింగ్స్ తదుపరి కెప్టెన్ రుతురాజ్‌గైక్వాడ్ అని ఆ జట్టు మాజీ ప్లేయర్, తెలుగు తేజం అంబటిరాయుడు అన్నాడు. ప్రస్తుత చెన్నై జట్టులో ధోనీ వారసుడిగా జట్టును నడిపించే సత్తా అతనికే ఉందని చెప్పాడు. అయితే ధోనీ మరో సీజన్ ఆడే అవకాశం ఉందని, ఆ తర్వాతనే రుతురాజ్ గైక్వాడ్‌కు సారథ్య బాధ్యతలు దక్కే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాడు. తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాయుడు సిఎస్‌కెకు సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. నాకు తెలిసి ధోనీ భాయ్ మరో సీజన్ ఆడుతాడు. కాబట్టిచెన్నై సూపర్‌కింగ్స్ భవిష్యత్తు సారథి ఎవరు? అనే చర్చ అనవసరం. కానీ ఫ్యూచర్‌లో చెన్నై సారథ్య పగ్గాలను రుతురాజ్ గైక్వాడ్ అందుకోవచ్చు. ఇప్పటికే ధోనీ కెప్టెన్సీలో అతను నాలుగు సీజన్లు ఆడాడు. దేశవాళీ టోర్నీల్లోను కెప్టెన్‌గా సత్తా చాటుతున్నాడు. అతనిలో అసాధారణమైన టాలెంట్ ఉంది. నాకు తెలిసి సిఎస్‌కెను మరో పదేళ్లపాటు నడిపించగల సత్తా రుతురాజ్ గైక్వాడ్‌కు మాత్రమే ఉంది. త్వరలోనే రుతురాజ్ గైక్వాడ్ టీమిండియా మూడు ఫార్మాట్ల ప్లేయర్‌గా ఎదుగుతాడు. రుతురాజ్ గైక్వాడ్‌లో నాయకత్వ లక్షణాలు ఉన్నాయని బిసిసిఐ కూడా గుర్తించింది. ఆసియా క్రీడల్లో రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌గా సక్సెస్ అయితే, సిఎస్‌కె ఫ్యూచర్ కెప్టెన్ రేసులో మిగిలిన అందరినీ అతను దాటేస్తాడు అని రాయుడు అభిప్రాయపడ్డాడు. వెస్టిండీస్ పర్యటనకు ఎంపికైన రుతురాజ్ గైక్వాడ్ తుది జట్టులో మాత్రం చోటు దక్కించుకోలేకపోయాడు. బ్యాకప్ ప్లేయర్‌గా బెంచ్‌కే పరిమితమమయ్యాడు. పరిమిత ఓవర్ల సిరీస్‌లో అతనికి చోటు దక్కలేదు. అయితే ఆసియా గేమ్స్‌లో పాల్గొనే భారత జట్టుకు రుతురాజ్‌ను బిసిసిఐ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. ఈ టోర్నీలో రుతురాజ్ సత్తా చాటితే ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్సీ కూడా అందుకోనున్నాడు. భారత జట్టులో కూడా చోటు దక్కించుకోనున్నాడు. కుడిచేతి వాటం బ్యాటర్ కావడంతోనే రుతురాజ్ వెస్టిండీస్‌తో టీమిండియా తుది జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. ధోనీకి బ్యాకప్ కెప్టెన్‌గా తీర్చిదిద్దాలని బెన్ స్టోక్స్‌ను కొనుగులో చేసినా ఐపిఎల్ 2023 సీజన్‌లో అతను అట్టర్‌ఫ్లాప్ అయ్యాడు. ఐపిఎల్ 2022 సీజన్‌లో రవీంద్రజడేజా కెప్టెన్సీ ఒత్తిడిని తట్టుకోలేకపోయాడు. ఈ క్రమంలోనే రుతురాజ్ గైక్వాడ్ తదుపరి కెప్టెన్ అవుతాడనే ప్రచారం జరుగుతోంది.




# ఫ్లాట్ పిచ్‌పై 5 వికెట్లు తీయడం పట్ల సిరాజ్ స్పందన

**ట్రినిడాడ్:** వెస్టిండీస్‌తో రెండో టెస్టులో టీమిండియా పేసర్ మహ్మద్ సిరాజ్ 5 వికెట్లు తీయడం తెలిసిందే. ఒకప్పుడు వెస్టిండీస్‌లో పిచ్‌లు బౌలర్లకు స్వర్గధామం అనదగ్గ విధంగా ఉండేవి. ప్రస్తుతం కరీబియన్ దీవుల్లోని పిచ్‌లు జీవంలేక నిస్సారంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం రెండో టెస్టుకు వేదికగా నిలుస్తున్న ట్రినిడాడ్ పిచ్ కూడా ఆ కోవలోకే వస్తుంది. అలాంటి ఫ్లాట్ పిచ్‌పై నిప్పులు చెరిగే బౌలింగ్ చేసిన హైదరాబాదీ ఫాస్ట్ బౌలర్ సిరాజ్ విండీస్ లోయరార్డర్‌ను హడలెత్తించాడు. తన ప్రదర్శనపై సిరాజ్ సంతృప్తి వ్యక్తం చేశాడు. నాలుగో రోజు ఆట ముగిసిన అనంతరం సిరాజ్ మాట్లాడుతూ ఫ్లాట్‌గా ఉన్న పిచ్‌పై 5 వికెట్లు తీయడం చాలా కష్టం అని, అయితే తాను ఫిట్‌గా ఉండటంతో మరింత మెరుగ్గా బౌలింగ్ చేయగలిగానని వివరించాడు. తాను ఇంత ఫిట్‌గా ఉండటానికి కారణం ఫిట్‌నెస్ ట్రైనర్ సోహెమ్ దేశాయ్ అని తెలిపాడు. తాను మ్యాచ్‌కు తగిన విధంగా ఫిట్‌గా ఉండేలా చూసుకునే బాధ్యత దేశాయ్‌దేనని సిరాజ్ పేర్కొన్నాడు. తాను విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీయడం వెనుక అతడి శ్రమ కూడా ఉందని తెలిపాడు. బౌలర్లకు సహకరించని పిచ్‌లపై బౌలింగ్ చేయడాన్ని తాను సవాల్‌గా భావిస్తానని, విండీస్‌పై వికెట్ టు వికెట్ బౌలింగ్ చేశానని, అది సత్ఫలితాలను ఇచ్చిందని సిరాజ్ వెల్లడించారు.

# రిషబ్ పంత్ ఫిట్‌నెస్‌పై ఇషాంత్ కీలక వ్యాఖ్యలు!



**డొమినికా:** గతేడాది రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన రిషబ్ పంత్ వేగంగా కోలుకుంటున్నాడు. మెకాలికి శస్త్రచికిత్స అనంతరం సొంతంగా బరువులు ఎత్తడం, స్టిక్ అవసరం లేకుండా నడవడం చేస్తున్నాడు. ఈ వీడియోలను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో త్వరలోనే భారత జట్టులోకి పంత్ వస్తాడని అభిమానులు భావిస్తున్నారు. ఇలాంటి సమయంలో టీమిండియా సీనియర్ ఆటగాడు, ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ ఇషాంత్ శర్మ కీలక వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇచ్చే ఐపిఎల్ సీజన్ నాటికి పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించి ఆడటం కష్టమేనని వ్యాఖ్యానించాడు. రిషబ్ పంత్ వచ్చే ఐపిఎల్ సీజన్‌లో బరిలోకి దిగడం కష్టమే. ఎందుకంటే అతడికేమీ చిన్న గాయం కాలేదు. అదొక భారీ ప్రమాదం. అతడు కోలుకుని బ్యాటింగ్, వికెట్ కీపింగ్, పరుగెత్తడం అంతేలికేంకాదు. అయితే పంత్ రెండో సర్జరీకి వెళ్లకపోవడం మంచిదైంది. అలా జరిగి ఉంటే మరింత కాలం క్రికెట్‌కు దూరంగా ఉండాల్సి వచ్చేది. ఇప్పుడు కొద్దికొద్దిగా కోలుకుంటున్న పంత్ ప్రపంచకప్‌లో ఆడటం కష్టమే. వచ్చే ఏడాది జరగనున్న ఐపిఎల్ నాటికి ఫిట్‌నెస్ సాధిస్తే అద్భుతమే అవుతుంది అని ఇషాంత్ తెలిపాడు. రిషబ్‌పంత్ గాయపడటంతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను డేవిడ్ వార్నర్ నడిపించాడు. వార్నర్ ఫర్వాలేదనిపించినా ఆ జట్టు పేలవ ప్రదర్శనతో విమర్శలపాలైంది. దీంతో పాయింట్ల పట్టికలో ఢిల్లీ 9వ స్థానంతో సరిపెట్టుకుంది. దీంతో వచ్చే ఏడాది కూడా పంత్ అందుబాటులోకి రాకపోతే ఢిల్లీకి కష్టాలు తప్పవు అంటూ అభిప్రాయడ్డాడు.

# ఇపిఎఫ్‌ఒ వడ్డీరేటు 8.15%

**న్యూఢిల్లీ, జులై 24:** ఉద్యోగుల నిధి ఖాతాల్లో ఉండే సొమ్ముపై ఇచ్చే వడ్డీరేటు ఖరారైంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి 8.15శాతం వడ్డీ ఇవ్వాలని సెంట్రల్ బోర్డ్ ట్రస్టీ (సిబిటి) తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు ఇపిఎఫ్‌ఒ సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీచేసింది. 2022-2023 ఆర్థిక సంవత్సరానికి గానూ 8.15 శాతం వడ్డీ ఇవ్వాలని ఈ యేడాది మార్చిలో ఇపిఎఫ్‌ఒ సెంట్రల్ బోర్డ్ ట్రస్టీ నిర్ణయం తీసుకుంది. 2021-22లో ఇచ్చిన 8.10శాతంతో పోలిస్తే ఇది 0.05శాతం అధికం. ఈ నిర్ణయాన్ని సిబిటి కేంద్ర ఆర్థిక శాఖకు పంపించింది. తాజాగా ఆర్థికశాఖ కూడా ఇందుకు అనుమతించడంతో వడ్డీరేటుపై ఇపిఎఫ్‌ఒ ప్రకటన చేసింది. కేంద్రం నుంచి ఆమోదం లభించడంతో ఇపిఎఫ్‌ఒ ఫీల్డ్ అధికారులు త్వరలోనే ఈ వడ్డీ మొత్తాన్ని కోట్ల మంది చందాదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. 2022 మార్చిలో ఇపిఎఫ్‌పై వడ్డీరేటును నాలుగు దశాబ్దాల కనిష్టస్థాయికి తగ్గించిన విషయం విదితమే. 8.5శాతంగా ఉన్న వడ్డీరేటును 2021-22 యేడాదికి 8.1శాతానికి తగ్గించాఇంది. 1977-78 ఆర్థిక సంవత్సరంలో 8శాతం వడ్డీ ఇవ్వగా, ఆ తర్వాత 2021-22 యేడాదిదే అత్యంత తక్కువ వడ్డీరేటు. 2015-16 ఆర్థిక సంవత్సరానికి ఇపిఎఫ్ వడ్డీరేటు 8.8శాతం ఉండగా, అప్పటి నుంచి ఒక్క యేడాది మినహా వడ్డీరేటు క్రమంగా తగ్గించారు. తాజాగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి వడ్డీరేటును స్వల్పంగా పెంచడం విశేషం.




# రుణ వసూళ్లలో సున్నితత్వం అవసరం: నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, జులై 24:** రుణాలు తిరిగి వసూలుచేసే విషయంలో రుణ గ్రహీతల పట్ల సున్నితంగా వ్యవహరించాలని బ్యాంకులకు సూచించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు, ప్రైవేట్ రంగ బ్యాంకులకూ ఈ నిబంధన వర్తిస్తుందన్నారు. పార్లమెంట్‌లో శూన్య గంటలో ఓ సభ్యుడు లేవనెత్తిన ప్రశ్నకు ఈ మేరకు నిర్మలా సీతారామన్ సమాధానం ఇచ్చారు. చిన్న మొత్తంలో రుణాలు తీసుకుని చెల్లించని వారి విషయంలో బ్యాంకులు కఠినంగా వ్యవహరిస్తున్నాయంటూ శివసేన ఎంపి ధైర్యశీల్ శంబాజీరావు లోక్‌సభలో ఈ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుందో సమాధానం చెప్పాలన్నారు. దీనిపై మంత్రి కలగజేసుకుని ఇది చాలా సున్నితమైన అంశం. కొన్ని బ్యాంకులు రుణ వసూళ్ల విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అందుకే ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులకు అలా వ్యవహరించొద్దని చెప్పాం. రుణాన్ని తిరిగి వసూలు చేసే విషయంలో మానవత్వంతో సున్నితంగా వ్యవహరించాలని సూచించాం' అని నిర్మలా సీతారామన్ అన్నారు. ఎంపి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి భగవంత్ ఖరాడ్ సమాధానం ఇచ్చారు. రుణాలకు ఏ వడ్డీ విధించాలన్నది బ్యాంకు బోర్డులు నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. అందులో ప్రభుత్వం జోక్యం చేసుకోబోదని చెప్పారు. పేదలు అప్పుల ఊబిలో కూరుకు పోకుండా పిఎం స్వనిధి యోజక పథకం కేంద్రం అమలుచేస్తోందని గుర్తు చేశారు.



# వాణిజ్యం

## జిఎంఆర్‌కు రూ.7,593కోట్ల స్మార్ట్‌మీటర్ ప్రాజెక్ట్

**న్యూఢిల్లీ,జులై 24:** జిఎంఆర్ గ్రూప్‌నకు ఉత్తర ప్రదేశ్ నుంచి కీలక స్మార్ట్‌మీటర్ల ప్రాజెక్ట్ దక్కింది. జిఎంఆర్ పవర్ అండ్ అర్బన్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ అనుబంధ సంస్థ జిఎంఆర్ స్మార్ట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ రూ.7,593 కోట్ల విలువైన ఈ స్మార్ట్‌మీటర్ ప్రాజెక్ట్‌ను దక్కించుకుంది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ పంపిణీ సంస్థల పునర్వ్యవస్థీకరణకార్యక్రమం కింద (ఆర్‌డిఎస్‌ఎస్) ఈ ప్రాజెక్ట్ లభించింది. ఇందులో భాగంగా మొత్తం 75.69 లక్షల ప్రీపెయిడ్ మీటర్లను జిఎంఆర్ గ్రూప్ అమర్చాల్సి ఉంటుంది. యుపిలోని దక్షిణాంచల్ విద్యుత్ వితరణ్ నిగమ్ లిమిటెడ్, పూర్వాంచల్ విద్యుత్ వితరణ్ నిగమ్ లిమిటెడ్ డిస్కమ్‌ల పరిధిలో స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుకు జిఎంఆర్‌కు కాంట్రాక్టు దక్కింది. డిఎఫ్‌ఒఒటి (డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) ప్రాతిపాదికన ఈ ప్రాజెక్ట్ కింద వినియోగదారుల ఇళ్లకు ప్రీపెయిడ్ స్మార్ట్‌మీటర్లను అమర్చడంతో పాటు వాటి నిర్వహణ బాధ్యతలు జిఎంఆర్ చూడాల్సి ఉంటుంది. ఈ రెండు డిస్కమ్‌ల పరిధిలో 22 జిల్లాలున్నాయి. అందులో వారణాసి, ప్రయగ్‌రాజ్, ఆగ్రా, మధుర, అలీగఢ్ వంటి కీలక ప్రదేశాలు ఉన్నాయి.

## మరో బ్యాంకు లైసెన్స్ రద్దు

**న్యూఢిల్లీ, జులై 24:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల మహారాష్ట్ర, కర్ణాటక బ్యాంకుల బ్యాంకింగ్ లైసెన్సులను రద్దు చేసినట్లు అధికారికంగా ప్రకటించిన విషయం విదితమే. అయితే ఇప్పుడు తాజాగా ఉత్తరప్రదేశ్ కేంద్రంగా పనిచేస్తున్న 'యునైటెడ్ ఇండియా కోఆపరేటివ్ బ్యాంకు' లిమిటెడ్ బిజ్నోర్ లైసెన్స్ క్యాన్సిల్ చేసినట్లు తెలిసింది. నివేదిక ప్రకారం, 'యునైటెడ్ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ బిజ్నోర్' వద్ద తగినంత మూలధనం లేని కారణంగా లైసెన్స్ క్యాన్సిల్ చేసినట్లు ప్రకటించింది. బ్యాంకు ప్రస్తుతం డిపాజిటర్లకు డబ్బు ఇచ్చే పరిస్థితిలో లేదని ఆర్‌బిఐ తెలిపింది. ఈ సమయంలో కస్టమర్లుతప్పకుండా ఆందోళన చెందే అవకాశం ఉంటుంది. కావున బ్యాంకింగ్ కార్యకలాపాలకు అనుమతిస్తే కస్టమర్ల మీద ప్రభావం చూపే అవకాశం లేదని సంబంధిత సంస్థ నివేదించింది. కాగా ఆర్‌బిఐ ఈ బ్యాంకులో ఎవరూ డిపాజిట్ చేయకూడదని సూచించింది. బ్యాంకు అందించిన డేటా ప్రకారం, ఇప్పటికి 99.98 శాతం మంది కస్టమర్లు డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డిఐసిజిఐ) నుంచి తమ పూర్తి మొత్తం తీసుకునే అవకాశం ఉంది.


# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, జులై 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, వడ్డీరేట్ల నిర్ణయంపై అంతర్జాతీయంగా కేంద్ర బ్యాంకులు ఈ వారంలోనే సమావేశం కానుండడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. ముఖ్యంగా మన మార్కెట్లో ఐటిసి, రిలయన్స్, బ్యాంకు షేర్లలో అమ్మకాలు జోరందుకోవడంతో కూడా సూచీలు నష్టపోయాయి. చివరికి సెన్సెక్స్ 299.48 పాయింట్లు క్షీణించి 66,384.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 72.65 పాయింట్లు క్షీణించి 19,672.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.82గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రాఅండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టెక్‌మహీంద్రా, రిలయన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రముఖ వ్యాపార సంస్థ ఐటిసి తన హోటల్ వ్యాపారాన్ని వేరు చేస్తూ కొత్తగా ఐటిసి హోటల్స్ సంస్థను నెలకొల్పింది. ఈ మేరకు జులై 24 సోమవారం బోర్డు డైరెక్టర్ల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. హోటళ్లు, హాస్పిటాలిటీ వ్యాపా రాన్ని ఇకపై ఐటిసి హోటల్స్ లిమిటెడ్ పేరిట నిర్వ హించనున్నారు. ఈ సంస్థకు దేశవ్యాప్తంగా 70కిపైగా ప్రాంతాల్లో 120 హోటళ్లు ఉన్నాయి. వ్యాపార విభజన నేపథ్యంలో ఐటిసి షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది.

# పెరగనున్న నందిని పాల ధరలు

**బెంగళూరు, జులై 24:** కర్ణాటకలో పాల ధరలు ఆగస్టు 1 నుంచి పెరగనున్నాయి. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కెఎంఎఫ్) బృందం అండ్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మధ్య జరిగిన సమావేశం తర్వాత ప్రముఖ పాల బ్రాండ్ నందిని ధరలు లీటరుకు రూ.3 పెంచాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఉత్పత్తి వ్యయం పెరుగుతున్న కారణంగా పాల ధరలను పెంచాల్సి వచ్చినట్లు కెఎంఎఫ్ ప్రతినిధి తెలిపారు. కెఎంఎఫ్ చైర్మన్ భీమా నాయక్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ప్రభుత్వానికి చేసిన అభ్యర్థనను ఆమోదించింది. కావున కొత్త ధరలు ఆగస్టు 1, 2023 నుంచి అమల్లోకి రానున్నాయి. ధరల పెరుగుదల కేవలం పాలకు మాత్రమే వర్తిస్తుందని, పెరుగు, ఇతర పాల పదార్థా లకు వర్తించే అవకాశం లేదని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో నందిని టోన్డ్ మిల్క్ ధర రూ.39గా ఉండగా, ఆగస్టునుంచి ఇది రూ.42కి చేరుతుంది. పాలపొడి ధరలు కూడా పెంచాలన్న బృందం విజ్ఞప్తిని ప్రభుత్వం తిరస్కరించినట్లు తెలిసింది. ధరల పెరుగు దల వల్ల పాడి పరిశ్రమ కూడా అదనపు ఆదాయాన్ని పొందుతుందని ప్రభుత్వం భావిస్తోంది. కాగా ఇది ప్రజలమీద ఎలాంటి ప్రభావం చూపిస్తుందనేది తెలియాల్సి ఉంది.



# దివాలా కేసు ఎదుర్కొంటున్న కాఫీ డే

**బెంగళూరు, జులై 24:** బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ కాఫీ రిటైల్ చైన్ కేఫ్ కాఫీడే ఇబ్బందులు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. తాజాగా సిద్ధార్థ కంపెనీ మరో చిక్కుల్లో పడింది. కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ పరిస్థితి 2019 నుంచి దిగజారింది. కేఫ్ కాఫీ డే చైన్ ఆపరేటర్ అయిన కాఫీ డే గ్లోబల్ కార్పొరేట్ దివాలా తీసినట్లుగా గత వారం అంగీకరించింది. ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం ఇండస్ ఇండ్ బ్యాంకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేయడంతో ఇది జరిగినట్లు ఒక నివేదిక వెల్లడించింది. జనవరిలో సెబి నిధుల మళ్లింపుపై రూ.26 కోట్ల భారీ పెనాల్టీ విధించిన విషయం విదితమే. దివాలాకోర్టు బెంగళూరు బెంచ్ కార్పొరేట్ దివాలాకోసం కంపెనీని అంగీకరించింది. రెండు వారాల క్రితం కంపెనీ తన ఆర్థిక పరిస్థితి గురించి స్టాక్ మార్కెట్లకునివేదించింది. బ్యాంకులు, ఇతర రుణదాతలకు రూ.220,.48 కోట్లు బకాయిలు ఉన్నాయని పేర్కొంది. ఇందులో కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ రూ.189.70 కోట్లు చెల్లించడంలో విఫలం కాగా, ఇదే సమయంలో కంపెనీ ఇప్పటి వరకు రూ.5.78 కోట్ల వడ్డీని చెల్లించలేక పోయింది. 2019లో దాని వ్యవస్థాపకుడు విజి సిద్ధార్థ మరణించినప్పటి నుంచి కంపెనీ ఇబ్బందుల్లో వ్యాపారాన్ని ముందుకు తీసుకెళుతోంది. అయినప్పటికీ కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఇప్పటికీ డిఫాల్ట్ నుంచి కోలుకోలేక పోయింది. తమ ఆస్తుల్లో కొన్నింటిని విక్రయించి రానున్న రోజుల్లో చెల్లింపులు చేస్తామని, బాకీ ఉన్న రుణాన్ని తగ్గించుకుంటామని కంపెనీ చెబుతోంది. అయితే దివాలాకు సంబంధించి ఇప్పటి వరకు కంపెనీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14